RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బుర్ర వెంకన్న   కరీంనగర్   సంపుటి : 17   సంచిక : 92   శుక్రవారం , జూలై 18 , 2025 ,   పేజీలు -20   వెల : 5/-



కేంద్ర రాష్ట్రాల భాగస్వామ్యంతో

## క్లీన్ ఎనర్జీ

- ఉర్జామంథన్ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు



**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** భారతదేశ క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును నడిపించడంలో కేంద్ర-రాష్ట్రాల పరస్పర సహకారం అవసరమని మంతరి శ్రీధర్ బాబు నొక్కి చెప్పారు. తెలంగాణ నాయకత్వాన్ని హైలైట్ చేస్తూ.. రాష్ట్ర క్లీన్, గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 కింద తీసుకున్న కీలకమైన చర్యలను వివరించారు. బయో ఇంధనాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ), సిటీ-గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్‌వర్క్ లపై దృష్టి సారించి.. ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్నట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని భారత మండపం ఉర్జామంథన్ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, ఐటీ- శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భారతదేశ ఇంధన భద్రత, సహకార విధానాలపై చర్చ జరిగింది. దేశంలోని 22 రాష్ట్రాల నుంచి మంత్రులు హాజరై తమతమ అభిప్రాయాలను పంచుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ తరపున హాజరైన మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా

మిగతా 2లో...



ఫోన్ ట్యాపింగ్ కేసు

## కేంద్ర మంత్రి బండికి సిట్ నోటీసులు

- ఫోన్ ట్యాపింగ్‌పై వివరాలు ఇస్తా: బండి

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈనెల24న విచారణకు రావాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కి సిట్ నోటీసులు జారీ చేసింది. కేంద్ర మంత్రితోపాటు పీఆర్వో, పీఏలకూ సిట్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్ లేక్ వ్యూ గెస్ట్ హౌజ్ లో స్టేట్ మెంట్ ఇచ్చేందుకు బండి సంజయ్ అంగీకరించారు. అదేరోజు పీఆర్వో మధు, పీఏ ప్రవీణ్ ల స్టేట్ మెంట్‌ను రికార్డ్ చేయనున్నారు. గురువారం కేంద్ర మంత్రి నివాసానికి వచ్చిన సిట్ అధికారులు నోటీసులందించారు. కొద్దిరోజుల క్రితమే బండి సంజయ్ వ్యక్తిగత డ్రైవర్ రమేశ్‌ను పిలిచి స్టేట్ మెంట్ రికార్డు చేశారు. కాగా.. గత

మిగతా 2లో...

# కెసిఆర్ కుటుంబం కడుపునిండా విషమే

- ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా
- కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా
- పక్క రాష్ట్ర సిఎంతో చర్చలు జరపకుంటే ఎలా
- తుమ్మిడిహట్టికోసం మహాసిఎంతో మాట్లాడుతా
- కేంద్రమంత్రికిషన్ రెడ్డి లేఖలుకాదు..ప్రణాళికతో రావాలి
- అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది
- సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి
- తన సవాల్ కెసిఆర్‌కే తప్ప కెటిఆర్‌కు కాదు
- విలన్లు ఎప్పుడూ క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు
- ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై

మిగతా 2లో...

ప్రజల ప్రాణాలతో కల్తీకల్లు

## చెలగాటం

- కూకట్‌పల్లి ఘటనతో ప్రభుత్వం కళ్లు తెరవాలి
- కల్లు డిపోలకు లైసెన్సులు రద్దు చేయాలి
- దుకాణాలు మూసేయాలని ప్రజల డిమాండ్



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** బిఆర్ఎస్ పాలకులు ముఖ్యంగా కెసిఆర్ పుణ్యమా అని హైదరాబాద్‌లో కల్లు దుకాణాలు తెరుచుకున్నాయి. ఎక్కడా కల్లు లేకున్నా హైదరాబాద్‌లో కల్తీకల్లు వ్యాపారం సాగుతోంది. దీనికి కెసిఆర్, బిఆర్ఎస్ పాలకులు బాధ్యులు. గ్రామాల్లో తాగడానికి కల్లు లేకున్నా హైదరాబాద్‌లో కల్తీకల్లు తాగి ఇటీవల పలువురు మృత్యువాత పడ్డారు. కూకట్‌పల్లి ఘటనతో కల్లు ఉత్పత్తిపై అనుమానాలు బలపడ్డాయఇ. గ్రామాల్లో సరిగా ఉత్పత్తి లేకున్నా హైదరాబాద్‌లో భారీగా కల్లు ఉన్నట్లు డిపోలు నడుపుతున్నారు. తాటి, ఈత చెట్ల నుంచి సీజన్ వారీగా మాత్రమే కల్లు

మిగతా 2లో...

# బిసి ఆర్డినెన్స్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు

- ఇది ముమ్మాటికీ ఆమోదయోగ్యమేనని ప్రకటన
- న్యాయనిపుణలుతో చర్చించే వ్యాఖ్యానిస్తున్నట్లు వెల్లడి
- బిఆర్ఎస్ వాళ్లు బిసి ఆర్డినెన్స్‌పై మొహం చాటేశారని విమర్శలు
- తీన్మార్ మల్లన్న విమర్శలను ఖండించకపోవడంపై ఆగ్రహం



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** బీఆర్ఎస్ పార్టీ కి ఎమ్మెల్సీ కవిత ఊహించని షాక్ ఇచ్చారు. ఇంటిపార్టీపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని.. బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారు.. అది తప్పు అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వాళ్ళు మెల్లగా తన దారికి రావాల్సిందే అని చెప్పారు. తాను న్యాయపరంగా అందరినీ సంప్రదించే కాంగ్రెస్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను సమర్థిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఇందుకోసం వారు నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే అని రేవంత్ సర్కార్ కు బహిరంగ మద్దతును ప్రకటించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్‌కు తాను మద్దతు ఇస్తునట్లు చెప్పారు. తనపై తీన్మార్ మల్లన్న చేసిన కామెంట్స్ కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని.. దానిని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియా చిట్ చాట్ లో ఎమ్మెల్సీ కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఎమ్మెల్సీ కవిత, కేటీఆర్ మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అన్నాచెల్లాల మధ్య

మిగతా 2లో...



హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి

## ఊరట

- గచ్చిబౌలి పిఎస్ కేసు కొట్టివేత

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** తెలంగాణ హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కింది. రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసును హైకోర్టు కొట్టేసింది. కాగా, సొసైటి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్

మిగతా 2లో...

ఉనికి చాటుకునేందుకు

## హరీష్ యత్నం

- పసలేని వాదనలతో ప్రజలను తప్పదోవ పట్టించే చర్యలు
- అసెంబ్లీలో దమ్ముంటే ప్రాజెక్టులపై చర్చకు కెసిఆర్ రావాలి
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శ



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** హరీష్‌రావు ఆరు అడుగులు పెరిగాడే తప్ప అర అంగుళం మెదడు పెంచుకోలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శించారు. హరీష్ రావు వాదనలలో పసలేదన్నారు. ఢిల్లీ మీటింగ్‌లో ఏం జరిగిందో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చెప్పిన తర్వాత హరీష్ రావు పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండి పడ్డారు. సిఎంల భేటీపై

మిగతా 2లో...

మీ కండక్టర్ ప్రాజెక్టులకు

## త్వరగా అనుమతి



- ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటు
- రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు
- కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన సిఎం రేవంత్

**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** తెలంగాణలో సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ఐటీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. రాష్ట్రంలో అధునాతన సౌకర్యాలు, పరిశోధన కేంద్రాలు ఉన్నందున మైక్రో ప్రాజెక్టులకు ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబులతో కలసి ఆయన కేంద్రమంత్రిని కలిసారు. రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ ఇప్పటికే పరిశోధనా సౌకర్యాలతో, సాంకేతిక నైపుణ్యం కలిగిన

మిగతా 2లో...



## హెచ్‌సిఏ అక్రమాల వెనక కెటిఆర్, కవిత

- తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆరోపణ

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏలో అక్రమాల వెనుక మాజీ మంత్రి కేటీఆర్ , ఎమ్మెల్సీ కవిత హస్త ముందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఆరోపించింది. ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు టీసీఏ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి గురువారెడ్డి ఫిర్యాదు చేశారు.

మిగతా 2లో...



## సచివాలయ పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాలు

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** డా. బి. ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం, నల్ల పోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ- ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపు,

మిగతా 2లో...



## పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

- సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి
- ప్రాజెక్టుకలు అసవరమైన భూ సేకరణకు మద్దతు
- సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు- చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు

మిగతా 2లో...

## రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు

- బిఆర్ఎస్ నేతల ఇళ్లపై దాడులు
- కెటిఆర్‌పై చిల్లర విమర్శలు మానాలి
- బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే ,మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటి పైన దాడి, నా క్యాంపు కార్యాలయం, పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పైన, సునీత లక్ష్మారెడ్డి

మిగతా 2లో...



## బిఆర్ఎస్ హయాంలో వేల ఫోన్ల ట్యాపింగ్

- సిట్ ముందు వాంఙ్మూలం ఇచ్చిన తీన్మార్ మల్లన



వివరాలు 2లో

# ఘనంగా బోనాలు

బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సచివాలయం సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో పలువురు సచివాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది పూజలు నిర్వహించారు. సచివాలయం ప్రాంగణం నార్త్ గేట్ నుండి ప్రారంభమైన ఉత్సవాల ఊరేగింపు బాహుబలి గేట్, సౌత్ గేట్ ద్వారా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. ఈ ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో తెలంగాణ సెక్రెటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గిరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, లావణ్య లత, జనరల్ సెక్రెటరీ ప్రేమ్, అదనపు కార్యదర్శి రాము భుక్యా, ఆలయ కమిటీ- అధ్యక్షులు శ్రీనివాస రావు తదితరులు హాజరయ్యారు.

# హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో పెద్దిరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. పెద్దిరాజు ఫిర్యాదు మేరకు రేవంత్ రెడ్డి, కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని రేవంత్ రెడ్డి 2020లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు జూన్ 20న తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా గురువారంఈ కేసు తీర్పు వెల్లడించింది హైకోర్టు. ఫిర్యాదుదారుడు చేసిన ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పీఎస్లో నమోదైన కేసును హైకోర్టు కొట్టేసింది.

# బిఆర్ఎస్ హయాంలో వేల ఫోన్ల ట్యాపింగ్

**- సిట్ ముందు వాంజ్మూలం ఇచ్చిన తీన్మార్ మల్లన్న**



హైదరాబాద్,జూలై17: బీఆర్ఎస్ పాలనలో వేల ఫోన్లు ట్యాప్ చేసి ప్రజాస్వామ్యాన్ని కేసీఆర్ ఖూనీ చేసిందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విమర్శించారు. గురువారం ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు ఆయన హాజరయ్యారు. ఈ కేసులో సాక్షిగా తీన్మార్ మల్లన్న స్టేట్మెంట్ను సిట్ అధికారులు రికార్డ్ చేశారు. విచారణ అనంతరం మల్లన్న మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టు సానుభూతిపరులనే ఆరోపణలతో నా ఫోన్లు ట్యాపింగ్ చేశారన్నారు. బీఆర్ఎస్ హయాంలో తన రెండు ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయని తెలిపారు. అప్పటి ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకంగా, ప్రజల అభిప్రాయానికి మద్దతుగా పోరాడుతున్నానని నా ఫోన్ ట్యాప్ చేశారన్నారు. నాతో పాటు నా అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని.. మా కదలికలు తెలుసుకోవడానికి ట్యాపింగ్కు పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రజల ఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం అప్పటి ప్రభుత్వానికి ఏమి వచ్చిందని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ తీవ్రమైన నేరమని.. ట్యాపింగ్కి పాల్పడిన వారందరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ట్యాపింగ్ విషయంలో నా అభిప్రాయాన్ని సిట్ అధికారులకు చెప్పానని.. అవసరమైతే మళ్ళీ పిలుస్తామని అధికారులు చెప్పారని తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివిధ పార్టీలకు చెందిన ఫోన్లను గత ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో సిట్ పలువురు నేతలను పిలిచి వాంగ్మూలం తీసుకుంటోంది. తాజా బండి సంజయ్ స్టేట్మెంట్ను కూడా రికార్డు చేయనుంది. గురువారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్టేట్మెంట్ను రికార్డు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన పాపాల వల్లే పోలీసుల నుంచి తనకు నోటీసులు వచ్చాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని జూబ్లీహిల్స్ ఏసీపీ లేఖ రాసిన నేపథ్యంలో ఆయన స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల నుంచి నోటీ-సులు వచ్చాయి. నాతో పాటు- నా కుటుంబం, సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. పడకగదిలో దంపతుల మాటలూ ట్యాప్ చేసి జీవితాలను నాశనం చేశారు. నాకు తెలిసిన, నా వద్ద ఉన్న సమాచారం పోలీసులకు తెలియజేస్తానని బండి సంజయ్ అన్నారు.

## కేంద్ర రాష్ట్రాల భాగస్వామ్యంతో

కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున శ్రీధర్ బాబు ప్రతిపాదనలు సమర్పించారు. హైదరాబాద్ నగరమే కాకుండా.. ద్వితీయ శ్రేణి పట్టణాలలో సీజీడీ నెట్వర్క్ లను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా సమానమైన ఇంధన లభ్యతను పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.సీఎన్జీ స్టేషన్ల సంఖ్యను పెంచాలి. భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్లో పెట్టుబడులను పెంచాలి. తద్వారా తెలంగాణలో పట్టణ, సెమీ-అర్బన్ పైప్డ్ గ్యాస్ మౌలిక సదుపాయాల విస్తరణకు వీలు కల్పించాలని శ్రీధర్ బాబు కేంద్రాన్ని కోరారు. పెరుగుతున్న పారిశ్రామిక, దేశీయ అవసరాలను తీర్చడానికి తెలంగాణలో సీఎన్జీ, ఎల్ఎన్జీ టెర్మినల్స్ను స్థాపించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహ-నిధుల వినియోగాన్ని మంత్రి ప్రతిపాదించారు. తెలంగాణలో గణనీయమైన వ్యవసాయ వ్యర్థాల ఉత్పత్తిని ఉదహరిస్తూ.. రాష్ట్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ఉత్పత్తి ఉపయోగించని సామర్థ్యాన్ని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం వీటిలో పెట్టుబడి పెట్టాలని శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. సీబీజీ, వ్యర్థాల నుంచి శక్తి సాంకేతికతలు, వ్యవసాయ సంపన్న ప్రాంతాలలో కొత్త సీబీజీ యూనిట్లను ఏర్పాటు- చేయాలని అభిప్రాయపడ్డారు. సాటాట్, నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ వంటి పథకాల కింద.. క్లీన్ ఇంధన సాంకేతిక పరిజ్ఞానాలను పెంపొందించడానికి ఎంఎస్ఎంఈలు, పరిశ్రమలకు ప్రోత్సాహకాలను అందించాలని మంత్రి వ్యాఖ్యానించారు. తూర్పు-పశ్చిమ గ్యాస్ పైప్లైన్ వెంబడి.. తెలంగాణ వ్యూహాత్మక స్థానాన్ని మంత్రి శ్రీధర్ బాబు హైలైట్ చేశారు. తక్కువ ఖర్చుతో గ్యాస్ ఆధారిత ఇంధన పారిశ్రామిక వినియోగాన్ని పెంచడానికి మౌలిక సదుపాయాలను విస్తరించడంలో కేంద్రం
నేతృత్వంలోని మరిన్ని పెట్టు-బడులను ప్రతిపాదించారు. ఇంధన రంగంలో దేశంలో కీలక భాగస్వామిగా తెలంగాణ స్థిరమైన, సమగ్ర ఇంధన అభివృద్ధికి జాతీయ నమూనాగా మారడానికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందని శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు.

# బిసి ఆర్డినెన్స్పై కవిత

గ్యాప్ రావడానికి కారణాలు ఏంటి అనేది ఇప్పటికి ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్గా ఉన్న కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియమించారు. కేటీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం గులాబీ పార్టీలో, రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్గా మారింది. కవితకు పార్టీలో, అనుబంధ సంఘాల్లోనూ ప్రాధాన్యం తగ్గుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీపై చేసిన ఆరోపణలతో ఆ పార్టీకి, ఆమెకు దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. అన్నపై ఉన్న కోపంతో కవిత ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నేతలు స్పందించకపోవడమనేది దారుణమని ఎంఎల్సి కవిత మండిపడ్డారు. ఈ విషయం బిఆర్ఎస్ నేతల విజ్ఞతకే వదిలివేస్తున్నానని, తన దారికి భారత రాష్ట్ర సమితి నేతలు రావాల్సిందేనని స్పష్టం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించిన తరువాతనే బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఒక నిర్ణయానికి వచ్చామన్నారు. రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది కూడా తానేనని తెలియజేశారు. బనకచర్లపై చర్చకు వెళ్లనని సిఎం రేవంత్ రెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారని, బుధవారం ఢిల్లీ సమావేశంలో ఎజెండాలో మొదటి అంశమే బనకచర్ల అని పేర్కొన్నారు. బనకచర్లపై చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఎపి, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య బనకచర్ల ప్రాజెక్టుపై చర్చలు జరిపారని తెలియజేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే గోదావరి జలాలు హక్కులు తెలంగాణ రాష్ట్రం కోల్పోతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు గోదావరి జలాలను ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చేతిలో పెట్టారని దుయ్యబట్టారు.

# కెసిఆర్ కుటుంబం కడుపునిండా

విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?హైదరాబాద్లో లోకేశ్ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్లో తొలిసారి కాక్టెయిల్ అని వింటు-న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్తో మాత్రమే.. కేటీఆర్తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరించానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే-టె-డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్రెడ్డి మాట్లాడాలని రేవంత్రెడ్డి అన్నారు.

## ప్రజల ప్రాణాలతో కల్తీకల్లు చెలగాటం

వస్తుంది. ఒక్కో చెట్టు నుంచి గరిష్ఠంగా 12 లీటర్ల కల్లు తయారవు తుంది. వాస్తవానికి డిసెంబరు నుంచి కల్లు తీయడం మొదలు పెడతారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో కల్లు ఉత్పత్తి బాగా ఉంటు ంది. మే, జూన్ నెలల్లో కల్లు ఉత్పత్తి తగ్గుతుంది. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలల్లో కల్లు ఉత్పత్తి ఉండదు. ఆ నాలుగు నెలల్లో గీత కార్మికులు తాటి, ఈత చెట్లను ఎక్కరు. కానీ.. నగరంలోని కల్లు డిపోల్లో మాత్రం అన్ని సీజన్లలోనూ నిరంతరాయంగా కల్లు అమ్మకాలు జరుగుతున్నాయి. సీజన్ లేనప్పుడు.. కల్లు ఉత్పత్తి కాకున్నా.. విక్రయాలు ఎలా సాధ్యమనేది ఎక్సైజ్ అధికారులకు తెలిసినా చెప్పడం లేదు. ఇటీవల కూకట్పల్లి ఘటనతో కల్లు దుకాణాలపై మళ్లీ ప్రజల్లో ఆందోళన వస్తోంది. వీటిని ఎత్తేయాలని కోరుకుంటున్నారు. ప్రజల ప్రాణాలు తీస్తున్న కల్లు దుకాణాలను నగరాల నుంచి ఎత్తేయాలని అంటున్నారు. రాష్ట్రంలో 77.78 లక్షల ఈత, తాటి చెట్లు- ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అత్యధిక చెట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా రెండో స్థానంలో ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధికంగా ఈత చెట్లు-న్నాయి. ఇక్కడ తాటిచెట్ల సంఖ్య తక్కువే. రాష్ట్రంలో 4,064 తాడి సహకార సంఘాలు ఉన్నాయి. వాటి పరిధిలో 4,697 కల్లు తయారీ కేంద్రాలున్నాయి. వీటిలో 1,95,391 మంది సభ్యులున్నారు. తాటిచెట్టు ఎక్కి కల్లు తీసి.. ఆ చెట్టుకిందనే విక్రయించుకోవడానికి ప్రభుత్వం ట్రీ ఫర్ ట్రేడ్లైసెన్స్లు ఇస్తుంది. ఇలాంటి లైసెన్స్లు పొందిన వాళ్లు రాష్ట్రంలో 29,272 మంది ఉండగా.. వాళ్లు 3,541 దుకాణాలను నడుపుతున్నారు. అధికారికంగా ఎక్సైజ్శాఖ ఈ లెక్కలు చెబుతున్నా.. అనుమతుల్లేని కల్లు దుకాణాలు అంతకు రెండింతలు ఉంటాయని అంచనా. రెండ్రోజులుగా జరుగుతున్న దాడుల్లోనూ హైదరాబాద్లో అనుమతి లేని కల్లు దుకాణాలు వెలుగులోకి వస్తున్నాయి. కల్తీకల్లు తయారీదారులు ఎక్సైజ్ సిబ్బందిని మామూళ్ల మత్తులో దింపుతున్నారు. దీంతో క్లోరల్ హైడ్రేడ్ మత్తులో కల్తీకల్లును తయారు చేసి ప్రజలను ముంచేస్తున్నారనే ఆరోపణలున్నాయి. గతంతో పోలిస్తే.. రాష్ట్ర వ్యాప్తంగా తాటి చెట్టు ఎక్కి.. కల్లు గీసే గీత కార్మికులు తగ్గిపోతున్నారు. 2023-24లో గీత కార్మికులకు 53 లక్షల తాటి, ఈత చెట్లు కేటాయించగా.. 2024-25లో కేటాయింపుల సంఖ్య 50 లక్షలకు పడిపోయింది. అంటే.. నిజాయితీగా కల్లు విక్రయించే వాళ్లకు పెద్దగా లాభాలు లేకపోవడంతో గీతకార్మికులు ప్రత్యామ్నాయాల వైపు దృష్టిసారిస్తున్నారు. కానీ, చెట్లే లేని చోట విచ్చలవిడిగా కల్లు కాంపౌండ్లు కొనసాగుతూ.. రూ.కోట్లలో వ్యాపారం సాగుతుండడాన్ని బట్టి.. కల్తీకల్లు ఏ స్థాయిలో విజృంభిస్తోందో అర్థం చేసుకోవచ్చు. అందుకు హైదరాబాద్ కల్లు దుకాణలే నిదర్శన

## ఉనికి చాటుకునేందుకు హరీష్ యత్నం

హరీష్రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మీటింగ్లో ఏయే అంశాలు మాట్లాడారో సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్మీట్ పెట్టి చెప్పినా కూడా హరీష్ రావు మెదడుకు ఎక్కనట్టు ఉంది అంటూ సెటైర్ విసిరారు. హరీష్ అడ్డగోలు వాదనతో, అర్థం లేని తర్కంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. సీఎం మాట్లాడగానే ఏదో ఒకటి మాట్లాడి తన ఉనికిని చాటుకోవాలన్న తపన తప్ప హరీష్ రావుకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్కు సవాల్ విసిరారన్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనండి లేదా తామే ఫామ్ హౌస్కు వచ్చి అక్కడ మాక్ అసెంబ్లీ పెడుతాము పాల్గొనండి అని సవాల్ చేస్తే అక్కడ నుంచి నోరు లేవలేదన్నారు. మళ్ళీ సిగ్గు లేకుండా సవాళ్ల గురించి మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రాజెక్టులు కట్టుకున్నా సమస్య లేదు. రాయలసీమను రతనాల సీమ చేస్తాను. బేసిన్లు లేవు, భేషజాలు లేవు అని కేసీఆర్ అంటేనే కదా ఈరోజు వాళ్ళు బనకచర్ల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలు కడుతున్నది. తెలంగాణకు ద్రోహం చేసి మళ్లీ మీరే సిగ్గులేకుండా కాంగ్రెస్ మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారు. మీకు దమ్ముంటే అసెంబ్లీలో పెట్టే చర్చలకు నువ్వు, మీ మామ కేసీఆర్ వచ్చి మీ వాదన చెప్పండని సవాల్ చేశారు. అప్పుడు ఎవరు ఏంటో తెలు స్తుందని అన్నారు. ప్రెస్మీట్లు పెట్టి కోడిగుడ్డు మీద ఈకలు పీకుదామని చూస్తే జనం నమ్మరం టూ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వాదనలు కట్టిపెట్టాలని అన్నారు. బిఆర్ ఎస్ నేతలు తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి పసలేని వాదనలు చేస్తున్నారని మహేశ్ కుమార్ అన్నారు.

## పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ÷-లాంట్లు-, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్శించనున్నాయన్నారు. తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థం గల జోన్లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడించారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు-గా ఆత్మనిర్భరతతో కూడిన భవిష్యత్ను ఏర్పర్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకారం అవసరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

## మీ కండక్టర్ ప్రాజెక్టులకు

మానవ వనరులతో ముందంజలో ఉన్నదని సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ఉద్యోగాలు, పెట్టుబడులు పెరగడంతోపాటు-, దేశీయ టెక్నాలజీ రంగానికి తెలంగాణ కీలక కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రూ.8 వేల కోట్ల విలువైన రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతో పాటు- హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి వివరించారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం
తగ్గడంతో పాటు- పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. దీంతోపాటు- కాజీపేటలో రైల్వే డివిజన్ ఏర్పాటు- చేసి, ప్రయాణికులకు వేగవంతమైన సేవలు అందించాలన్నారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు గ్రామీణ, పట్టణ ప్రాంతాల అనుసంధానాన్ని పెంచి, హైదరాబాద్లో రద్దీ తగ్గిస్తుందని సీఎం తెలిపారు. హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడరేవుకు రైలు మార్గం మంజూరు చేయాలని కోరారు. ఈ మార్గం ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, ఆహార ఉత్పత్తుల ఎగుమతులకు ఉపయోగపడుతుందని వివరించారు. ఇందులో భాగంగా వికారాబాద్ - కృష్ణా (122 కి.మీ. అంచనా వ్యయం రూ.2,677 కోట్లు-), కల్వకుర్తి - మాచర్ల (100 కి.మీ. అంచనా వ్యయం రూ.2 వేల కోట్లు-), డోర్నకల్ - గద్వాల (296 కి.మీ. అంచనా వ్యయం రూ.6,512 కోట్లు-), డోర్నకల్ - మిర్యాలగూడ (97 కి.మీ. అంచనా వ్యయం రూ.2,184 కోట్లు-) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ మార్గాలు రాష్ట్రంలో అనుసంధానత, పారిశ్రామిక, వ్యవసాయ ఎగుమతులకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు- ఐటీ- మంత్రి శ్రీధర్ బాబు, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రామ సహాయం రఘురామరెడ్డి, సురేశ్ షెట్కార్ కూడా హాజరయ్యారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్, ఆర్ అండ్ బీ కార్యదర్శి వికాస్ రాజ్, డాక్టర్ గౌరవ్ ఉప్పల్ కూడా ఈ భేటీలో ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ పార్క్, రైల్వే ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చే విషయంలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి, ఉపాధి అవకాశాలకు దోహదపడతాయని సీఎం అభిప్రాయపడ్డారు.

# హెచ్సిఏ అక్రమాల వెనక



ఈ వ్యవహారంలో మరికొందరు అక్రమార్కులు కూడా ఉన్నారని.. వారిపైనా విచారణ జరిపించాలని కోరారు. జాన్ మనోజ్, విజయానంద్, పురుషోత్తం అగర్వాల్, సురేందర్ అగర్వాల్, వంకా ప్రతాప్పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలావుంటే ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. తనకు సంబంధం లేని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వ్యవహారంలో తలదూర్చడంతో అధికారులు ఎలక్షన్ రెడ్డిపై వేటు వేశారు. కాగా, హైదరాబాద్ క్రికెట్ అసోషియేషన్లో భారీగా నిధుల అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై హెచ్సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావుతో పాటు- హెచ్సీఏ సెక్రటరీ దేవరాజ్, ట్రెజరర్ జగన్నాథ్ శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కుమార్, శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రెటరీ రాజేందర్ యాదవ్, రాజేందర్ యాదవ్ భార్య కవిత మొత్తం ఆరుగురిపై సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు

పైన , మర్రి రాజశేఖర్ రెడ్డిపైన దాడి చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్లో హరీశ్రావు మీడియాతో చిట్ చాట్ చేశారు. రాష్ట్రంలో పూర్తిగా శాంతి భద్రతలు కరువై హత్యలు, ఎక్కువ అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర ఆదాయం పడిపోయింది. చిల్లర మాటలు బంద్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశాడు. ఎవడో దుబాయ్లో చనిపోతే మా కేటీఆర్కు ఏం సంబంధం. ఆ రిపోర్ట్ నీ దగ్గర ఏమైనా ఉంటే రేవంత్ రెడ్డి ముక్కులో పెట్టు-కో. ఈడీ ఎందుకు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చెయ్యడం లేదు, కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డికి అండగా ఉంటు-న్నాడు. కేంద్రంతో సఖ్యతతో ఉంటానని పేరుకే అంటు-న్నావు, నీ వల్ల రాష్ట్రానికి ఒక్క ఉపయోగం జరగలేదు అని హరీశ్రావు పేర్కొన్నారు. కేటీ-ఆర్ పైన చేసిన ఆరోపణల్లో రుజువు ఉంటే చూపించు లేదంటే కేటీఆర్కు బహిరంగంగా క్షమాపణ చెప్పు రేవంత్ రెడ్డి. లోకేష్, కేటీఆర్ను అర్ధరాత్రి పూట కలిశాడు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. అర్ధరాత్రి పోయి కలిసే అలవాటు- రేవంత్ రెడ్డికే ఉన్నది, మా కేటీఆర్కు లేదు. ఈ రాష్ట్రం కోసం, ప్రజల కోసం మేము భయపడం. ఏదో ఒకటి చేసి మా పైన కేసులు పెడితే మేము భయపడతాం అని రేవంత్ రెడ్డి అనుకుంటు-న్నాడు. మా పై తెలంగాణ ఉద్యమంలో 300 పైగా కేసులు పెట్టారు. ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు. మా పైన ఇంటిలిజెన్స్ వ్యవస్థతో రేవంత్ రెడ్డి నిఘా పెడుతున్నాడు, మాకేం కాదు. రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నాయకుల ఫోన్లను రోజూ ట్యాప్ చేస్తున్నాడు.

# ఓవర్ లోడ్స్ డేంజర్ లోడ్స్ నో ఎంట్రీ వాహనాలపై చర్యలేవి

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని పగలు రాత్రి తేడా లేకుండా లారీలు, డీసీఎంలు అనుమతి లేని సమయంలో అధిక లోడ్ తో వెళుతున్నాయి. అయినా సరే అధికారులు పట్టించుకోవడం లేదు. ఇక ఈ మధ్య నియోజకవర్గంలోని పలుమార్లు భారీ వాహనాలు వచ్చి అదుపు తప్పి ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. పలువురు అమాయకులు సైతం ఈ వాహనాల కింద పడి ప్రాణాలు కోల్పోతున్నారు. టిప్పర్లల్లో కంకర, డస్ట్‌ను వాహన సామర్థ్యానికి మించి లోడ్‌చేసి తరలిస్తుండటంతో తారు రోడ్లు గుంతలు పడి చెడిపోతున్నాయి. కంకర, డస్ట్ తరలించే సమయంలో ఎలాంటి రక్షణ చర్యలు పాటించకపోవడంతో వాహనం వెనకాల వచ్చే ద్విచక్ర వాహనదారుల కళ్లల్లో డస్ట్ పడి కిందపడే పరిస్థితులు ఎదురవుతున్నాయి. 20 నుంచి 30 శాతం వాహనాలు అధిక లోడ్ తో వెళ్తున్నా అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండటం గమనార్హం. నియంత్రణ కోల్పోవడం...

ఓవర్ లోడ్ ట్రక్కులు స్పీడ్ గా వెళ్ళినప్పుడు ట్రైలర్ అదుపుతప్పి ఫిష్ టైలింగ్ అయ్యే అవకాశం ఉంది. ఇది ప్రమాదాలకు దారితీస్తుంది. ఓవర్ లోడ్ ట్రక్కులు బ్రేక్ వేయడానికి ఎక్కువ దూరం అవసరం సరైన సమయంలో బ్రేకులు ఫెయిల్ అయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. ఓవర్ లోడ్ వలన అదుపుతప్పి ఇతర వాహనాలను డీ కొట్టే ప్రమాదం కూడా ఉంది.

దుమ్మూ ధూళితో తీవ్ర అవస్థలు... ఉదయం పూట భారీ వాహనాల వలన వెనకనుంచి వచ్చే ద్విచక్ర వాహనదారులకు దుమ్మూ ధూళితో అవస్థలు పడుతున్నారు. పాదాచారులు శ్వాస సమస్యలతో చితికిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా స్పందన కరువైందని వాపోయారు. వ్యాపార దుకాణాల్లో ద్విచక్ర వాహనదారులకు కంటి సమస్యలు ఎదురవుతున్నాయి. సమయపాలన లేకుండా...ఉదయం, సాయంత్రం, రాత్రి ఇలా సమయపాలన



లేకుండా వెళ్తుండడంతో జీడిమెట్ల, సూరారం, బాచుపల్లి, గండిమైసమ్మ చౌరస్తాలలో ట్రాఫిక్ జామ్ అవడమే కాకుండా వ్యాపార దుకాణాల్లో, ద్విచక్ర వాహనదారులకు కంటి చూపు సమస్యలు ఎదురవుతున్నాయి. ఓవర్‌లోడ్‌తో రోడ్లపైకి వాహనాలు.. తారు రోడ్లు ధ్వంసం... సామర్థ్యానికి మించి అధిక లోడ్‌తో వాహనాలు రోడ్డుపై వెళ్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా తారు రోడ్లు సైతం ధ్వంసమవుతున్నాయి. ముఖ్యంగా టిప్పర్లల్లో కంకర, డస్ట్‌ను వాహన సామర్థ్యానికి మించి లోడ్‌చేసి తరలిస్తుండటంతో తారు రోడ్లు గుంతలు పడి చెడిపోతున్నాయి. కంకర, డస్ట్ తరలించే సమయంలో ఎలాంటి రక్షణ చర్యలు పాటించకపోవడంతో వాహనం వెనకాల వచ్చే ద్విచక్ర వాహనదారుల కళ్లల్లో డస్ట్ పడి కిందపడే పరిస్థితులు ఎదురవుతున్నాయి. స్పీడ్ బ్రేకర్ల వద్ద కంకర కుప్పలు కుప్పలుగా పడి వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రవాణా ఖర్చులు తగ్గించుకొని ఒకేసారి ఎక్కువ మొత్తంలో కంకర, డస్ట్ చేరవేయాలన్న దురాశతో వాహన సామర్థ్యానికి మించి తరలిస్తుండటంతో నిత్యం ఏదో ఒకచోట ఇబ్బందులు తలెత్తుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

అధికారుల అలసత్వం... ఇంత జరుగుతున్నా ఆర్ టీ ఏ



అధికారులు ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భారీ వాహనాలు, లారీలు డీసీఎంల ప్రవేశంపై ఆంక్షలు ఉన్నాయి. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 8 గంటలలోపే ఇవి సిటీలోకి ప్రవేశించాలి. అయినా ఉత్తర్వులు బేఖాతరు చేస్తున్న నిర్వాహకులు, డ్రైవర్లు ఎప్పుడు పడితే అప్పుడు దూసుకొస్తున్నారు. ఈ ఉల్లంఘన పై నో ఎంట్రీ కేసులు రాస్తున్న ట్రాఫిక్ పోలీసులు రూ 1000 రూపాయల చొప్పున జరిమానాలు విధిస్తున్నారు. ఆయా వాహనాల డ్రైవర్లు కూడా అనుమతి లేని వేళల్లో ప్రవేశించి ఓసారి చలాన్ వేయించుకుంటున్నారు. దీనిని చూపిస్తూ రోజంతా సిటీ చుట్టేస్తున్నారు. ఇలాంటి వాహనాలకు ప్రతీ జంక్షన్ లోనూ జరిమానా విధించే అవకాశం ఉన్నా మానవతా దృక్పథంతో పోలీసులు అలా చేయట్లేదు. మరోపక్క ఇలాంటి నో ఎంట్రీ వాహనాలను స్వాధీనం చేసుకునే ఆస్కారం పోలీసులకు సైతం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అనుమతి సమయంలో తిరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# భారీ వాహనాలకు అనుమతి ఇవ్వాలని రిలే నిరహార దీక్ష



**మంచిర్యాల జిల్లా: తుడుం జితేందర్, (తెలంగాణ పత్రిక) జులై 17 :**కవ్వాల్ టైగర్ జోన్ అభరణ్యంలో భారీ వాహనాలను అనుమతించే వరకు దీక్ష కొనసాగుతుందని సామాజికవేత్త రాముల భూమాచారి, బీజేపీ ఎస్టీమోర్చా జిల్లా ప్రెసిడెంట్ బద్రినాయక్, తెలిపారు. అటవీ ఆంక్షలు ఎత్తివేయాలని, కోరుతూ... ప్రజల అవసరాల దృష్ట్యా మంచిర్యాల నుంచి నిర్మల్, మరియు ఉట్నూర్, వరకు భారీ వాహనాల ప్రవేశానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ.. గురువారం జన్నారంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రెండు రోజులు గా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అటవీ బోర్డులో ఆమోదించిన తీర్మానాలను వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని అటవీ అంక్షలు ఎత్తివేయాలని కోరారు. భారీ వాహనాలను అనుమంతిచక పోవడంతో సరుకులు తరలింపులో వ్యాపారాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ



**మంచిర్యాల జిల్లా: తుడుం జితేందర్, (తెలంగాణ పత్రిక) జులై 17 :**ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు గురువారం జన్నారం మండలం కామన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ సొంత ఇల్లు అనేది పేద, మధ్య తరగతి కుటుంబాల చిరకాల స్వప్నమని, ఇంటి నిర్మాణం చేయాలంటే ఖర్చు తడిసి మోపెడవుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆదుకుంటోం దని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి జన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజ్జఫర్ అలీ ఖాన్, ఇందిరమ్మ గ్రామ కమటి సభ్యులు, పేరం శేఖర్, జునుగురు కిరణ్, కామెర రాజన్న, జునుగురు లచ్చన్న, జునుగురు గంగరాజాం, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు..

# మిడ్ మానేరు నుండి నీటిని విడుదల చేయాలని రైతులు రాస్తారోకో

**ఇల్లంతకుంట జూలై 17 తెలంగాణ పత్రిక :**మిడ్ మానేరు జలాశయం కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని గురువారం ఇల్లంతకుంట మండలం పొత్తూర్ బ్రిడ్జిపై పొత్తూర్, కట్కూర్, వల్లంపట్ల, ఓగులాపూర్, నర్సక్కపేట రంగంపేట, వంతడుపుల, గాలి పెల్లి, జవారిపేట, తాళ్లపల్లి గ్రామాలకు చెందిన రైతులు ధర్నా నిర్వహించారు..ఈ ధర్నా కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు. స్థానిక ఎస్సై అశోక్ వారి సిబ్బందితో కలిసి ధర్నా స్థలానికి చేరుకొని రైతులకు సర్ది చెప్పడంతో రైతులు ధర్నాను విరమించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ. మండల వ్యాప్తంగా రైతులు నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారని,దుక్కి దున్ని పొలాలు సిద్ధం చేసి పెట్టారని, కానీ వర్షాలు లేక కాలువల ద్వారా నీళ్లు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని, మధ్య మానేరు కుడి కాలువ,వాగు ద్వారా నీటిని విడుదల చేసి సుమారుగా 15000 ఎకరాలకు తక్షణమే సాగునీరు అందజేయాలని కోరారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులు నీళ్ల కోసం ఆలోచన చేసిన వెంటనే వాళ్ళు



కోరిన విధంగా నీటిని విడుదల చేశామని అన్నారు. ప్రభుత్వం కాళేశ్వరం నీటిని అందజేసే అవకాశం ఉన్న కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని. ఈ విషయంపై మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ వెంటనే స్పందించి నీటి పారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతులకు రెండు రోజుల్లోగా నీటిని అందజేయాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో రైతుల ఆధ్వర్యంలో మిడ్ మానేరు ముట్టడిస్తామని



హెచ్చరించారు. పలు గ్రామాలకు చెందిన రైతులు మాట్లాడుతూ నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని,రెండు రోజుల్లోపు కుడి కాలువ ద్వారా మరియు వాగు ద్వారా నీళ్ల విడుదల చేయకపోతే రైతులు అందరం కలిసి మధ్య మానేరు ముట్టడించి గేట్లు బద్దలు కొట్టి మేమే నీటిని వదులుతా మని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు అన్నివేళలా అండగా ఉంటా

★ **కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమ ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** జీడిమెట్ల డివిజన్ చెందిన కడియం లావణ్య తండ్రి కడియం వెంకట నర్సింహా రావు (28) గత కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2. లక్షల రూపాయల విలువ గల ఎల్ ఓసి చెక్కును మంజూరు చేయించారు. గురువారం చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుడి కుటుంబసభ్యులకు ఎల్‌ఓసి చెక్కును బి ఆర్ ఎస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య ధీమా, తమ నాయకులు, కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమ ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్‌ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, కాలే నగేష్, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, బాల మల్లేష్, కాలే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సాహిత్య అకాడమీ జాతీయ సదస్సుకు గౌరవ అతిథిగా ఆహ్వానం

★ **దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కుంభాల రమేష్**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 17 (తెలంగాణ పత్రిక):** బహుజన సాహిత్య అకాడమీ (బిఎస్ఎ) ఆధ్వర్యంలో 2025 సంవత్సరం సెప్టెంబర్ 5న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో నిర్వహించే జాతీయ సదస్సుకు గౌరవ అతిథిగా పాల్గొనవలసిందిగా చిన్నకోడూరు మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన డిఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కుంభాల రమేష్ కి ఆహ్వానం అందినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతిలో నిర్వహించే నేషనల్ కాన్ఫరెన్స్కు సౌత్ ఇండియాలోని తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక కేరళ తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది




డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్కు హాజరవుతున్నారని అన్నారు. సామాజిక ఉద్యమకారులు కవులు కళాకారులు, రచయితలు గాయకులు, సంఘసేవకులు స్వచ్ఛంద సంస్థలు కార్మిక నాయకులు అనేక రంగాలలో సేవలు అందిస్తున్నటువంటి ప్రతినిధులు ఇట్టి కాన్ఫరెన్స్కు హాజరవుతారని అన్నారు. అలాగే ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంత భావజాలంతో పనిచేయు వారి ప్రతిభను గుర్తించి వారికి అత్యంత ప్రతిష్టాత్మకమైన మహాత్మ జ్యోతిరావు పూలే , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఏపీజే అబ్దుల్ కలాం, సేవా రత్న,సాహిత్య రత్న, విద్యారత్న, వైద్యరత్న, క్రీడా రత్న, ఉత్తమ సర్పంచ్ ఇలా దాదాపు 40 జాతీయ అవార్డులను ప్రధానం చేస్తారని అన్నారు ఒక్క రోజుతో పాటు నిర్వహించే ఈ జాతీయ సదస్సుకు గత 14 సంవత్సరాలుగా బడవు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనార్టీల సమస్యలపై పోరాటం చేస్తున్న నాకు ఇట్టి అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా పాల్గొనాలని ఆహ్వానించిన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు.

# జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**డోర్నకల్ జులై 17(తెలంగాణ పత్రిక) :**జన వికాస సంస్థ ఆధ్వర్యంలో మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలోని జీపీ లో గురువారం ఉచిత వైద్య శిబి రాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో పిడిఎం స్వామి కుమార్ పాల్గొని రోగులకు పరీక్షలు చేశారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాన కాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాలల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉన్నట్లయితే వాటిల్లో దోమలు అధిక మొత్తంలో గుడ్లు పెట్టి వాటి సంతాన ఉత్పత్తిని పెంచుకుని వాధ్యులకు కారకాలుగా మారే ప్రమాదం ఉందని అలా జరకుండా ఎప్పటికప్పుడు తమ ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ కృష్ణ,సూపర్ వైజర్ లక్ష్మీ కుమారి, ఏఎన్ఎంలు లలిత, హరీష, జన వికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, జె.ఉపేంద్ర,ఆశలు విజయ లక్ష్మి, ఇంద్రజ, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, గ్రూపు సభ్య తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే చర్చకు రా - లేకుంటే ప్రభుత్వంపై అబద్ధాలు మాట్లాడటం మనుకోకో ప్రశాంత్ రెడ్డికి మానాల మోహన్ రెడ్డి హెచ్చరిక

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 17:** ఈ రోజు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ హరీష్ రావు, కేటీఆర్ అధికారం పోయిన నుండి అబద్ధపు మాటలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని అవమానిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అధికారం పోగానే మతి స్థిమితం కోల్పోయి పిచ్చి పట్టినట్లు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో హరీష్ రావు కేటీఆర్ అబద్ధపు మాటలు మాట్లాడుతున్న విధంగానే జిల్లాలో ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని అవమానించే విధంగా తప్పుడు మాటలు మాట్లాడుతూ అబద్ధాలు ప్రజలకు చెప్తున్నాడని, ప్రజలకు వాస్తవాలు తెలియజేయడానికి ప్రశాంత్ రెడ్డికి కనువిప్పు కలిగించడానికి ఈరోజు మేము వేల్పూర్ గ్రామంలో కనువిప్పు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని మానవ మోహన్ రెడ్డి తెలిపారు. గతంలో ఎన్నోసార్లు పత్రిక ముఖంగా ప్రశాంత్ రెడ్డికి గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి అందించిన సంక్షేమ పథకాలు చేసిన అవినీతి గురించి పైన అదే విధంగా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పైన చర్చకు రావాలని పలుమార్లు విజ్ఞప్తి చేసిన ప్రశాంత్ రెడ్డి రాకపోవడంతో ప్రెస్ క్లబ్ నందు కూడా విలేకరుల ఆధ్వర్యంలో బహిరంగ చర్చ ఏర్పాటు చేయాలని లేఖ ఇచ్చిన కూడా బహిరంగ చర్చకు ప్రశాంత్ రెడ్డి రాలేదని, ప్రశాంత్ రెడ్డి మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉంటే నిజంగా టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు మంచి చేసింది అని భావిస్తుంటే ఎందుకు చర్చకు రావడం లేదు అని మానాల మోహన్ రెడ్డి చర్చించారు. ముఖ్యంగా ఈరోజు వేల్పూర్ గ్రామంలో ప్రశాంత్ రెడ్డికి కనువిప్పు కార్యక్రమం ఏర్పాటు చేయడానికి ముఖ్య కారణం ఇటీవల ప్రశాంత్ రెడ్డి వేల్పూర్ మండలంలో గల్ఫ్ బాధిత



కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బాధితులకు అండగా ఉంటానని చెప్పి ఉండడం లేదు అని తప్పుడు మాటలు మాట్లాడడం జరిగిందని కానీ రాష్ట్ర ప్రభుత్వం వివిధ దేశాలలో ఇబ్బందులు పడుతూ మరణిస్తున్న గల్ఫ్ బాధితుల కొరకు ఎన్ఆర్ఐ సెల్ ను ఏర్పాటు చేసి సహాయమందిస్తుందని, అందులో భాగంగా ఇప్పటికే జిల్లాలో 55 మందికి అదేవిధంగా ప్రశాంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో 18 మందికి కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ బాధిత సహాయం అందించడం జరిగిందని, వీటన్నింటిని ఆధారాలతో ప్రశాంత్ రెడ్డికి చూపించి ఆయన కన్నులు తెరిపించడానికి ఈరోజు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. ప్రజలకు వాస్తవం తెలియజేయడానికి వెళుతున్న నన్ను పోలీసులు ఈరోజు లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం అనే పేరుతో వెళ్ళనీవ్వడం లేదు అని ఇలానే నిర్బంధిస్తే ప్రజలకు వాస్తవం ఇలా తెలుస్తుంది అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ప్రశాంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే నీతి నిజాయితీ ఉంటే పది సంవత్సరాలలో టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పైన ప్రజలకు ఇచ్చిన హామీలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడేకాల భూమి, పెంచిన ఆర్టీసీ చార్జీలు, విద్యుత్ ఛార్జీలు ,నిరుద్యోగ యువతకు 3000 మృతి అంశాలపై చర్చకు రావాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పక్షాన నేను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, సన్నబడ్లకు బోనస్ వాటి విషయాలపై చర్చకు సిద్ధంగా ఉన్నానని ప్రశాంత్ రెడ్డి చర్చకు రావాలని మానాల మోహన్ రెడ్డి సవాల్ చేశారు. బహిరంగ చర్చకు రాకుండా మొకం చేస్తున్న ప్రశాంత్ రెడ్డి మరొకసారి కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు మాటలు మాట్లాడుతూ ఆరోపణలు చేస్తే టిఆర్ఎస్ నాయకులను ప్రశాంత్ రెడ్డిని గాని బయట తిరుగనీయకుండా గ్రామ గ్రామాన తరిమికొట్టే కార్యక్రమం తీసుకుంటామని మానాల మోహన్ రెడ్డి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, మాజీ కార్పొరేటర్ రోహిత్ ,మాజీ యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు ప్రీతం, జిల్లా ఫిషర్మెన్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పంచారెడ్డి చరణ్, దత్తాద్రి, మణికంఠ, హరీష్, కౌశిక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అరటి పండ్ల పంపిణీ





**వీణవంక ప్రతినిధి, జులై 17( తెలంగాణ పత్రిక) :**వీణవంక మండలం చల్లూరు ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఎంబడి శ్రీకాంత్ ఓదెల గ్రామ వాస్తవ్యులు, ఇనుకొండ రఘు మెట్ పల్లి గ్రామం,శంకరపట్నం మండలం వాస్తవ్యులు వీరిద్దరి జన్మదినం సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో 300 మంది విద్యార్థినీ, విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇంకా ఎవరైనా జన్మదినం, పెళ్లి రోజులు ఏదైనా సందర్భంగా ఇలాంటి కార్యక్రమాల్లో పలుపంచుకొనుట కోసం 9908440540, 9989737010 నెంబర్లలో మమ్మల్ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమారాచారి, ప్రైమరీ పాఠశాల హెచ్ఎం వసుమతి, ఉర్దూ మీడియం హెచ్ఎం సాబాత్ సమీరా, ఉపాధ్యాయులు బాలాజీ, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ సభ్యులు బండారి సందీప్, గంధం సుమన్, తీగల శ్రీనివాస్, మార్త రాజేష్, మధ్యాహ్న భోజనం నిర్వాహకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి సమస్య ఉందని తెలిసి ఎంపీ నిధుల నుండి బోర్ వేయించిన

★ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై,17)** :రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో రోడ్ నెంబర్ 8 లో నీటి కొరత ఉందని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్, దృష్టికి "గ్రామస్తులు" తీసుకెళ్లడంతో వెంటనే ఎంపీ నిధుల నుండి బోరు వేపించడం జరుగుతుంది, అడగగానే స్పందించి బోర్ వేయిస్తున్న బండి సంజయ్, కి కొదురుపాక గ్రామస్తుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## మధ్యాహ్న భోజన బిల్లులు రాక నిర్వహకులకు ఇక్కట్లు

★ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

★ మధ్యాహ్నం భోజన నిర్వాహకురాలు నీల బుచ్చి మల్లమ్మ



**వీణవంక ప్రతినిధి, జులై 17( తెలంగాణ పత్రిక) :** వీణవంక మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సమయానికి బిల్లు రాక అవస్థలు పడుతున్నారు. బిల్లుల జాప్యంపై ప్రైమరీ స్కూల్ వీణవంకలో మధ్యాహ్న భోజన నిర్వకురాలు నీల బుచ్చి మల్లమ్మ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో కూరగాయలు, కోడిగుడ్లు, నూనె, నిత్యవసర వస్తువుల ధరలు అధికంగా పెరిగాయని, మార్చి నుండి రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నెలవారిగా బిల్లులు వచ్చే విధంగా ప్రభుత్వం మాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అప్పులు తెచ్చి భోజన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించాలని వెంటనే బిల్లులు విడుదల చేయాలని కోరారు. ఇదే విషయంపై సంబంధిత అధికారులను వివరణ కోరగా..వీణవంక మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 8వ తరగతుల విద్యార్థులకు ఫిబ్రవరి2025 వరకు,9-10 తర్వాత విద్యార్థులకు ఏప్రిల్ 2025 వరకు బిల్లులు చెల్లించడం జరిగిందని,1-8 తర్వాత విద్యార్థులకు మార్చ్, ఏప్రిల్, జూన్,9-10 చదివే విద్యార్థులకు జూన్ మాసం బిల్లులు రావాల్సి ఉందన్నారు.

## దంతాలపల్లి సెయింట్ మేరీ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

★ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని

★ దంతాలపల్లి ఎంఈఓ కార్యాలయం మొదట విద్యార్థి సంఘాల ధర్నా



**డోర్నకల్ జులై 17 (తెలంగాణ పత్రిక)** :ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేని కేరళ, ఒరిస్సా ఉపాధ్యాయులతో విద్యాబోధన చేపిస్తూ, ఫైర్ సేఫ్టీ లేకుండా బస్సులకు ఫిట్నెస్ లేకుండా పాఠ్య పుస్తకాలు యూనిఫాం టైబెల్టు లు ఇదేచ్ఛగా పాఠశాలలోనే అమ్ముతూ ఐఐటి మెడికల్ ఫౌండేషన్ల పేరుతోఅధిక ఫీజుల వసూలు చేస్తున్న. సెయింట్ మేరీ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గత పది రోజుల క్రితం ఎంఈఓ వినతిపత్రం ఇచ్చినప్పటికీ దర్యాప్తు చేసి ఇప్పటివరకు పాఠశాలపై చర్య తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు జిల్లా విద్యాశాఖ అధికారి ఎంఈఓ జాప్టన్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఇకనైనా స్పందించి పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే దర్శనవారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సునీల్, ప్రవీణ్, వెంకన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక సందర్శన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఐటిడిఏ పిఓ బి.రాహుల్



**దమ్మపేట తెలంగాణ పత్రిక జూలై 17 :** అశ్వారావుపేట మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార మరియు పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, భద్రాచలం ఐటిడిఏ పీవో బి. రాహుల్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని విద్యా పరిస్థితులు, హాస్టల్ వసతులు, విద్యార్థులకు అందుతున్న ఆహారం, నీటిసరఫరా, శుభ్రత తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. హాస్టల్‌లో ఉన్న విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల అభిప్రాయాలను అడిగి, సంతృప్తికరంగా ఉన్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అన్ని ఉత్తమంగా పనిచేయాలి అన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయము అని, విద్యార్థుల శ్రేయస్సు కోసం వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తూ నూతన మెనూ, బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఏ అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. హాస్టల్ యాజమాన్యానికి ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.ద

## జగిర్యాల గ్రామంలో పంట లను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి జావిద్



**( తెలంగాణ పత్రిక రేగోడు జులై 17)** :మండలంలోని జగిర్యాల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి జావిద్ గురువారం పత్తి పంటతో పాటు కూరగాయల పంటలను ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంటలో రసం పిలిచే పురుగుల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుందని పురుగుల నివారణకి ఫ్లోనీ కామిడ్60 గ్రా లేదా ఏసి టమి ఫ్రైడ్ 40 గ్రా ల మందుని రెండు వందల లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ మహేష్, రైతులు పాల్గొన్నారు.

## ఫ్యాక్స్ సిబ్బందికి సన్మానం



**ఇల్లంతకుంట జూలై 17 తెలంగాణ పత్రిక** :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి ఎఫ్ పీ వో రైతు ఉత్పత్తి సంస్థగా గుర్తింపు పొంది నందుకు కృషి చేసిన ప్యాక్స్ సిబ్బందిని ప్యాక్స్ చైర్మన్ గొడుగు తిరుపతి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీఈవో రవీందర్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలు దశలవారీగా అభివృద్ధి చెందాలి

★ కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో పలు సమస్యల పరిష్కారం కోసం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్, ఇన్ ఛార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి బిటి రోడ్లు, సిసి రోడ్లు, డ్రైనేజీ, చెరువు సుందరీకరణ, మౌలిక సదుపాయలకు 12 కోట్ల 28 లక్షలు మంజూరు చేయించారు.కూన శ్రీశైలం గౌడ్ గురువారం దూలపల్లి లోని పలు కాలనీలు, కొంపల్లి ఊరచెరువును సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కూన కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లు మున్సిపాలిటీలు దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కాందడి సుదర్శన్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, కౌన్సిలర్ బి.శివ కుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి,కావాలి శివాజీ,అంజి ముదిరాజ్, షేక్ ఇబ్రహీం, జయాభేరి గోపాలరెడ్డి,అశోక్ రెడ్డి,పూర్ణచంద్ర రావు, నవీన్ ముదిరాజ్, రాము గౌడ్,రాజేష్ గౌడ్, సాయి యాదవ్, నాగరాజు యాదవ్, దప్పు నరేందర్,కుట శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, చందర్ నాయక్, విజయ్ నాయక్ , రాజశేఖర్ గార్లతో పాటు కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల అండదండలతో అక్రమ వెంచర్లు

★ పలుమార్లు కథనాలు వచ్చిన పట్టించుకోని వైనం

★ ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి



**పాలకుర్తి,తొర్రూరు,(తెలంగాణ పత్రిక) :** అధికారుల అండదండలతో అక్రమ వెంచర్లు వేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.దీనిపై పత్రికలో కథనాలు నో డీసులు జారీ చేశామని చెప్పి చేతులు దులుపుకున్నారు.మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం లోని గోపాలగిరి గ్రామ శివారులో బాల మైసమ్మ దేవాలయం వెనుక భాగంలో, సర్వే నెంబర్ 44//1/1/1/1/2, లో సుమారు రెండు ఎకరాల పైచిలుకు,నాన్ లేఔట్ వెంచర్ నిబంధనల్ని తుంగలో తొక్కుతూ భారీ స్థాయిలో వెంచర్ పనులు చేపడుతున్నారు. అనుమతులు లేని వెంచర్ లో పనులు నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.ఈ అక్రమ వెంచర్ పై పలుమార్లు కథనాలు రాసిన అధికారులు మాత్రం నోటీసులు జారీ చేశాం,హద్దు రాళ్ల తీసేస్తామని మాటలు చెపుతు దాటవేస్తున్నారు.పట్టణంలో సొంతిల్లు కట్టుకోవాలని కళతో స్థలాలు కొనుక్కోవడానికి ప్రజలు ముందుకు వస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని రియాల్డర్లు అక్రమ వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో పడి చర్యలు మరిచారని స్థానికులు ఆరోపిస్తున్నారు.నోటీసులు జారీ చేశాం...చర్యలు తీసుకుంటాంలిగత కొన్ని రోజులుగా పలు సార్లు పత్రికలో ఈ అక్రమాలపై కథనాలు వచ్చినా, తగిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం నిర్వీర్యంగా వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. దీంతో స్థానికుల ఆరోపణలు అధికారులకు ముడుపులు అందుతున్నాయి కాబట్టి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలుచోట్ల స్థానికులు చర్చించుకుంటున్నారు. అధికారులు చెప్పేది ఒకటి చేసేది ఒకటి అన్న తీరుగా వ్యవహరిస్తున్నారు. అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకుంటామని చెప్పిన అధికారులు గప్ చుప్ గా ఉండడం పట్ల అధికారులపై ఆరోపణలు వెలువెత్తు తున్నాం ఐ.వెంచర్ నిర్వాహకులకు అధికారులు కొమ్ముకాస్తున్నారా...?అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఎం.పీ.ఓ జాడేక్కడ..?వ్యవసాయ భూమినీ అక్రమ వెంచర్ గా మార్చి అమ్మకాలు జరుగపుతున్న కూడా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఇది అధికారుల మౌనసమ్మతంతోనే జరిగిందనీ స్థానికుల ఆరోపిస్తున్నారు.ఇది ప్రభుత్వ ఆదాయానికి గండికాదా..? అయిన కూడా అధికారులు పట్టించుకోకపోవడానికి కారణం ఏంటి...? అధికారులకు ముడుపులు మట్టయా..? లేదా పట్టించుకోవడం లేదా..? రాజకీయ నాయకుల ఒత్తిడి ఏం ఆయిన ఉందా..? అనే విమర్శలు తలెత్తున్నాయి.తొర్రూరు ఎం పీ ఓ నిర్లక్ష్యంతో ప్రతిరోజూ పెరుగుతున్న అక్రమ వెంచర్ల సంఖ్యకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని, లేకపోతే ప్రజల నమ్మకమే దెబ్బతింటుందని పలువురు హితవుపలుకుతున్నారు.దీనిపై ఇప్పటికైనా ఎంపీవో స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన వీరబాబు

★ భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్





**17 జూలై ( తెలంగాణ పత్రిక)కొత్తగూడెం :** జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పసుపులేటి వీరబాబు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా, పలు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ కార్యకలాపాల ఇన్చార్జిగా, కొత్తగూడెం ములుగు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ బాధ్యునిగా, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పలు హోదాల్లో పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ విధేయుడినిగా పేరున్న ఆయనను గ్రంథాలయ చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కరుణ కుమారి ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి ఘన స్వాగతం పలకడం తో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె వీరబాబుకు జిల్లా గ్రంథాలయ ఉద్యోగులను పరిచయం చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంథాలయాలను త్వరలో పరిశీలిస్తానని, ఆయా గ్రంథాలయాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వానికి విన్నవించి పరిష్కరించే దిశగా కృషి చేయనున్నట్లు తెలిపారు. గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలతో సమానమని, అలాంటి దేవాలయాలను సంపూర్ణంగా తీర్చిదిద్ది ఉద్యోగులు సిబ్బంది సహాయ సహకారాలతో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతానని తెలిపారు. అంతా కలిసిమెలిసి పని చేద్దామని, పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి పాఠకులకు అనుకూలమైన వాతావరణాన్ని గ్రంథాలయాల్లో మరింతగా ఏర్పాటు చేద్దామని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రంథాలయాల పరిరక్షణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ ఎం నవీన్ కుమార్, గ్రంథ పాలకులు జి. మణి మృదుల, నాగన్న, మధుబాబు అశ్వరావుపేట నియోజకవర్గ బీసీ సంఘం యువజన అధ్యక్షులు పల్లె వరప్రసాద్, లక్ష్మీదేవి పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జల్లారపు ఈశ్వర్, భద్రాద్రి బీసీ సంఘం ఉపాధ్యక్షులు బండి శ్రీకాంత్ గౌడ్, లక్ష్మీదేవి పల్లి మండలం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లావుడియా నరేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

★ ఏ ఎస్ పి చిత్తరంజన్





**తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** యువత చెడు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఏ ఎస్ పి చిత్తరంజన్ అన్నారు మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా కేరమేరి మండలంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ప్రారంభించారు . కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు, మాదకద్రవ్యాల నియంత్రణపై విద్యార్థుల్లో ప్రజల్లో, యువతలో అవగాహన పెంచే ఉద్దేశంతో కేరమేరి మండలంలోని హట్టి ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏ.ఎస్.పి చిత్తరంజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

యువత చెడు వ్యసనాలకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన జీవనశైలి పాటించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణ చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.గంజాయి మొక్కలు పెంచడం, సరఫరా చేయడం, నిల్వ చేయడం, అమ్మడం లాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి లేదా ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారి వివరాలు వెంటనే పోలీస్ శాఖ కి తెలపాలని డయల్ 100 లేదా 8712670551 నెంబర్ కి కాల్ చేసి వివరాలు తెలిపిన వారి విషయాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.

ఈ టోర్నమెంట్‌లో మండలంలోని 20 టీములు పాల్గొన్నాయి. కార్యక్రమంలో మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించడమే కాకుండా, అవగాహన పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వాంకిడి సీఐ సత్యనారాయణ, కెరమెరి ఎస్సై మధుకర్, ఎంఈఓ ప్రకాష్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మళ్లీ సారే కావాలంటున్నారు తెలంగాణ ప్రజలు

★ వజ్జపెల్లి రాజు బిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట మండల సీనియర్ నాయకుడు.



**జమ్మికుంట జూలై 17 (తెలంగాణ పత్రిక)** :జమ్మికుంట బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వజ్జపెల్లి రాజు మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పార్టీ కార్యకర్తలు అందరం సిద్ధంగా ఉన్నామని ధీమా వ్యక్తపరిచారు తదనంతరం పార్టీ గ్రామ మండలనాయకులతో రాజు మాట్లాడుతూ స్థానిక సంస్థలన్నీ ఎన్నికలు ఎంపీపీలు జడ్పిటిసిలు సర్పంచులు మున్సిపాలిటీలు ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ప్రజలందరూ పార్టీ శ్రేణులు అందరూ ఎన్నికలను ఎదుర్కొనే అందుకు సిద్ధంగా ఉన్నారు మళ్లీ తెలంగాణలో కెసిఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు కెసిఆర్ పదేళ్ల పాలనలో వర్షాలు సమృద్ధిగా కురువగా నేడు ప్రకృతి సహకరించడం లేదని పేర్కొన్నాడు రైతుల సంక్షేమాన్ని పక్కన పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వ శ్రేణులను మోసం చేస్తుందని విమర్శించారు. రైతు భరోసా పథకం కేవలం ఎన్నికల ముందు ఒకసారి ఇచ్చి సంబరాలు చేసుకోవడం విడ్డూరమని కేసీఆర్ హయాంలో 11 సార్లు ఇచ్చినప్పుడు ఎన్నిసార్లు సంబరాలు చేసుకున్నాము అడిగారు రైతు మరణాలపై గతంలో ఇచ్చే రూపాయలు ఐదు లక్షల బీమాను నేడు నిలిపివేయడాన్ని తప్పు పట్టాడు అధికారులు ప్రజల పక్షంగా పనిచేయాలని అధికార పార్టీకి అనుకూలంగా కాకుండా నిజాయితీగా వ్యవహరించాలని తను కోరాడు.

# ఆయిల్ ఫాం సాగుతో అధిక దిగుబడులు

★ అధికారులు రైతులను ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సహించాలి.
★ ఆయిల్ ఫామ్ సాగులో హుస్నాబాద్ నియోజకవర్గ
★ తెలంగాణకే ఆదర్శం కావాలి.
★ మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ ను ప్రారంభించిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్






**హుస్నాబాద్, జులై 17 (తెలంగాణ పత్రిక) :**ఆయిల్ ఫామ్ పంట సాగు చేస్తే రైతులు అధిక దిగుబడులను సాధించవచ్చని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు గురువారంహుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో మెగా ఆయిల్ ఫాం ప్లాంటేషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొన్నం ప్రభాకర్లు ప్రారంభించారుసిద్దిపేట జిల్లాలో మెగా ఫామ్ ఆయిల్ ప్లాంటేషన్ లో బాగంగా 143 ప్రాంతాల్లో 23 గ్రామాల్లో 674 ఎకరాల్లో ఫాం ఆయిల్ ప్లాంటేషన్ సాగవుతుందని అన్నారు. కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో ఏనుగు రామారావు వ్యవసాయ పొలంలో 50 ఎకరాల్లో ఫాం ఆయిల్ సాగు ప్రారంభించారు. కోహెడ మండలంలో 2025- 26 లో 359 ఎకరాల ఫాం ఆయిల్ సాగు లక్ష్యంగా పెట్టుకుని అధికారులు రైతులను ప్రోత్సహిస్తున్నారు .అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ భూమిలో రైతు రామారావు ఇప్పటికే 30 ఎకరాల ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారు.. ఇప్పుడు మరో 50 ఎకరాల్లో మెగా ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారని,
ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారు పంట ను నర్మేట లో ఉత్పత్తి ప్రారంభం అయిన తరువాత ఇక్కడే తీసుకుంటారని ఆయన తెలిపారు.ఈ పంటకుకోతుల బెడద ఉండదని అకాల వర్షాల ఇబ్బందులు ఉండవనిరైతుకు 10 ఎకరాలు ఉంటే 5 ఎకరాలు ఆయిల్ ఫాం సాగు చేయండని మంత్రి రైతులకు సూచించారు.అనంతరంమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆయిల్ ఫాం పై నాకు మంచి అనుభవం ఉందని 30 సంవత్సరాలుగా ఆయిల్ ఫాం సాగు చేస్తున్నానని చెప్పారు హుస్నాబాద్ ప్రాంతంలో కూడా ఆయిల్ ఫాం సాగు చేయాలని 5 ఎకరాల పైన ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలనిహుస్నాబాద్ లో ఒక్క గుంట భూమి కూడా వృధా గా ఉండవద్దని పూర్తిగా సాగు చేయాలని అన్నారు.
ఆయిల్ ఫాం,డ్రాగన్ పంటలు వేసి అధిక ఆదాయాన్ని సంపాదించండి.ఆయిల్ ఫాం సాగు లో రాష్ట్రానికి ఆదర్శంగా ఉండేలా హుస్నాబాద్ తీసుకోవాలని మంత్రులు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కలెక్టర్ కె హైమావతి, అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్, ఆర్డి ఓ రామ్మూర్తి, వివిధ శాఖల అధికారులు, మరియు వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు నాయకులు రైతులు పాల్గొన్నారు.

# జులై 23న విద్యాసంస్థల బంద్

★ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ ప్రకటించిన వామపక్ష విద్యార్థి సంఘాలు




**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 17 (తెలంగాణ పత్రిక):**తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో విలేకరులతో పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్, ఏఐపీఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నె కుమార్,ఎస్.ఎఫ్.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందనీ ద్వజమెత్తారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి దిక్కులేదని తక్షణమే నియమించాలన్నారు.అదే విధంగా ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు.ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలనీ,పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలనీ కోరారు. అలాగే బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలనీ, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ, నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జులై 23న సిద్దిపేట జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాలల, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్ లో భాగస్వామ్యం కావాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్.యు జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అనిరుద్, భరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి భరత్ , లెనిన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో జాతీయ రహదారిపై ప్రయాణికుల కోసం ఆశ్రయాలు నిర్మించాలి









**వాంకిడి జులై 17 (తెలంగాణ పత్రిక) :-** వాంకిడి మండలంలో జాతీయ రహదారి పైన ఖమాన ,బంబారా మరియు జైత్ పూర్ భోర్ద వద్ద ప్రయాణికుల కోసం ఆశ్రయాలు (షెల్టర్లు) నిర్మించి, మండల కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా మోరీ లు నిర్మించి లేక పోవడంతో గత వారంలో కురిసిన భారీ వర్షాలకు ఇళ్ళలోకి నీళ్ళు చేరడంతో ఇంటి యజమానులు ఇబ్బంది పడ్డారు. కావున మండల కేంద్రంలో ఇరువైపులా అసంపూర్తిగా ఉన్న మోరీ లను త్వరిత గతిన పూర్తి చేయాలని కేంద్ర కార్పొరేట్, వ్యవహారాలు, రోడ్డు రవాణా, రహదారుల శాఖ మాత్యులు గౌరవ శ్రీ హర్ష్ మల్హోత్రా గారికి వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో భారతీయ జనతా యువ మోర్చా అధికార ప్రతినిధి ఎలాగతి సుచిత్ మండల నాయకులతో కలిసి వినతిపత్రం ఇచ్చారు. గౌరవ కేంద్ర మంత్రి గారు సానుకూలంగా స్పందించారని త్వరలోనే పనులు ప్రారంభించేటట్లు చర్యలు తీసుకుంటానని గౌరవ మంత్రి గారు హామీ ఇచ్చారని, ఆయన విలేకరుల సమావేశం లో తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు చీదార్ల నరేష్, యువమోర్చ మండల అధ్యక్షుడు వికాస్, సామాజిక మాధ్యమ మండల కన్వీనర్ వేణు, కార్తీక్, శ్రీకాంత్ మరియు అక్షయ్ కుమార్ లు పాల్గొన్నారు.వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమస్యలను పరిష్కారించి, మౌలిక సౌకర్యాలు కల్పించాలి
కె.వి.పి.ఎస్ డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శులువాంకిడి ప్రభుత్వ ఆసుపత్రి గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఉన్నత శ్రేణి ఆసుపత్రి గా మారిన ఇంకా. ఆసుపత్రి లో కేవలం ప్రాథమిక చికిత్స లపై పరిమితం అవుతుంది. భవనం కూడా పూర్తిగా శిథిలావస్థలో చేరిందని, వర్షం వస్తే కురుస్తుందని మరియు 30 పడక లకు ప్రస్తుత భవనం సరిపోక పోవడం తో ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యం అందడం లేదు. కావున పక్కన నిర్మించిన నూతన భవనాన్ని ప్రారంభించాలి. మరియు ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు నియమించి మండల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రజాసంఘాల నాయకులైన కే.వీ.పీ.ఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మరియు డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ లు గౌరవ కేంద్ర మంత్రి గారితో కోరడం జరిగింది.

# ఉద్యోగినిలపై వేధింపులు ఆ అధికారి ఎవరు



**కామారెడ్డి టౌన్, జూలై 17 ( తెలంగాణ పత్రిక ) :** జిల్లాలోని ఒక ఉన్నతాధికారి కిందిస్థాయి ఉద్యోగులను క్రమబద్ధీకరించడానికి డబ్బులు డిమాండ్ చేశాడన్న ఆరోపణలు వెలుగులోనికి వచ్చాయి. ఏకంగా ఆ శాఖ డైరెక్టర్కి ఫిర్యాదు అందింది అంటే అర్థం చేసుకోవచ్చు. తనిఖీల పేరుతో పర్యటిస్తూ ఐదు నుంచి పదివేల వరకు వసూలు చేస్తున్నట్టుగా ఆరోపణలు కమిషనర్ స్థాయి వరకు వెళ్లిన మాట వాస్తవమే అని ఏకంగా అడిషనల్ కలెక్టర్ తెలియజేశారు. కొందరు ఉద్యోగులను క్రమబద్ధీకరించడానికి పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేశాడు అని ఆ విషయాన్ని ఒక మధ్యవర్తి ద్వారా బాధితులకు తెలియజేశాడు అని తెలిసింది. ఇట్టి ఆరోపణల విషయంలో దీనిపైన కమిటీ వేశామని ఆ కమిటీ విచారణ చేస్తుంది అని తెలియజేశారు.ఇట్టి విచారణలో కొందరు బాధితులు విచారణాధికారి ముందు నిజానిజాలు ఉన్నది ఉన్నట్టుగా డబ్బులు డిమాండ్ చేసింది వాస్తవమే అని అలాగే డబ్బులు ఇవ్వని ఎడల బెదిరింపులకు గురిచేస్తూ మానసికంగా ఇబ్బంది పెట్టారు అని దానివల్ల చాలా మానసికక్షోభ అనుభవించినట్టుగా పలువురు ఉద్యోగులు తెలియజేసినట్టు తెలుస్తుంది. అలా నిజా నిజాలను బట్టబయలు చేసినందుకు వారిని ప్రత్యామ్నాయ మార్గాలలో భయభ్రాంతులకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నట్టుగా వినికిడి. పూర్తి తతంగంలో ఒక క్రింది స్థాయి అధికారి ముందుకు వచ్చి బాధితులను మీరు ఇచ్చిన స్టేట్మెంట్ వెనక్కు తీసుకోవాల్సిందిగా లేదంటే వాటి వల్ల వచ్చే పర్యావసానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని భయపె దుతున్నట్టు తెలుస్తోంది. జిల్లా కార్యాలయంలోనే ఇటువంటి పరిస్థితులు నెలకొంటే సామాన్య జనులకు న్యాయం ఎలా దొరుకుతుంది అని అర్థం చేసుకోవచ్చు. కమిషనర్ ఆఫీస్ నుంచి క్రమబద్ధీకరణ విషయంలో జీవో వచ్చి దాదాపు రెండు నెలలు కావస్తున్నా ఇంకా క్రమబద్ధీకరించకపోవడానికి ఇట్టి విషయం బలం చేకూరుస్తుంది. గ్రేస్ పీరియడ్ విషయంలో మిగతా జిల్లాలలో ఇట్టి కార్యక్రమం వేగవంతంగా పూర్తవుతున్న కామారెడ్డి జిల్లాలో ఇట్టి విషయంలో అలసత్వం ఎందుకు తెలియాల్సి ఉంది. ఉద్యోగులు పనిచేస్తున్న కార్యాలయాలకు వెళ్లి తనిఖీల పేరుతో పలు రకాల ఇబ్బందులకు గురిచేస్తూ మానసికంగా వాళ్ళని ఇబ్బంది పెట్టడం వలన పనిచేయ లేకపోతున్నామని అందుకే నిజాలను నిరభ్యంతరంగా విచారణ అధికారికి తెలియజేసినట్టుగా సమాచారం. ఒక కిందిస్థాయి అధికారి చేత ఎవరైతే నిజానిజాలను నిరభ్యంతరంగా కమిటీ ముందు తెలియజేశారో వారిని ఇబ్బంది పెడుతూ ఉన్నతాధికారికి అనుకూలంగా చెప్పాలి అని ఒత్తిడి తెస్తున్నట్టుగా సమాచారం. ఉద్యోగినిల పట్ల ఆ ఉన్నతాధికారి ప్రవర్తిస్తున్న తీరు ఎమ్మెల్యే వరకు వెళ్ళింది. ఇట్టి విషయాన్ని తక్షణమే విచారించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఉద్దేశపూర్వకంగానే ఇట్టి విచారణ మందగించింది అని సమాచారం. అసలు ఆ జిల్లా ఉన్నతాధికారికి సహాయం చేస్తు మధ్యలో వారధిగా ఉన్నటువంటి క్రింది స్థాయి అధికారి ఎవరు? జిల్లా ఉన్నతాధికారి డబ్బులు అడిగింది వాస్తవమేనా లేక ఆ జిల్లా ఉన్నతాధికారి పేరు చెప్పి మధ్యలో ఉన్నటువంటి క్రింది స్థాయి అధికారి డబ్బులు డిమాండ్ చేశాడా తెలియాల్సి ఉంది. ఇట్టి విచారణ విషయంలో బాధితులను మధ్యవర్తి ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు సమాచారం. ఇట్టి విచారణ మందగించడంతో ఈ పంచాయతీ మొత్తం కూడా మళ్లీ కమిషనర్ ముందుకు వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షా కేంద్రము




**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** లయన్స్ ఐ హాస్పిటల్ లయన్స్ క్లబ్ బాలానగర్ వారి ఆధ్వర్యంలో కంటి పరీక్షా కేంద్రము జగద్గిరిగుట్ట లో ఎవెన్యూ డయాగ్నస్టిక్స్ క్లినిక్స్ లో కంటి పరీక్షాకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. విజన్ సెంటర్ ని లయన్స్ క్లబ్ బాలానగర్ చైర్మన్ సాంబశివరావు, జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కె.జగన్ పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.చంద్ర రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎవెన్యూ ప్రతినిధి టి.దీనమణి, కార్పొరేటర్ జగన్ లు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట ప్రాంతంలో ఉన్న నిరుపేద మధ్యతరగతి వారికి అందుబాటులో కంటి పరీక్ష కేంద్రాన్ని, ప్రారంభించారని, కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పరీక్షా కేంద్రం ఎవెన్యూ డయాగ్నస్టిక్స్ క్లినిక్స్, పాపిరెడ్డి నగర్ కమాన్, ఆగ్రా స్వీట్ హౌస్ ప్రక్కన, సంజయ్ గాంధీ నగర్ లో నిర్వహించడం జరు గుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్ ఆంటోనీ స్కూల్ ప్రిన్సిపల్ జీవన్ ప్రసాద్, సిహెచ్.మాణిక్యం, భగవంత్ రెడ్డి, ప్రభాకర్, ప్రసాద్, విఘ్నేష్, యశ్వంత్, సంపత్ రెడ్డి, సునీల్ రెడ్డి, ప్రేమ్ చందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన ఇన్‌స్టామార్ట్ రైడర్స్



**కరీంనగర్ టౌన్,రాపాక శంకర్, జూలై17(తెలంగాణ పత్రిక ) :**కరీంనగర్ లోని ఇన్‌స్టామార్ట్ రైడర్స్ తమ తోటి రైడర్ అన్వార్ కి ఆసరాగా నిల్చారు. ప్రమాద వాశాత్తు బైక్ ఆక్సిడెంట్ జరిగింది.రైడర్స్ కట్టారాంపూర్ లోని మైదానంలో క్రికెట్ మ్యాచ్ ఆడి ప్రైజ్ మనీ 5000 రూపాయలు అన్వార్ కి అందించారు.అన్వార్ మాట్లాడుతూ మనిషి పరిచయం వేరు, సహాయంవేరు,పరిచయం ఉన్న మనిషి సహాయం చేస్తాడన్న నమ్మకం లేదుసహాయం చేసే ప్రతిమనిషి పరిచయం ఉండాల్సిన అవసరం లేదు అని మీరందరు నిరూపించారని,నాకు సహాయం చేసిన ప్రతి ఒక్క ఇన్‌స్టామార్ట్ రైడర్స్ కి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఇన్‌స్టామార్ట్ ఎఫ్ సి కుమార్ స్వామి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో రైడర్స్ అందరు పాల్గొన్నారు.

## పార్కుల కోసం వినియోగిస్తున్న ప్రభుత్వ స్థలాలను కాపాడాలి

★ కె. యేసు రత్నం సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బృందా వన్ హిల్స్ లోని పార్క్, సర్వే నెంబర్ 93 స్థలంలో ఉన్న పార్కును సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. యేసు రత్నం హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ సర్వే నెంబర్ 93, 95 ప్రభుత్వ స్థలం ఉందని, సర్వే నెంబర్ 94 లో ప్రవేటు స్థలం పట్టా భూమి అని అన్నారు. గతంలో బృందావన్ హిల్స్ కాలనీ ఏర్పడప్పుడు వున్న సర్వే నెంబర్ 93 ప్రభుత్వ భూమిలో కొంత స్థలాన్ని స్థానికంగా వున్న బృందావన్ హిల్స్ ప్రజల అవసరానికి పార్క్ కోసం కేటాయించారని అన్నారు. నిజాంపేట్ సర్వే నెంబర్ 93 ప్రభుత్వ స్థలాన్ని గతంలో కొంత కబ్జా చేశారని, మిగిలిన పార్క్ స్థలం కూడా కబ్జా చేసే ప్రయత్నంలో భాగంగా ధ్వషం చేశారని అన్నారు. వెంటనే సర్వే నెంబర్ 93 ప్రభుత్వ స్థలాన్ని పార్కును కాపాడి కబ్జాదారులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలరావు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ కుటుంబానికి న్యాయం చేస్తాం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్



**తెలంగాణ పత్రిక/ కొల్చారం :** దారుణ హత్యకు గురైన కాంగ్రెస్ యువనాయకుడు మరెల్లి అనిల్ కుటుంబ సభ్యులను గురువారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య పరామర్శించారు. అతని తండ్రి అనంతయ్య, తల్లి ఏసమ్మ, మృతుని భార్య శిరీష, సోదరుడు నవీన్ లతో మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, మెదక్ డిఎస్పీలతో మాట్లాడారు.అనిల్ ను చంపిన వ్యక్తులకు కఠినంగా శిక్షపడేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దర్యాప్తును వేగవంతం చేసి నింతులకు శిక్ష పడేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, కొల్చారం ఎస్సై మొహమ్మద్ గౌస్, డిబిఎస్ జిల్లా అధ్యక్షుడు శంకర్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పురె ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ సుమలత బాబు, మండలంలోని వివిధ గ్రామాల చిన్న దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితురాలికి కృత్రిమ కాలు అందజేత

★ ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గుణ సాగర్ నేత



**వీణవంక ప్రతినిధి, జులై 17( తెలంగాణ పత్రిక) :**వీణవంక మండలం గంగారం గ్రామానికి చెందిన కాశిగంటి పద్మ అనే మహిళ ప్రమాదవశాత్తు కుడికాలు కోల్పోయి, ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గద ర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో ఆమెకు భగవాన్ మహవీర్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఆమెకు కృత్రిమ కాలును అందించడం జరిగింది. ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ వరంగల్ జిల్లాలో గత పది సంవత్సరాలుగా విద్యా వైద్యం, ఉపాధి కార్యక్రమాలను చేస్తున్నామని, ఇవేకాక కంటి చూపు లేని వారికి
ఉచితంగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్,గంగారం మాజీ సర్పంచ్ కూరపాటి కుమార స్వామి, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ బదిలీ పై రేగుంట గ్రామస్తుల నిరసన



**మల్లాపూర్ జూలై 16 (తెలంగాణ పత్రిక) :**మల్లాపూర్ మండలంలోనిఉపాధ్యాయుల సర్దుబాటులో భాగంగా రేగుంట ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలిని రేగుంట గ్రామానికన్నా తక్కువ విద్యార్థులున్న పాఠశాలకు బదిలీ చేయడాన్ని నిరసిస్తూ రేగుంట గ్రామస్తులు పేరెంట్స్ పాఠశాలకు చేరుకుని నిరసన తెలియచేసారు..పాఠశాల విద్యార్థులు 123-ప్రీ ప్రైమరీ విద్యార్థులు19 మంది మొత్తం 142 మంది విద్యార్థులున్న పాఠశాల నుండి టీచర్ బదిలీతో రేగుంట పాఠశాలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎమ్మెల్యే డాక్టర్, కల్వకుంట్ల సంజయ్ రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ తెలియచేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ డి ఈ ఓ మరియు ఎం ఈ ఓ గారితో మాట్లాడి బదిలీని నిలిపివేయడంతో నిరసన కార్యక్రమాన్ని ఆపివేశారు ఈ కార్యక్రమంలో.. ఎండీ భషీర్, కుక్కుదుగు అశోక్,దురిశెట్టి ప్రకాష్,శ్రీనివాస్, దండికె వెంకటేష్,పిప్పెర రమేష్,నాగరాజుఆరెల్ల చిన్న శంకర్, మహిళా పేరెంట్స్ పాల్గొన్నారు..

## అంగరంగ వైభవంగా రాయిపల్లిలో బోనాల ఊరేగింపు



**తెలంగాణ పత్రిక జూలై 17 రాయికోడ్ మండల :**పరిధిలోని రాయిపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా బోనాల కార్యక్రమం గ్రామ పెద్దలు మహిళలు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ శ్రీనివాస్ పటేల్ ధనంజయ కాశీ రవి పటేల్ తదితరులు పాల్గొన్నారు

## టేకుర్తి మోడల్ స్కూల్ నైట్ వాచ్ మెన్ ని తొలగించాలని వారధి సెక్రటరీ కి వినతి

- ★ నిందితుడు గడ్డి కొమురయ్య పైన హత్యయత్నం కేసు నమోదు.
- ★ 15 రోజులు జైల్ శిక్ష అనుభవించి బేయిల్ విడుదల.
- ★ కేసు కోర్టు పరిధిలో ఉండగా నైట్ వాచ్మెన్ డ్యూటీ చేస్తున్న వైనం.
- ★ బాధితుడు అనిల్ కుమార్ వారధి సెక్రటరీకి వినతి.



**హుజురాబాద్ జూలై 17 (తెలంగాణ పత్రిక) :**ఇల్లందకుంట మండల పరిధిలో మే నెలలో గడ్డివానిపల్లిలో జరిగిన హత్యాయత్నం కేసులో నిందితుడిగా ఉన్న గడ్డి కొమరయ్య టేకుర్తి మోడల్ స్కూల్ లో నైట్ వాచ్మెన్ గా అవుట్ సోర్సింగ్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్నాడు. గడ్డివానిపల్లికి చెందిన ఇలవేణి అనిల్ కుమార్ అతని భార్య పైన గొడ్డలితో నరికాడు ఇట్టి కేసు విషయంపై 15 రోజులు జైలు శిక్ష అనుభవించి బెయిల్ పై బయటకు వచ్చాడు. కేసు కోర్టు పరిధిలో ఉండగా మళ్లీ నైట్ వాచ్ మెన్ గా టేకుర్తి మోడల్ స్కూల్లో చేయడంతో బాధితుడు అనిల్ కుమార్ గురువారం జిల్లా వారధి సొసైటీ సెక్రటరీ ఆంజనేయులు కీ కొమురయ్యను నైట్ వాచ్మెన్ గా విధుల నుండి తొలగించాలని వినతి పత్రం సమర్పించారు. దీంతో వారధి సెక్రటరీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దగ్గరినుండి రిపోర్టు తెప్పించుకొని విధుల నుండి తొలగిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## ఎమ్మార్వో ప్రభులు కురుస్తున్న వర్షానికి ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని



**తెలంగాణ పత్రిక జూలై 17 న్యాల్కల్ మండల :** కేంద్రంలో ఎమ్మార్వో ప్రభులు గురువారం మధ్యాహ్నం ఒక ప్రకటన తెలిపారు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో కురుస్తున్న వర్షానికి ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని అన్నారు వర్షం పడుతున్న సమయంలో కరెంటు తీగల వద్ద చెరువుల గుంటల వద్దకు వెళ్ళకూడదని సూచించారు

## ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఏకీగ్రీవంగా ఎన్నిక అధ్యక్షునిగా కోలా ఫకీరా నాయక్ నియామకం



**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 17 :**కోటగిరి మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా ఆల్ ఇండియా బంజారా సంఘ ట్రెజరీ రవి నాయక్ ఆధ్వర్యంలో కోటగిరి మండలంలోని 9 తండాల నాయక్ కారోబార్లు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కోలా పకీరా నాయక్ దేవుని గుట్ట తాండ, ప్రధాన కార్యదర్శిగా విస్లావత్ శంకర్ రాంపూర్ తాండ, క్యాషీర్ గా వడిత్య నారాయణ ఉపాధ్యక్షులుగా గుగులోత్ మోహన్ బానోత్ యశ్వంత్ మూడ్ పకీరా పిరాజీ సభ్యులుగా రవి రాందాస్ లను ఏకిగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవ సంఘానికి కృతజ్ఞతలు తెలుపుతూ మండలంలోని తాండల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారం ఉంటాయన్నారు. మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు నాయక్ కారోబార్లకు తాండ వాసులకు కోటగిరి మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు తాండాల యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలలో ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 17 తెలంగాణ పత్రిక :** రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం పిల్లోనిగూడ నుండి మక్తగూడ . గూడూరు. మల్లాపూర్. నానాజి పూర్ . అనుసంధానం చేసే రోడ్డును 8 కోట్ల 9 లక్షలు నిధులతో రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు షాద్నగర్ శాసనసభ్యుడు శంకర్, మాజీ జెడ్పిటిసి నీరాటి తన్వి రాజ్, మండల పార్టీ సీనియర్ నాయకులు కే చంద్రారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మోహన్ నాయక్,బ్యాంకు చైర్మన్లు శ్రావణ్ కుమార్ గౌడ్ . దవణాకర్ గౌడ్ . నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్. శ్రీకాంత్ గౌడ్. గ్రామ సర్పంచ్ కర్రే బుచ్చమ్మ, ఎంపీటీసీలు సరిత రవీందర్ . సుష్మ రుద్రా శంకర్ గుడాల కృష్ణ గౌడ్ . హెూమ్లా నాయక్ . కోటేశ్వర్ గౌడ్. కే నరసింహ.జుర్కి రమేష్ పటేల్.పి సుధాకర్. శ్రీధర్ గౌడ్ . కే మహేష్. బి వెంకటేష్ రఘు.రమేష్.శకర్.శీనూ.అజయ్య. కిష్టయ్య.గొపాల్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన సేవలు అందించాలి కలెక్టర్ పి ప్రావీణ్య రెడ్డి







**తెలంగాణ పత్రిక జూలై 17 మునిపల్లి :**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు సూచించారు గురువారం మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలో ని రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రతి ఒక్క రోగికి మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఆసుపత్రిలో వ్యాక్సినేషన్ను, జ్వరం సర్వేను పరిశీలించి ,మెడికల్ స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారుఅనంతరం మునిపల్లి తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు . ఈ సందర్భంగా మండలంలో భూభారతి ప్రోగ్రెస్ ,కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల ప్రోగ్రెస్ పై మునిపల్లి తాసిల్దార్, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ... భూభారతి రెవెన్యూ సదస్సులో తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి క్షేత్ర స్థాయిలో విచారణ చేసి, ధ్రువీకరణ పూర్తి చేసి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం ఆవరణలలో మొక్కలు నాటారు. హరితహారం లక్ష్యాన్ని చేరుకోవాలని నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారుఈ కార్యక్రమంలో తాసిల్దార్ సంబంధితశాఖల రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి సర్పంచ్ రమేష్ అధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## డ్రైవ్ క్లీనింగ్ శానిటేషన్ లో భాగంగా విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్





**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 17 :**జగిత్యాల అర్బన్ లో ఎల్ ఎల్ గార్డెన్ వెనకాల 27 వ వార్డు నాలా సమస్యల గురించి పరిశీలించారు. ఇల్లీగల్ అక్రమ కట్టడాలు ఉన్నట్లయితే కోర్టు ద్వారా నోటీసులు జారీ చేయాలని నీటిపారుదల శాఖకు, రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు.ధరూర్ క్యాంప్ రామాలయం దగ్గర మేజర్ జంక్షన్ నాలా లు ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయాలి. ధరూర్ కెనాల్ దగ్గర రోడ్ ప్రమోషన్ అయిన దానిని పరిశీలించాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు.చింతకుంట చెరువు వాటర్ బయటకు వెళ్ళుట కొరకు నాలా లు,రాజు చౌరస్తా కూడలిలో డ్రైనేజీ లలో చెట్లు ముళ్ళ పొదలు,వేస్టేజ్ ఎప్పటికప్పుడు క్లీనింగ్ గా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు.జగిత్యాల మునిసిపాలిటీలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద నగరంలో వ్యర్థ నివారణ, డ్రెయిన్‌లు,వాగులు, ప్రభుత్వ భూముల శుభ్రపరిచే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రామాలయం పక్కన ఉన్న ప్రభుత్వ భూములు పెద్ద నాలా, ఎస్ఆర్ఎస్పి కాలువ వద్ద,శంకులపల్లి,సోడా సెంటర్ ప్రాంతాల్లో ప్రధానంగా డ్రెయిన్‌లు, వాగులు, కలుషిత ప్రాంతాలను శుభ్రపరచడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లాకలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమాలను డ్రైవ్ మోడ్‌లో తీసుకోవాలని,మునిసిపల్, నీటిపారుదల,రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం కావాలని ఆదేశించారు.ప్రైవేట్ భూముల యజమానులు తమ భూముల్లోని ముల్లచెట్ల పొదలు తొలగించకపోతే, జరిమానాలు విధించి,ఆ మొత్తం డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ పనుల్లో అధికారులు అత్యంత చురుకుగా పాల్గొనాలని,ప్రజలకు కనిపించేలా పర్యావరణ పరిశుభ్రత కనిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల్ రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన, నీటిపారుదల శాఖ అధికారి ఖాన్ జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిరంతర సాధన విద్యార్థులకు భవిష్యత్

- ★ అంతర్జాతీయ న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ
- ★ సీనియర్ న్యాయవాదులు కృష్ణార్జున్ సోమరాజు





**చర్ల, జూలై 17 (తెలంగాణ పత్రిక) :** అంతర్జాతీయ న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా చర్ల మండల న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో గురువారం వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం విద్యార్థులకు న్యాయవాది పరిటాల సంతోష్ అరటిపండ్లు, యాపిల్, బత్తాయి పండ్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే సాధించే లక్ష్యాలకు ఎంచుకొని వారికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించుకోవాలని సీనియర్ న్యాయవాదులు కొర్సా కృష్ణార్జున్ రావు, పర్శిక సోమరాజు అన్నారు. ఆదివాసీ విద్యార్థుల అభ్యున్నతి కొరకు చర్లలో విద్యార్థి నిలయం ఏర్పాటు చేయడం ఆదివాసీ సమాజానికి గర్వకారణమన్నారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసారు. సంస్థ అందిస్తున్న అవకాశాలను సద్వినియోగపరుచుకొని, సమయం వృదా చేసుకోకుండా ఉన్నత స్తితికి చేరుకోవాలని తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిదిగా హాజరైన గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ వనవాసీ సంస్థలతో పాటు దాతలు అందచేస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకొని భవిష్యత్ ను తీర్చిదిద్దుకోవాలని పేర్కొన్నారు. వనవాసీ విద్యార్థుల బాగోగులను చూసుకునేందుకు ఆదివాసీ ఉద్యోగులు ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పపరిటాల సంతోష్, జి లక్ష్మణ్ కుమార్, ఇర్ప ప్రకాష్, జి ఎస్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వర ప్రసాద్, పాలెం నాగరాజు, వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, వనవాసీ నిలయ ఉపాధ్యాయులు జవ్వాది మురళీకృష్ణ, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## తప్పుడు వ్యక్తుల మాటల విని అధికారుల బదిలీ కి సిఫారసు చేయడం మంత్రి సీతక్కకు తగదు

- ★ తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి




**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని ప్రజా శ్రేయస్సు కోరి తమ విధులను చిత్త శుద్ధితో కొనసాగిస్తున్న అధికారుల పై, కొందరు అధికార పార్టీ కి సంబంధించిన గిర్జనేతర స్వార్ధపరులు, తమ తప్పుడు విధానాలను అనుసరించడం కోసం అడ్డుతొలగించుకోవడమే లక్షంగా, మంత్రి సీతక్క కు తప్పుడు సమాచారం ఇచ్చి, అధికారుల బదిలీకి కంకణం కట్టుకొని ఏజెన్సీ ప్రాంత ప్రజల హక్కులను కాలరాసే దిశగా తమ కార్యకలాపాలకు దిగుతున్నారని, ఈ కుట్రలను ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తీవ్రంగా ఖండిస్తుందని, మంత్రి సీతక్క వారి మాయ మాటలు నమ్మి ఏజెన్సీ ప్రాంత ప్రజల కు దూరంకావడం మంచిది కాదని, ప్రజాపాలన లో ప్రజలు కోరుకుంటున్న అధికార యంత్రాంగం ను బదిలీ చేసే ఆలోచనను విరమించుకొని, దోపిడీ గిర్జనేతరుల కుయుక్తులను పసిగట్టి వారు చేస్తున్న దోపిడీ విధానం ను గుర్తించి, వారికి సరైన బుద్ధి చెప్పి ప్రజలకు మంచి జరిగే విధంగా చూడాలని, ములుగు నియోజిక వర్గం ఆదివాసీలదనే విషయం ను వారికి అవగతం చేసే దిశగా చూడాలని, తుడుందెబ్బ చూసిస్తుందని ఇకనైనా వారికి బుద్ధి చెప్పకుంటే, స్వార్ధ అధికార పార్టీ గిర్జనేతర రాజకీయ నాయకుల కుట్రల ను తిప్పికొడుతామని, అదే విధంగా తుడుందెబ్బ నిస్వార్ధ అధికారుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని, నిబద్ధత కల్గిన అధికారులు ఉండటం వల్ల ఏజెన్సీ లో తమ ఆటలు సాగడం లేదని, ఎలాంటి అధికారాలు షెడ్యూల్ ఏరియాలో వర్తించని గిర్జనేతరులు భూర్జవ రాజకీయ పార్టీల పదవులు అడ్డుపెట్టుకొని, ఆదివాసీలపై పెత్తనం చేస్తే చూస్తూ ఊరుకోమని, తక్షణమే ఈ విధానాలను మానుకొని, ఏజెన్సీ చట్టాలకు లోబడి ఉండకుంటే ఏజెన్సీ నుండి వెళ్లి పోవాలని, ఈ ప్రాంత ప్రజల శ్రేయసు కోరి పనిచేసే అధికారుల బదిలీ కోసం, మంత్రి సీతక్కకు తప్పుడు సమాచారం ఇచ్చి ఇలాంటి దుచర్యలకు పూనుకోవడం మానుకోవాలని తుడుందెబ్బ హెచ్చరిక చేస్తుందని, తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి తెలిపారు.

## బావితరాల భవిష్యత్ కు కాలుష్యరహిత సమాజాన్ని నిర్మిద్దాం

- ★ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 17:** సారంగాపూర్ అర్బన్ పార్కులో అటవీశాఖ అధికారులు నిర్వహించిన 76వ వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పర్యావరణం అంటేనే భూమి, నీరు, గాలి, చెట్లు, జీవజంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్న ప్రకృతి అని అన్నారు.మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత అవశ్యకం అని అటువంటి పర్యావరణం మొత్తం నేడు కాలుష్యం అవుతుందని అన్నారు.హిందూ సంస్కృతి ప్రకారం సౌర శక్తిని సూర్యదేవునిగా, జలాన్ని గంగాదేవిగా కొలుస్తూ చెట్లను కూడా పూజించే సంస్కృతి మన భారతదేశంలోనే ఉందని ఔషాద గుణం ఉన్న చెట్లు అరటి, రావి, తులసి, మర్రి, మామిడి, వేప వంటి చెట్లు పెరట్లో పెట్టుకొని పూజించేవాళ్ళం అని కానీ నేడు వాటిని పూజించడానికి గుడికి వెళ్ళసిన పరిస్థితి ఉందని అన్నారు.కాలుష్య నివారణకు, పర్యావరణ పరిరక్షణకు ఆర్ఎస్ఎస్ వంటి సంస్థలు పెరుగుతున్న జనాభా, తరుగుతున్నా ఉత్పాదకత మానవ జాతి మనుగడకే ప్రమాదం అని దీని ప్రభావం పర్యావరణం పై పడుతుందని 2018 సంవత్సరం ఆగస్టు 15 నుండి 22 వరకు దేశ రాజధాని ఢిల్లీలో 10 లక్షలకు పైగ నీడనిచ్చే, ఔషాద మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు కూడా అమ్మ పేరు మీద మొక్క నాటలని పిలుపునివ్వడం జరిగిందని,పట్టణాలలో నానాటికి కాలుష్యం పెరిగిపోతుందని భవిష్యత్ తరాల మన పిల్లలు బాగుండాలన్నా కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలన్న మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అనేది చాలా ముఖ్యం అని పేర్కొన్నారు.అడవులను కాపాడుకోవలిసిన బాధ్యత, చెట్లను పెంచే బాధ్యత ప్రతి పౌరుడు తీసుకున్న రోజే మనం ఈ కాలుష్యన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడుకోగాలుగుతామని బావి తరాలకు కాలుష్యం రహిత సమాజాన్ని అందించగలుగుతాం అన్నారు.ఈ 76వ వన మహోత్సవం సందర్భంగా అందరం ఒక ప్రతిజ్ఞ తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని వాటి సంరక్షనను ఒక ఉద్యమంల చేపట్టి పర్యావరణాన్ని కాపాడలని పిలుపునిచ్చారు,ధర్మో రక్షతి రక్షిత: అన్నట్లు వృక్షో రక్షతి రక్షిత : అంటే వృక్షన్ని మనము కాపాడితే వృక్షాలు మనల్ని కాపాడుతాయని తెలియజేసారు.అనంతరం పాఠశాల విద్యార్థులు, అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుధాకర్ డి ఎఫ్ ఓ , సంజయ్ ఎఫ్ ఆర్ ఓ ,రవిమోహన్ ఎఫ్ ఆర్ ఓ, రాధికా ఎఫ్ ఆర్ ఓ , గ్రీన్ జనార్దన్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, పుట్ట వీరేందర్, ఆనంద్, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: మంత్రి దామోదర్ రాజనర్సింహా





**తెలంగాణ పత్రిక జూలై 17 :**అందోల్ నియోజకవర్గంలో పంటలకు సాగు కోసం సింగూరు ఎడమ కాలువ ద్వారా మీరు విడుదల.పుల్కల్ లొని కె జి బి ,జూనియర్ కాలేజ్, రెసిడెన్షియల్ పాఠశాలలను తనిఖీ చేసిన మంత్రి రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు గురువారం సింగూర్ ప్రాజెక్ట్ ఎడమ కాలువ ద్వారా అందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ ,చౌటకూర్, ఆందోల్ మండలాలలో ఖరీఫ్ పంటల సాగు కోసం 100 క్యూసెక్కుల నీటిని గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆశించిన స్థాయిలో వర్షాలు లేకున్నప్పటికీ సింగూర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా నియోజకవర్గంలోని ఆయకట్టుకు సాగునీరు అందించడం కోసం ప్రభుత్వం మొదటి విడతలో 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు ఈ నీటితో ఆయకట్టు పరిధిలోని చెరువుల కుంటలు నింపడంతో పాటు పంటలు సాగు రైతులకు ప్రారంభించినట్లు తెలిపారు . సింగూరు నుండి ఆకట్టుకు నిరు విడుదల కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రేషన్ షాపులు, మీసేవా కేంద్రాలను తనిఖీ చేయండి

★ అధికారులను ఆదేశించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి






**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 17:** జిల్లాలోని అన్ని రేషన్ షాపులు, మీ-సేవా కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ గురువారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా వివిధ అంశాలపై తహసిల్దార్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో లోటుపాట్లకు తావులేకుండా ఉండేందుకు గాను క్షేత్రస్థాయిలో చౌక ధరల దుకాణాలను సందర్శించి, వాటి పనితీరును పరిశీలించాలని సూచించారు. అన్ని రేషన్ షాపులలో పక్కాగా నిబంధనలు అమలయ్యేలా, సక్రమంగా నిర్వహణ జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా మీ-సేవా కేంద్రాలలో దరఖాస్తుదారుల నుండి నిర్ణీత రుసుము మాత్రమే వసూలు చేయాల్సి ఉంటుందని, అధిక డబ్బులు వసూలు చేసే కేంద్రాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారుల నుండి ఎక్కువ డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటూ ఎక్కడ కూడా ఫిర్యాదులు రాకూడదని అన్నారు. కాగా, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు. క్షేత్రస్థాయి విచారణ నిర్వహిస్తూ, పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తులను పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 14వ తేదీ లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని సూచించారు. భూభారతి దరఖాస్తుల పురోగతిని అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఆర్డీఓలు ప్రతిరోజూ పర్యవేక్షిస్తారని, తాను కూడా క్రమం తప్పకుండా సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. భూభారతి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినందున, దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు, కొత్త సభ్యుల పేర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను వెంటదివెంట పరిశీలన జరపాలన్నారు. అనర్హులకు రేషన్ కార్డులు మంజూరు కాకుండా పక్కాగా వెరిఫికేషన్ చేయాలని సూచించారు. రేషన్ కార్డుల జాబితాలో ఎవరైనా అనర్హులు ఉన్నట్లు గుర్తిస్తే, వారి కార్డులను రద్దు చేయాలని అన్నారు. అయితే అర్హులైన ఏ ఒక్కరి కార్డు కూడా రద్దు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తహసిల్దార్లు స్వయంగా పరిశీలన జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు చేసుకుంటున్న లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా జరిగేలా చొరవ చూపాలన్నారు. ఎక్కడ కూడా ఇందిరమ్మ ఇళ్ళకు సేకరించే ఇసుకకు డబ్బులు వసూలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. అదే సమయంలో ఇందిరమ్మ ఇళ్ళ పేరిట ఇసుక పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులపై ఇసుక చార్జీల రూపంలో అదనపు భారం పడకుండా చూడాలన్నారు. ఆయా ప్రాంతాలలో ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన రెండు పడక గదుల ఇళ్ళను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన వారికి కేటాయించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, హౌసింగ్ శాఖ అధికారి నివర్తి, అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సమన్వయంతో సమస్యల పరిష్కారమే లక్ష్యం

★ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్






**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జూలై 17 తెలంగాణ పత్రిక :** జిల్లా అభివృద్ధిలో కీలక అంశాలపై శాఖల మధ్య సమ న్వయం అవసరమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాదకద్రవ్యాల నిర్మూలన, బాల్యవివాహాల నివారణ, నకిలీ విత్తనాల అమ్మకాలు, స్కానింగ్ కేంద్రాల తనిఖీలు, రోడ్డు భద్రత తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, విత్తన దుకాణాల్లో నిరంతరం తనిఖీలు జరపాలని, రైతులకు నష్టం జరగకుండా తక్షణ స్పందనతో వ్యవహరించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా ఇప్పటివరకు 32 బాల కార్మికులు గుర్తించగా, 19 కేసులు నమోదయ్యాయని చెప్పారు. చిన్నారులను ప్రభుత్వ వసతిగృహాల్లో చేర్చాలని, యజమానులపై కేసులు నమోదు చేసి వ్యాపార లైసెన్సులు రద్దు చేయాలన్నారు. బాల్యవివాహాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ఏడాది 12 బాల్యవివాహాలు అడ్డుకున్నామని తెలిపారు. పాఠశాలల్లోని 72,876 విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్యవివాహాలపై అవగాహన కల్పించామని చెప్పారు. పీసీ-పీఎన్‌డీటీ చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే కేంద్రాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్ఎంపీల చట్టవిరుద్ధ కార్యకలాపాలపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నిబంధనలకు విరుద్ధంగా చికిత్సలు చేసేవారిపై కేసులు నమోదు చేయాలనీ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ చట్టం అమలులో ఇప్పటివరకు 51 కేసులు నమోదవగా, 39 కేసులకు పరిహారం చెల్లించామని, 12 కేసులు వివిధ దశల్లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. మాదక ద్రవ్యాల రహిత నిర్మల్ జిల్లా లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఇప్పటివరకు 73 కేసులు నమోదు కాగా, 145 మంది అరెస్టయ్యారని, 525 కేజీల 305 గ్రాముల గంజా సీజ్ చేశామని వెల్లడించారు. స్కూల్, కాలేజీల సమీపంలోని 400 మీటర్ల పరిధిలో గుట్కా, సిగరెట్లు విక్రయించడాన్ని నిషేధించనున్నట్లు తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని, రోడ్ సేఫ్టీ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత శాఖలను కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా నిరోధించేందుకు ఎన్ ఎచ్ ఏ ఐ, ఆర్ అండ్ బి శాఖల ద్వారా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా కడ్తాల్, సోన్ గ్రామస్తులు, ఇతర గ్రామాల పరిధిలోని నేషనల్ హైవే రూట్లపై ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే వేగ నియంత్రణ సూచికలు, హెచ్చరిక బోర్డులు, స్లో డౌన్ జోన్‌లను ఏర్పాటు చేయాలని, ప్రమాదకర ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు కూడా రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో బిక్షాటన నిర్మూలన, ట్రాఫిక్ సమస్యలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, బాల్యవివాహాల నియంత్రణలో సంక్షేమ, పోలీసు శాఖల మధ్య సమన్వయం కొనసాగుతుందన్నారు.
చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నియంత్రణకు తనిఖీలను తీవ్రతరం చేశామని, ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని వెల్లడిం చారు ఈ సమావేశంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాధిక, అదనపు క లె క్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అడిషనల్ ఎస్పీ ఉ ే ఎం ద్ర రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలుగా మహిళలు ఎదగాలి

★ మహిళల ఆర్థిక అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యం
★ మహిళల పేరు మీదే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జారీ
★ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
★ ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస








**వేములవాడ, జూలై,17, తెలంగాణ పత్రిక :**మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, మహిళలు ఆర్థిక అభివృద్ధి తోనే దేశ ప్రగతి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం వేములవాడ పట్టణంలో డిఆర్డిఏ, షేర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.మహిళల సమైక్య సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంక్ లింకేజి, ఇటీవల మరణించిన మహిళా సంఘ సభ్యుల ప్రమాద బీమా చెక్కులను వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు.ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని తెలిపారు.అందులో భాగంగా రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారని అన్నారు.అనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లిలకు పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు.గతంలో వైఎస్ పావల వడ్డీకే రుణాలు మంజూరు చేశారని, ఐకేపీ కేంద్రాలను ప్రారంభం చేసి మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సాహం అందించాలని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు 20వేల పైచిలుక కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం మహిళా సంఘంలను ఏ మాత్రం పట్టించుకోలేదని చివరికి మూడు సంవత్సరాల వడ్డీని ఎగ్గొట్టినట్లు తెలిపారు..మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు.గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని అన్నారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల జమ చేశామని అన్నారు. రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల జమ చేశామని, రైతు బీమా కు 3 వేల కోట్ల అందించామని అన్నారు.వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఐకెపి నుండి గత సీజన్ లో 63 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 177 కోట్ల విలువగల 763877 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు కే చేయడం జరిగిందని తద్వారా జిల్లా మహిళా సమైక్య సంఘాలకు 17 లక్షల,48 గ్రామ ఐక్య సంఘాలకు 1 కోటి 55 లక్షల కమీషన్ రావడం జరిగిందని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు వారు ఆర్థికంగా ఎదగాలని మైక్రో ఎంటర్ప్రైజేషన్, మహిళా శక్తి స్టిచ్చింగ్ సెంటర్స్, ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్లో, సోలార్ పవర్ ప్లాంట్, డైరీ యూనిట్స్ వంటి వాటిని ఏర్పాటు చేయడం కోసం బ్యాంకు లింకేజీ వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.
వేములవాడ నియోజకవర్గం పరిధిలోని కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో అయ్యప్ప, శ్రీ ఆదర్శ గ్రామ సంఘాలకు సంబంధించి నాలుగు ఎకరాల భూమిలో నాలుగు కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు..36 లక్షలతో మహిళా సమైక్య సంఘానికి ఆర్టిసి బస్సు కొనుగోలు చేసి అందజేయడం జరిగిందని తెలిపారు. 2024 25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ ద్వారా 20084 కోట్లు, 2025-26 సంవత్సరానికి 58 కోట్లు బ్యాంకు లింకేజీ అందజేయడం జరిగిందని తెలిపారు...4350 సంఘాలకు 5 కోట్ల 72 లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.మహిళా సంఘాల సభ్యురాళ్లకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన లోన్ బీమా, ప్రమాద బీమా స్కీం వలన ఎంతో మందికి ప్రయోజనం చేకూరుతుందని తెలి పారు.. ప్రమాదవశాత్తు ఎవరైనా సంఘ సభ్య ్యలు చనిపోతే వర్ తీసుకున్న రుణం మాఫీ తో పాటు పదిలక్షల వరకు ఇన్సూరెన్స్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు.లోన్ బీమా,ప్రమాద బీమా వంటి పథకాలను గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించ లేదని అన్నారు.ఇప్పటివరకు వేములవాడ నియోజకవర్గంలో 37 మందికి 40.43 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు.. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఆశీర్వాదాలు అందజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ శేషాద్రి, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలకల తిరుపతి, కచకా యల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు,అన్ని మండల ఏపీఎం లు, మహిళా సమైక్య సంఘ అధ్యక్షురాలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలకు గృహ లక్ష్మీ పథకం వెంటనే అమలు చేయాలి సిపిఐ




**సదాశివపేట, జులై 17, (తెలంగాణ పత్రిక ) :** సదాశివపేట రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి 18 నెలలు పూర్తి అవుతున్న తరుణంలో ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు పథకాలు ఒకటైన మహాలక్ష్మి పథకం నేటికీ ఆచరణకు నోచుకోలేదని తక్షణమే అమలు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి అనుసూజ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అప్పుడు ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన అనేక హామీలకు ఆకర్షితులైన మహిళలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అండగా అండగా నిలిచాలన్నారు 18 నెలలు గడుస్తున్నా ఈ పథకం అమలుకు రాకపోవడం చాలా బాధాకరం సీఎం రేవంత్ రెడ్డి మహిళాకు ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలన్నారు మహిళలపై తమ చిత్తుద్ధిని నిరూపించుకోలన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బుజ్జమ్మ లడ్డు లక్ష్మి శివ లీల తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మణ చందా జిల్లా సెకండరీ పాఠశాలలో 30 సంవత్సరాల అనుభవం గల సర్పంచ్ తో మధ్యాహ్న భోజనకి హాజరు మీడియా మిత్రులతో



**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జులై 17 తెలంగాణ పత్రిక :** లక్ష్మణ్ చందా మండలంలో మాజీ సర్పంచ్ అట్ల రాంరెడ్డి, తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి సాయన్న కలిసి లక్ష్మణ చందా మండల కేంద్రంలో ఉన్నటువంటి హాస్టల్ వసతి గృహాలను పరిశీలించి, పిల్లల సదుపాయాలు తెలుసుకొని, తర్వాత వెంటనే పక్కనే ఉన్న జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ( జడ్పీహెచ్ఎస్ ) సందర్శించి అక్కడ కూడా విద్యార్థుల సదుపాయాలు, ఉపాధ్యాయుల సదుపాయాలు సరిగా ఉన్నాయో లేవో తెలుసుకొని అక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయులతో ఆయన అనుభవాన్ని, ఆయన అభివృద్ధిని 31 సంవత్సరాల రాజకీయ అనుభవాన్ని అభివృద్ధిని వ్యక్తపరుస్తూ మధ్యాహ్న భోజనం ఎలా ఉందో ఉపాధ్యాయులతో కలిసి తిని అనంతరం ఉపాధ్యాయులకు ఉన్నటువంటి సమస్యలను తీసుకొని వారికి కావలసినటువంటి వెసులుబాటులను అందజేయడానికి ఉన్నతాధికారులకు, సంబంధిత అధికారులకు తనవంతుగా బాధ్యత వహిస్తారని జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులకు వెల్లడించారు. గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల, సెకండరీ పాఠశాల, అంగన్వాడి కేంద్రాల, ఆరోగ్య కేంద్రాల అనగా విద్య వైద్యం వేవాదయ విషయాలను చర్చించి ఉపాధ్యాయులతో ఆయన భావన వ్యక్తపరచుకున్నారు.

## ఇందూరు పోచమ్మ తల్లికి భక్తుల పూజలు





**జన్నారం భోజనపు సురేందర్ జూలై 17 (తెలంగాణ పత్రిక) :** మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామ శివారులో ఉన్న ఇందూరు పోచమ్మ తల్లికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం మండలంలోని పలు గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు. నైవేద్యం సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని,పంటలు సమృద్ధిగా పండాలని,పశువులకు ఎలాంటి రోగాలు రావద్దని మొక్కుకున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు




**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 17 :**జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ప్రతిష్టాత్మకంగా సురక్షిత ప్రయాణం కార్యక్రమ చేపట్టారు.అందులో బాగంగా జగిత్యాల పట్టణంలోని నటరాజ్ థియేటర్ రోడ్డు నుడి వాహనాలు నేషనల్ హైవే ని కలిసే వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నందున జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పెరుక కరుణాకర్ ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ ఆధ్వర్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు.ఈ చర్య వల్ల అధిక వేగంతో వస్తున్న వాహనాలు నియంత్రణలోకి వచ్చి ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడ్డారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు కూడా భాగస్వాములై ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నివారిచడంలో కృషి చేయాలని టౌన్ సిఐ కరుణాకర్ సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి పోలీసులు తీసుకున్న చొరవను స్థానిక ప్రజలు అభినందించారు.

## రక్త దానం చేసి ఆదుకున్న యువకుడు



**మల్యాల 17 జులై తెలంగాణ పత్రిక :**మండలానికి చెందిన ఎండి సన అనే మహిళ రక్తహీనతతో బాధపడుతూ జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరింది. ఆమెకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమైందని వైద్యులు తెలిపారు. దీంతో కుటుంబసభ్యులు మల్యాల మండల చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు దూడం రామాంజనేయులను సంప్రదించగా, రామాంజనేయులు వెంటనే ముత్యంపేట గ్రామానికి చెందిన యువకుడు బాలే శ్రీకాంత్‌కు ఫోన్ చేసి రక్తదానానికి అభ్యర్థించారు. మానవతా దృక్పథంతో స్పందించిన శ్రీకాంత్, తక్షణమే జగిత్యాలకు చేరుకుని రక్తదానం చేసి మహిళ ప్రాణాలను కాపాడాడు. యువకుడి స్పందనను పలువురు అభినందిస్తున్నారు.

## పోతిరెడ్డిపల్లి గ్రామ అభివృద్ధికై కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ నేత ఉడుత కుమార్



**వీణవంక ప్రతినిధి, జులై 17( తెలంగాణ పత్రిక) :**వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ మండల సీనియర్ నేత ఉడుత కుమార్ తమ గ్రామ నేతలతో కలిసి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సమక్షంలో గురువారం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను ఎ ౕ ాు జు ంా బ ా ద్ పట్టణములో సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఆయన ను మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం ఆయన ను పలు గ్రామాభివృద్ధి పనులకోసం నిధులు మంజూరు చేయాలని కోరగా, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు ఉడుత కుమార్ తెలిపారు.ఆయన వెంట బూత్ అధ్యక్షుడు దాసారపు ఓదెలు,నేతలు కారుపాకల శ్రీకాంత్ తో పాటు తదితరులు ఉన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# ఎరువుల దుకాణాల్లో తనిఖీ







**బీర్పూర్ (తెలంగాణ దినపత్రిక) జూలై 17 :** మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయశాఖ అధికారి భాస్కర్ తనిఖీ నిర్వహించారు. తొలుత ఆయన పీఏసీఎస్ కార్యాలయంలోని ఎరువుల స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్కులను పరిశీలించారు. రైతులకు ఎరువులు ఈ పాస్ మిషన్ ద్వారా అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఆధార్ కార్డు ఆధారంగా ఎరువులను విక్రయించాలని సూచించారు. అనంతరం మండల పరిధిలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాల్లోని నిల్వల రిజిస్టర్లను పరిశీలించారు. డీలర్లు ఎరువులు, పురుగుమందులు, విత్తనాల స్టాక్ బోర్డులను రైతులకు కనబడే విధంగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకు అందుబాటులో ఎరువులతో పాటు పురుగుమందులు ఉంచాలన్నారు. . ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రదీప్ రెడ్డి , ఏ.ఈ.ఓ పాల్గొన్నారు.

# గంభీరావుపేట పాఠశాలలో ఘనంగా జరిగిన ఫైనాన్సియల్ ఎంటర్ ప్రైజ్ వర్క్ షాప్



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 17 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం రోజున అమెరికన్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈవై స్కిల్ బ్రిడ్జ్ ప్రాజెక్ట్ లో భాగంగా ఒక్కరోజు ఫైనాన్సియల్ ఎంటర్ ప్రైజ్ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ వర్క్ షాప్ లో విద్యార్థులు బ్యాంకింగ్ వ్యవస్థ , వ్యాపార రంగం, ఆర్థిక లావాదేవీలు, ఇన్సూరెన్స్, ఎటిఎం సర్వీసుల సేవలు, నగదు రహిత లావాదేవీలు తదితర అంశాలపైనా స్టాల్స్ ఏర్పాటు చేసి సంపూర్ణ అవగాహన కల్పించడం జరిగింది. ఈ వర్క్ షాపులో విద్యార్థులు స్వయంగ పాల్గొని వివిధ రకాల వ్యాపార లావాదేవీలను నిర్వహించడం జరిగింది. విద్యార్థులు రూపొందించిన వివిధ స్టాల్స్ ని ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ ప్రదానోపాధ్యాయురాలు కె పద్మాదేవి ఉపాధ్యాయులు,అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు సందర్శించి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల తోపాటు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాలు, ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు రాజుగురు హిరేమత్, దూరంగ్ బోసు మల్లిక్, మహేందర్ లంక, క్లస్టర్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి ఘన సన్మానం

- మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో



**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 17 :** ప్రభుత్వం ఏదైనా ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియచేస్తూ ప్రజల పక్షాన నిలబడి ప్రజ సమస్యలు పరిష్కారించడంలో సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని.ఎ మ్మార్పీఎస్. జిల్లా సహాయ కార్యదర్శి. పోచిరాం అన్నారు.కోటగిరి మండల కేంద్రంలో శ్రీవేద హైస్కూల్ లో మండల అధ్యక్షులు. శ్రీకాంత్ ఆధ్వర్యంలో బోధన్ నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కార్యవర్గానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శాలువా పులమలలతో ఘనంగా సన్మానిం చి.స్వీట్లు పంచిపెట్టారు.ఈసందర్భంగా పోచిరం మాట్లాడుతూ..... పోతాంగల్ మండలానికి చెందిన శ్రీనివాస్ బోధన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా.ఎన్నిక కావడం ఎంతో సంతోష కారమని అన్నారు. ప్రజల సమస్యలు ఎప్పటిక ప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రభుత్వనికి చేరవేయ డంలో కీలకపాత్ర పాత్రికేయులదే అని అన్నారు. ఈ కమిటీ నందు గౌరవ అధ్యక్షులు. రవికుమార్,ప్రధాన కార్యదర్శి. కృష్ణ, ఉపాధ్యక్షులు. లక్ష్మణ్,కో శాధికా రిగా.మొహమ్మద్ హైమద్ లకు నూతన కార్యవర్గానికి ఎమ్మార్పీఎస్ తరపున శుభాకాం క్షలు తెలియజేశారు.కార్యక్రమంలో వి. హెచ్.పి.ఎస్.మండల అధ్యక్షులు. గొల్లశ్రీని వాస్,ఎ మ్మార్పీ ఎస్ నాయకులు. శ్రీనివాస్, అబ్బయ్య,న వీన్,నితిన్,లాలయ్య,సాయి,తదితరులు పాల్గొన్నారు.

# గట్ల మల్యాల్లో వర్షాల కోసం జలాభిషేకాలు



**నంగునూరు, జులై 17 (తెలంగాణ పత్రిక):** వర్షాల కోసం కరుణించమని వానదేవుడిని వేడుకుంటూ, వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామంలోని దేవాలయాల్లో గురువారం జలాభిషేకాలు నిర్వహించారు. వర్షాలు లేక ఎండల తీవ్రత పెరిగి పొలాలు బీడు పడుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామ ప్రజలు అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

వానదేవుడు కరుణించి, సమృద్ధిగా వర్షాలు కురిపించాలని వేడుకుంటూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటలు ఎండిపోతున్నాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో దైవ కృప కోసం అందరం కలిసి ఈ పూజలు చేశాం. వాన దేవుడు తమ మొర ఆలకించి, మంచి వర్షాలు కురిపిస్తాడని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

# సేవా తరుణి ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి అరురి రవి (తొర్రూరు జులై 17) :** లయన్స్ క్లబ్ సేవా తరుణి ఆధ్వర్యంలో లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి-వెంకట్ రెడ్డి ల ఆర్థిక సహకారంతో గురువారం పట్టణంలో హమాలీలకు గొడు గులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ అవసరార్థులకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ సేవా తరుణి ఉద్దేశమన్నారు. హమాలీల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారు నిరంతరం పనిచేయడం ద్వారానే కుటుంబాలను పోషిస్తున్నారని, వారు వినియోగదారులు, వ్యాపారస్తులకు నిరంతరం ఉపయోగపడుతున్నారని, వర్షాకాలంలో తడిచి ఇబ్బందులు పడకుండా పనులు ఆగకుండా ఉండేందుకు హమాలీలకు గొడుగులు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంజి ప్రసాద్ రెడ్డి, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బహుజన నాయకుల సస్పెన్షన్ సిగ్గుచేటు: మాల మహానాడు, ఎమ్మార్పీఎస్ నేతల ఆగ్రహం





**తెలంగాణ పత్రిక ప్రతీనీది అరూరి రవి (తొర్రూరు జులై 17):** కాంగ్రెస్ పార్టీ నుండి దళిత బహుజన నేతలను అనైతికంగా సస్పెండ్ చేయడం సిగ్గుచేటు అని జాతీయ మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు గోడిశాల నవీన్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద యాకమల్లు లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం జాతీయ మాల మహానాడు జిల్లా యువజన నాయకుడు ఎనమాల రాకేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.తొర్రూరు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు మల్లేశం గౌడ్, చిట్టిమల్ల మహేష్, బాలు నాయక్ లను పార్టీ విధానాలను ప్రశ్నించినందుకు పార్టీ నుండి బహిష్కరించడం తీవ్రంగా ఖండించాల్సిన అంశమని పేర్కొన్నారు.వారు చెప్పారు "దళిత బహుజన హక్కుల కోసం నిబద్ధతతో పనిచేస్తున్న ఈ నేతలను తప్పుడు ఆదేశాలతో తొలగించడం అగ్రవర్ణ నిరంకుశత్వానికి నిదర్శనం. నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి తన ఒంటెద్దు ధోరణిని మార్చుకుని, సీనియర్ నాయకులను ఆదరించి, కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మహేష్ గారు మాల మహానాడు జిల్లా అధ్యక్షునిగా, అద్దంకి దయాకర్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాటుపడుతున్నారువీరిని మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం దురుద్దేశపూరితమని పేర్కొంటూ .వాస్తవ న్యాయం చూపాలంటే, ఇలాగే మాట్లాడిన అగ్రవర్ణ నేతలను కూడా సస్పెండ్ చేయాలి" అని డిమాండ్ చేశారు.ఝాన్సీ రెడ్డి తక్షణమే సస్పెన్షన్‌ను ఎత్తివేయకపోతే, మాల మహానాడు మరియు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దళిత బహుజనుల హక్కుల కోసం పెద్ద ఎత్తున పోరాటం ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు అనపర్తి నాగేష్, నాయకులు ఎనమాల అంజయ్య, మగ్గిరి వెంకటేశ్వర్లు, కోడిరెక్కల దినేష్, గందారి యశ్వంత్, ధర్మారపు వెంకన్న, ప్రశాంత్, గందారి రాంచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలు హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- ఇది విరామమే ఇక నుండి విజయమే
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్



**హుస్నాబాద్, జూలై 17 (తెలంగాణ పత్రిక) :** ఇది తాత్కాలిక విరామేనని, ఇక నుంచి విజయమేనని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హుస్నాబాద్ అసెంబ్లీ లోని అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటామని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ గారు ధీమా వ్యక్తం చేశారు..హుస్నాబాద్ లోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాయంలో లో హుస్నాబాద్ (రూరల్ ) బీఆర్ఎస్ కార్యకర్త ల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన సతీష్ కుమార్ బీఆర్ఎస్ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. బీఆర్ఎస్ హ యాంలో జరిగిన అభివృద్ధిని చూసి హైదరాబాద్‌వాసులు కాంగ్రెసోళ్ల మాయమా టలతొ ప్రజలు వారికి అధికారం కట్టబెట్టారని ఉచిత బస్సు ఫ్రీ, బంగారం ఫ్రీ అన్న హస్తం పార్టీ మాటలను నమ్మి మోసపోయారన్నారు. ఎవరితో మాట్లాడినా..ముఖ్యమంత్రిగా కేసీఆర్ లేని పాలనను ఊహించుకోలేకపోతున్నామని బాధపడుతున్నారని అన్నారు. నోటికి వచ్చిన హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని సతీష్ కుమార్ విమర్శించారు. రైతు డిక్లరేషన్..యూత్ డిక్లరేషన్..ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ డిక్లరేషన్ల పేరుతో మొత్తం 420 హామీలను ఇచ్చి. తంతే బూరలో పడ్డట్లు సీఎం కుర్చీలో కూర్చున్నారని ఎద్దేవా చేశారు, కోల్పోయింది అధికారమేనని, పోరాట పటిమ అలాగే ఉందన్నారు. రాబోవు రోజుల్లో ఉద్యమ స్ఫూర్తిని మరోసారి చాటాలని హుస్నాబాద్ నియోజకవర్గం లో త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అన్ని స్థానాల్లో గెలుపొందే విధంగా కృషి చేయాలని సతీష్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ హుస్నాబాద్ మండల భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా చేయాలి

- తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరకాయల తిరుపతి





**నంగునూరు, జులై 17 (తెలంగాణ పత్రిక):** ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి ఏకోపాధ్యాయ పాఠశాలలకు అదనపు ఉపాధ్యాయుని నియమించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరకాయల తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో గురువారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని వివిధ పాఠశాలల్లోని సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అదనపు ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో విద్యాశాఖ అధికారులు గోప్యతను పాటిండం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉపాధ్యాయులను కేవలం బోధనా పరమైన అంశాలకే పరిమితం చేయాలని కోరారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇతరత్రా పనుల నుండి ఉపాధ్యాయులను తప్పించాలని కోరారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జాతీయ వాద భావ ప్రేరిత ఉపాధ్యాయ సంఘం అని తెలిపారు. జాతీయ వాద ఉపాధ్యాయులందరూ తపస్ లో చేరాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు చేయి చేయి కలిపి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తక్షణమే డీఎలు చెల్లించి పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గడీల శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి కత్తుల రాంరెడ్డి, సిద్దిపేట డివిజన్ కార్యదర్శి అనుముల వీరేశం, తపస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు పయ్యావుల జైపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ముంద్రాతి రాములు, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, సతీశ్, చంద్రకాంత్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బాలవికాసం సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

- పరిసరాల పరిశుభ్రత పాటించాలి




**హుజురాబాద్ జూలై 17 (తెలంగాణ పత్రిక) :** ఆధునిక జీవనశైలి వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువగా జరుగుతున్నాయని ప్రజలు ఎంతో ప్రీతికరంగా తిని జంక్ ఫుడ్, నూనెలో తీసిన పదార్థాలు ఒకసారి వాడిన నూనెను పదేపదే వాడడం వల్ల ప్రాణాంతకమైన జీర్ణకోశ వ్యాధులు, క్యాన్సర్ గుండె జబ్బులు వస్తున్నాయని జమ్మికుంట శ్రీ కార్తికేయ ఆసుపత్రి వైద్యులు ముక్కా శరత్ బాబు ముక్కా మౌనికలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో శ్రీ కార్తికేయ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహారంతోనే వ్యవహారం అని ప్రజలు ఆ విషయంలో ఏది పడితే అది తినకుండా ఆచితూచి తినాలని వారు కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిరిసేడు గ్రామ యువ నాయకుడు జవ్వాజి కుమార్ మాట్లాడుతూ ఈరోజుల్లో వైద్యం చాలా ఖరీదుతో కూడుకున్న వ్యవహారంగా మారిందని రోగాలు వచ్చిన తర్వాత బాధపడే కంటే అవి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యగా సూచి శుభ్రత పాటించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ సాత్వికాహారం పట్ల మక్కువ చూపాలని మహిళలు చైతన్యవంతులైతేనే కుటుంబాలు బాగుపడతాయని తద్వారా ఆరోగ్యకరమైన సమాజం ఆవిర్భవిస్తుందని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస సంస్థ కోఆర్డినేటర్ స్వాతి, శ్రీ కార్తికేయ హాస్పిటల్ స్టాఫ్ ఐత రమేష్, రాము, అలేఖ్య, శృతి మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 22న చలో గన్ పార్క్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు వెంగళ పిలుపు




**సిరిసిల్ల టౌన్ జూలై 17 (తెలంగాణ పత్రిక) :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22వ తేదీన చలో గన్ పార్క్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు దీనిని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. సిరిసిల్లలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ 18 నెలలు గడుస్తున్న ఉద్యమకారుల సమస్యలపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్టు కనిపించడం లేదన్నారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం హామీలు ఇచ్చి గద్దె నెక్కారని తీరా ఉద్యమకారుల హక్కులను విస్మరించి వారిని మోసం చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులంతా తమ కుటుంబాలను పక్కనపెట్టి ఆర్థికంగా చితికిపోయారన్నారు. ఇప్పటికే చాలామంది చనిపోయారని ఆ కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు ప్రతి నెల 25 వేల పెన్షన్, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏనుగు మల్లారెడ్డి, ఉద్యమ కళాకారుల సంఘం నాయకులు ఎల్ల పోశెట్టి, ఫోరం నాయకులు కొండ శంకర్, కోక్కుల ఆంజ నేయు లు, గుజ్జె దత్తాద్రి , వేముల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# లింక్ రోడ్డుకు శంకుస్థాపన ఎమ్మెల్యేలు టి.ప్రకాష్‌గౌడ్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ప్రారంభం

- 8.09 కోట్లతో గ్రామాల కలయికకు బాట



**షాద్ నగర్, జూలై 17 (తెలంగాణ పత్రిక ప్రతినిధి) :** శంషాబాద్ మండలంలోని పిల్లోనిగూడ నుంచి మక్తగూడ, గూడూరు, మల్లాపూర్ మీదుగా నానాజిపూర్ వరకు అనుసంధానించే లింక్ రోడ్డుకు మంగళవారం శంకుస్థాపన జరిగింది. ఈ లింక్ రోడ్డును రూ.8 కోట్ల 9 లక్షలతో నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్, షాద్‌నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ పాల్గొని శంకుస్థాపన చేశారు."గ్రామాల అభివృద్ధే ధ్యేయం" ప్రకాష్‌గౌడ్ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ "ఇప్పటిదాకా పట్టణాలకే పరిమితమైన రవాణా సదుపాయాలు ఇక పల్లెలకూ విస్తరించనున్నాయి. ప్రతి పల్లెకు కనెక్టివిటీ ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ రోడ్డుతో విద్య, వైద్యం, వ్యాపార కార్యక్రమాలకు ఊతం లభిస్తుంది" అని పేర్కొన్నారు."ఓటుకు గౌరవంగా అభివృద్ధి అందిస్తాం" ఎమ్మెల్యే శంకర్ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ మాట్లాడుతూ "ప్రజల ఆశలు వృథా కావు. ఓటుతో మాకు ఇచ్చిన బాధ్యతను నెరవేర్చే విధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ఈ రహదారి పలు గ్రామాలను కలుపుతుందే కాక, రవాణా వేగవంతమవుతుంది. అధికారుల పర్యవేక్షణతో నాణ్యతతో పనులు జరుగుతాయి" అని తెలిపారు. ప్రజలు హర్షం వ్యక్తంఈ కార్యక్రమానికి హాజరైన గ్రామస్తులు మాట్లాడుతూ "ఇంతకాలం మట్టిరోడ్లపై తిప్పలు పడాల్సి వచ్చేది. ఇప్పుడు పక్కా రహదారి నిర్మాణంతో జీవనశైలి మారనుంది. పిల్లల చదువు, రైతుల వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభమవుతుంది" అని ఆనందం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యేలకు ఘన స్వాగతంగ్రామానికి చెందిన నాయకులు ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. "ఈ రహదారి వల్ల గ్రామాల్లో వాణిజ్య గతి పెరుగుతుంది" అని పేర్కొన్నా రు.కార్యక్రమంలో పాల్గొన్నవారు:మాజీ జెడ్పీటీసీ నీలాటి తన్వి రాజ్, మండల పార్టీ సీనియర్ నాయకుడు కే. చంద్రారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మోహన్ నాయక్, బ్యాంకు చైర్మన్లు శ్రావణ్ కుమార్, దవణాకర్ గౌడ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్, సర్పంచ్ కర్రే బుచ్చమ్మ, ఎంపీటీసీలు సరిత, రవీందర్, రుద్రా శంకర్ (సుష్మ వెంచర్ అధినేత), గుడాల కృష్ణ గౌడ్, హెూమ్లు నాయక్, కోటేశ్వర్, కే.నరసింహ, జుర్కి రమేష్ పటేల్, పి.సుధాకర్, శ్రీధర్ గౌడ్, కే. మహేష్, బి. వెంకటేష్, రఘు, రమేష్, శకర్, శీనూ, అజయ్య, కిష్టయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ భూముల కబ్జా పై రెవెన్యూ కన్నెర్ర

**అబ్దుల్లాపూర్ మెట్ జులై 17(తెలంగాణ పత్రిక):**-ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాల పై రెవెన్యూ శాఖ అధికారులు కన్నెర్ర చేశారు.ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి నిర్మించిన అక్రమ నిర్మాణాలని తొలగించారు.అబ్దుల్లాపూర్ మెట్ మండలం అబ్దుల్లాపూర్ గ్రామంలోని సర్వే నెం 283 లో ప్రభుత్వ భూమి లో అక్రమంగా కట్టిన నిర్మాణం,ఇనాంగూడలోని బైరన్ ఖాన్ చెరువు అలుగులో కట్టిన ప్రికాస్ట్ గోడలని కూల్చివేశారు. గురువారం ఉదయం తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నేతృత్వంలో కదిలిన రెవెన్యూ యంత్రాంగం ప్రభుత్వ భూములు అక్రమ నిర్మాణాల పై కొరడా జులిపించారు. ప్రభుత్వ స్థలాల్లో కబ్జాలు సహించం:అబ్దుల్లాపూర్ మెట్ తహశీల్దార్ సుదర్శన్ రెడ్డిప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలని చేస్తే సహించేది లేదు.ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణల పై ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందిస్తున్నాం.ప్రభుత్వ స్థలాల ఆక్రమణల పై చర్యలు కొనసాగుతూనే ఉంటాయి.ప్రభుత్వ



భూములు కబ్జా చేసిన వారు ఎవరైనా చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదు.ప్రభుత్వ స్థలాల్లో కూల్చివేతలు నిరంతర ప్రక్రియ అన్నారు.ఎప్పటికప్పుడు ప్రభుత్వ స్థలాల్లో వెలిసిన అక్రమ నిర్మాణాల పై నిజా నిజాలు నిర్ధారించి ఉన్నతాధికారులకు నివేదించి చర్యలు తీసుకుంటామన్నారు.వివాదాస్పద స్థలాల్లో



ప్రభుత్వ స్థలాల్లో ప్లాట్లు ఇల్లు కొనుగోలు చేసే సమయంలో కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులను ఒకటికి రెండుసార్లు సంప్రదించి ప్లాట్లు,ఇండ్లు కొనుగోలు చేయాలన్నారు.

# ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలి

- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా :- ప్రతినిధిజూలై 17 తెలంగాణ పత్రిక :** జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటల విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆయిల్ పామ్ పంటల సాగుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ పథకం లో భాగంగా జిల్లాకి 4500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకి నీటి వసతి ఉన్న రైతులను గుర్తించి, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలన్నారు. చిన్న, సన్నకారు రైతులను ఉపాధిహామిలో అర్హులైన రైతులను గుర్తించి పామ్ ఆయిల్ పంటపై అవగాహనా కల్పించాలని సూచించారు. భారతదేశ వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని, తదనుగుణంగా రైతులు అధునాతన పంటలను సాగు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు రైతులకు ఎంతో లాభసాటిగా ఉంటుందన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహకం తో పాటు అవసరమైన సాంకేతిక







సహకారాన్ని కూడా అందిస్తుంది అన్నారు. ఆయిల్ పామ్ పంటకు అనుబంధంగా ఇతర పంటలను కూడా పండించవచ్చునని అన్నారు. ఇతర పంటలతో పోల్చితే ఆయిల్ పామ్ సాగు తక్కువ పెట్టుబడి, తక్కువ ఎరువులు, తక్కువ కూలీలు అవసరమవ్వడమే కాకుండా, చీడపీడల ముప్పు కూడా తక్కువగా ఉండి, లాభాలు కూడా అధికంగానే ఉంటాయన్నారు. పంట ప్రారంభం నుంచి మూడు సంవత్సరాల పంట నిర్వహణకు అవసరమయ్యే అన్ని అంశాలలో ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. అధికారులంతా మండలాల వారీగా రైతు వేదికలలో రైతు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల కలిగే లాభాలను వివరించాలని ఆదేశించారు. రైతులకు ఆయిల్ పామ్ పంటల సాగు పై ఎటువంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేయాలని చెప్పారు. ఉపాధి హామీ పనుల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేందుకు గుంతలను తవ్వించే కార్యక్రమం చేపట్టాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఆయిల్ పామ్ పంటల విస్తీర్ణం పెంచేందుకు సహకారం అందివ్వాలని తెలిపారు. అనంతరం అధికారులతో కలిసి కలెక్టర్ ఉద్యాన దర్శిని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమణ, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఇన్ చార్జి డిఆర్డివో శ్రీనివాస్, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, ప్రియునిక్ కంపెనీ డీజీఎం, క్షేత్రస్థాయి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు 25శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చెయ్యాలి

- **యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పట్లోళ్ళ నాగిరెడ్డి**

**జహీరాబాద్ ప్రతినిధి జూలై 17(తెలంగాణ పత్రిక** :జహీరాబాద్ పట్టణంలోని అల్గోల్ రోడ్డు కూడలిలోని స్థానిక కార్యాలయంలో గురువారం రోజున యూత్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు ఈకార్యక్రమానికీ అధ్యక్షత అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ నాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్న యూత్ కాంగ్రెస్ కు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో 25శాతం రిజర్వేషన్ కల్పించేలా అధిష్ఠానం కృషి చెయ్యాలని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి నాగిరెడ్డి అన్నారు యువతకు యూత్ కాంగ్రెస్ బలమైన మద్దతుగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సమస్యలపై పోరాడే ధైర్యం సమాజానికి సేవ చేయాలనే తపన యూత్ కాంగ్రెస్ లోని ప్రతి కార్యకర్తకు ఉండాలని సూచించారు




తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంలో యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్యూఐ పాత్ర మరువలేనిదని చెప్పారు బిఆర్ఎస్ బిజెపి పార్టీలపై గత పది సంవత్సరాలుగా యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్యూఐ నిర్వహించిన పోరాటాల స్ఫూర్తితో నేడు ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు.ప్రస్తుతం ఉన్న సాంకేతికను అందిపుచ్చుకోని ప్రభుత్వం చేపడుతున్న మంచిపనులను సామాజీక మాధ్యమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు స్థానిక సంస్థల్లో ప్రతి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించేలా యువజన కాంగ్రెస్ ఎన్ఎస్యూఐ పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. యువజన కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన సమయంలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ జిల్లా ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి జహీరాబాద్ అసెంబ్లీ ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు విష్ణు జహీరాబాద్ నియోజకవర్గ అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి కిరణ్ కుమార్ గౌడ్ సుభాష్ యాదవ్సునీల్ రాఘవేంద్ర ముదిరాజ్ మరియు సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు నల్లా ప్రతాప్ రెడ్డి రాజు నాయక్ నందకిశోర్ మాణిక్ తదితరులు పాల్గొన్నారు

# వాగులు వంకల అక్రమ కబ్జాలు అవుతున్న అదికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మైన్ వై నరోత్తం

**జహీరాబాద్ ప్రతినిధి జూలై 17 (తెలంగాణ పత్రిక) :**ప్రస్తుతం ఇది వర్షాకాలం వర్షపు నీటి ప్రవాహం ఇప్పుడున్న వాగులు వంకల ద్వారా పోవడం చాలా కష్టంగా మారింది ఆనీరంత ఇండ్లలోకి చేరే అవకాశం ఉంది ఎందుకంటే నీరు ప్రవహించే వాగులు వంకల విస్తిర్ణాన్ని చాలా చోట్ల కబ్జాలకు గురి అయింది ఇది అధికారుల నిర్లక్ష్యమే వర్షపు నీరు ప్రవాహామై పోతున్నప్పుడు వాటిని ఆపడం గాని దారి మల్లించడం గాని చట్టరిత్య నేరం కానీ అధికారులు నిబంధనలను తుంగలో తొక్కి లంచాలకు మరిగి వర్షపు నీటి ప్రవాహాన్ని కుదించి మరలిస్తున్నారు లంచాలు తీసుకొని ఎన్ఓసి లు ఇస్తున్నారు
దీనికి దోబీ నాలా వాగు ఈ వాగు జహీరాబాద్ మండలంలోని గోవింద్ పూర్ గ్రామం నుండి జహీరాబాద్ మండలం మరియు పట్టణ ప్రాంతాల నుండి పోయి చివరకు నారింజలో కలుస్తుంది దీని ప్రవాహం చాలా ఉధృతంగా ఉంటుంది ఈ వాగు పట్టణ శివారులో చాలా చోట్ల కుదించి కబ్జాలకు గురి అయింది డ్రీమ్ వ్యాల్యు కాలనీ దగ్గర కుదించారు వర్షాలు ఉధృతం అయినప్పుడు



నీళ్ళన్ని కాలనిలోకి వస్తున్నాయి ఆతర్వాత ముందుకెళ్లే వాగునే దారి మల్లించారు మరియు ఇంద్రప్రస్త కాలనీ వద్ద నీటి ప్రవాహాన్ని దారి మల్లించారు ఇంకా ముందుకెళ్తే వాగు విస్తీర్ణాన్నే తగ్గించారు అధికార పార్టీ నాయకులు ప్రజలకు మంచి చేయాల్సింది పోయి వారే కబ్జాలకు పూనుకొంటున్నారు అధికారులపై వత్తిడులు తేచ్చి మామూళ్లు ఇచ్చి ఎన్ఓసి లు తీసుకుంటున్నట్లు తెల్సింది అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదు ఈ వాగు ప్రవాహం వల్ల గతంలో డ్రీమ్ ల్యాండ్ కాలనీ ఇంద్రప్రస్థ బై పాస్ ప్రక్కన గల కాలనీలు మొత్తం జలమయం అయ్యాయి, పట్టణ ప్రాంతం మరియు చుట్టు ప్రక్కల ప్రాంతాల భూముల ధరలు బాగా పెరిగినందువల్ల ఇక్కడో బయటి నుండి వచ్చిన రియల్ వ్యాపారులు నీటి ప్రవాహం గల వాగులు వంకలను కుదించి మూసివేస్తూ అధికార పార్టీ అండదండలతో అధికారులను లోబర్చుకొని వ్యాపారులు కోట్లు గడించాలన్న ఆలోచనతో సామాన్య ప్రజలకు నీటిలో మునిగే ప్లాట్లను విక్రయించి మోసగిస్తున్నారు దీనికి అధికారులు వంత పాడుతున్నట్లు అనిపిస్తున్నది అధికారులు గుర్తించుకోవాలి వారికిచ్చే జీతం ప్రజల సొమ్ము నిబంధనలను పాటించి నాళాలను కాపాడి జహీరాబాద్ జలమయం కాకుండా కాపాడాల్సిన బాధ్యత వారిపైన ఉన్నది లేని ఎడల ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుంది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ నాయకులు శివకుమార్ లు ఉన్నారు

# పెన్షన్ పెంచకపోతే గుణపాఠం చెబుతాం

- **ఓటు కోసం హామీ అధికారంలో వచ్చాక మౌనమా**
- **ఎన్పీ ఆర్డీ ఆధ్వర్యంలో వికలాంగుల ధర్నా**

**రంగారెడ్డి, జూలై 17 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):**"పెన్షన్ రూ.6000 పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు మౌనంగా మారింది. హామీ లేని ప్రభుత్వం ఇక ప్రజల ముందుకు రావడం తగదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం తప్పదు" అని ఎన్పీ ఆర్డీ రాష్ట్ర అధ్యక్షుడు కురువునెల్లి వెంకట్ హెచ్చరించారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు నెలకు రూ.6000 పెన్షన్ ఇస్తామని చెప్పిందని గుర్తుచేశారు. కానీ పదిహేనున్నర నెలలు గడిచినా ఆ హామీ అమలుకాలేదని విమర్శించారు. గురువారం రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఎన్పీ ఆర్డీ ఆధ్వర్యంలో వికలాంగులు ధర్నా చేశారు.కోట్లు ఖర్చు పథకాల ప్రచారానికి పింఛన్కు మాత్రం నిధుల్లేవంటారా?ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ "డిసెంబర్ 2023 నుంచే పెన్షన్ పెంచుతామని స్పష్టం చేసిన ప్రభుత్వం ఇప్పటికీ చర్యలు తీసుకోలేదు. రాష్ట్రవ్యాప్తంగా 24.85 లక్షల దరఖాస్తులు




పెండింగ్లో ఉన్నాయి. డబ్బుల్లేవంటూ పెన్షన్లు మంజూరు చేయకుండా, వాణిజ్యాత్మక ప్రచారాలకు కోట్లు ఖర్చు పెడుతున్నారు" అని మండిపడ్డారు.మూసిన టీసీపీసీ కేంద్రాలు మళ్లీ తెరవాలి, కార్పొరేషన్ బలోపేతం చేయాలి అని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో లాగే తెలంగాణలోనూ స్థానిక సంస్థలలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు చట్టం చేయాలని కోరారు. చట్టం ప్రకారం ఇందిరమ్మ ఇండ్లలో 25 శాతం అదనపు వాటా ఇవ్వాలన్నారు.జిల్లా అధికారులపై నిర్లక్ష్య ఆరోపణలు వికలాంగుల హక్కులకు సంబంధించిన చట్టాలను రంగారెడ్డి జిల్లాలో అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. "ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలి. పోరాటం ముదురుతుంది. హక్కులు సాధించుకునే వరకు వెనక్కి తగ్గం" అని నేతలు స్పష్టం చేశారు.ధర్నాలో పాల్గొన్నవారు జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి భుజంగరెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్, బుస్సు పాండు, మదునాల యాదయ్య, కసాల యాదయ్య, ప్రభాకర్, రజినిరాణి, యాదమ్మ, మహేష్ గౌడ్, ప్రశాంత్, భాస్కర్, నెహ్రూ, డప్పు రాజు, దశరథ, పూర్ణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి మహబూబ్నగర్ ఇంచార్జ్ మార్ల ఆంజనేయులు ధర్నా కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.



## మహానంది అవార్డు గ్రహీతలకు ఆత్మీయ సన్మానం చేసిన డాక్టర్ సత్యనారాయణ



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 17** :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన యువరైతు మహానంది అవార్డు గ్రహీత బొంగు మల్లేశం యాదవ్, మండల కేంద్రానికి చెందిన వడ్రంగి శిల్పి చేపూరి సంతోష్ చారి లను సీనియర్ వైద్యుడు సత్యనారాయణ గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. మల్లేశం యాదవ్ ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేస్తూ రాణిస్తున్నాడు. సంతోష్ చారి శిల్పకళ నైపుణ్యంతో మహనీయుల చిత్రాలు చెక్కుతూ అబ్బురపరుస్తున్నాడు. ఇటీవల తెలుగు వెలుగు జాతీయ సాహితీ సంస్థ హైదరాబాదులో త్యాగరాయ గాన కళావేదికలో ఈ అవార్డును మల్లేశం యాదవ్ సంతోష్ చారీలు అందుకున్నారు నేడు వీరిద్దరిని మండల కేంద్రానికి చెందిన సీనియర్ వైద్యుడు డాక్టర్ సత్యనారాయణ మల్లేశం సంతోష్ చారి లకు ఘనంగా ఆత్మీయ సన్మానించారు.

## ఘనంగా అంతర్జాతీయ న్యాయ దినోత్సవ వేడుకలు

- **కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న న్యాయవాదులు**
- **న్యాయమూర్తులకు, న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపిన తోటి న్యాయవాదులు**



**వేములవాడ, జూలై,17, తెలంగాణ పత్రిక** :అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో గురువారం న్యాయవాదులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జూలై 17 అంతర్జాతీయ నేర న్యాయ వ్యవస్థను, న్యాయం కోసం పోరాడే వారిని గుర్తుచేస్తుందని, మారణహోమం, యుద్ధ నేరాలు, మానవత్వానికి వ్యతిరేకంగా జరిగే తీవ్రమైన నేరాలకు బాధ్యులైన వారిని శిక్షించాల్సిన అవసరం ఉందని జూలై 17 గుర్తు చేస్తుందని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, సీనియర్ న్యాయవాదులు నేరెళ్ల తిరుమల గౌడ్, గుడిసె సదానందం, పొత్తూరు అనిల్, కుమార్, కోళ్ల శ్రీనివాస్, విద్యాసాగర్ రావు, మాదాసు దేవయ్య, ప్రతాప సంతోష్, పిట్టల మనోహర్, నక్క దివాకర్, నడిగొట్ల హరికృష్ణ, నేదూరి అభిలాష్, భీమా మహేష్ బాబు, కనికరపు శ్రీనివాస్, గుడిపల్లి మహేష్, జనార్ధన్, మహిళ న్యాయవాదులు జక్కుల పద్మ, సరిత, అన్నపూర్ణ తదితరులున్నారు.

## బైక్ అదుపు తప్పి ఆర్టీసీ కండక్టర్ కు తీవ్ర గాయాలు

**చందుర్తి తెలంగాణ పత్రిక జులై 17 :**చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ వంకాయల రాములు వేములవాడ బస్ డిపోలో విధులు నిర్వర్తిస్తు న్నాడు. గురు వారం ఉదయం కిష్టంపేట నుంచి డ్యూటీ నిమి త్తం వేములవాడకు వెళ్లే సమయంలో కొన యపెల్లి శివారు వద్ద అతడి బైక్ అదుప ్తపి ్పంది. దీంతో కండక్టర్ రాములుకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు క్షతగాత్రుడిని వేములవాడలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తరలించారు.



## అంగన్వాడి సెంటర్ లో రెడ్ కలర్స్ డే వేడుకలు



**తెలంగాణ పత్రిక అరురి రవి (తొర్రూరు జులై 17) :** తొర్రూరు సెక్టార్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ఎరుకల కాలనీలో ఉన్న అంగన్వాడి సెంటర్ లో గురువారం రెడ్ కలర్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు, పిల్లల తల్లులు చేతులకు గోరింటాకులు పెట్టుకుని వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిడిపిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ లలో ప్రభుత్వం పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని గర్భిణీలు బాలింతలు పిల్లలకు సకాలంలో అందించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం పంపిణీ చేసే పౌష్టిక ఆహారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీదేవి, టీచర్లు, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ది మాస్టర్ మైండ్ ఈ టెక్నో స్కూల్లో ఘనంగా ఆషాడ మాస బోనాలు

**సదాశివపేట, జూలై 17, (తెలంగాణ పత్రిక ) :**మాస్టర్ మైండ్ ఈ టెక్నో స్కూల్లో ఆషాడ మాసం సందర్భంగా స్కూల్ విద్యార్తిని విద్యార్థులతో బోనాల ఊరేగింపును డబ్బు చప్పులతో చిందులు వేస్తూ, అమ్మవారి పాటలతో డ్యాన్సులు చేస్తూ అంగరంగ వైభవంగా బోనాలను స్కూల్ నుండి గాంధీ చౌక్ మీదుగా అమ్మవారి గుడి వద్దకు బోనాల జాతరను చేయడం జరిగింది, తర్వాత అమ్మవారికి బోనాలను నైవేద్యాలను సమర్పించి స్కూల్ యజమాని ముక్కులు తీసుకోవడం
ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాని చైర్మన్ రాజు సంఘాని గారు మరియు ప్రిన్సిపాల్ నవనీత సంతోష్ కుమార్ గారు స్కూల్ ఉపాధ్యాయులు అందరూ పాల్గొనడం జరిగింది స్కూల్ ప్రిన్సిపాల్ నవనిత సంతోష్ కుమార్ గారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆషాడ మాసం బోనాలు తెలంగాణ రాష్ట్రంలో అంగరంగ వైభవంగా ప్రతి ఒక్క మందిరం నందు స్కూల్ నందు చేస్తున్నారు ఇలా చేయడం ద్వారా మన తెలంగాణ బోనాల పండుగ దేశవ్యాప్తంగా విస్తరిస్తుందని వారు ఆనందంగా చెప్పడం జరిగింది



## విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించారు గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు రమాదేవి



**తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** :ఆశ్రమ పాఠశాల లోని విద్యార్థులు కు నాణ్యమైన,రుచికరమైన ఆహారాన్ని అందించాలని గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఆర్ రమాదేవి సూచించారుబిబిజిల్లా కేంద్రంలోని పోస్ట్ మ్యాట్రిక్ బాలికల వసతి గృహంలో గురువారం నాడు ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న వంట మనుసులుకు ఒక్క రోజు వృత్యంతర శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్ని మాట్లాడారు.బిఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహ పరిసరాలలో శుభ్రత తో వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ విద్యార్థుల కు నిర్ణత సమయంలో భోజనాని అందించాలని కోరారు. కాలం చెల్లిన ఆహారం బివిద్యార్థులకు అందించవద్దని ,నిత్యం ఆహార పదార్థాలను గమనిస్తూ ఉండలని చెప్పారు. టమాటాలు ,ఆలుగడ్డలు త్వరలో చెడిపోయే వస్తువులు పట్ల జాగ్రత్త వహించాలని కోరారు.వర్షకాలం అంటూ వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్తలు తీసుకోవాలని నీరు .ఆహారం కలుసీతం కాకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పి ఏం ఆర్ సి ఏ సి ఏం ఓ పూర్కా ఉద్దవ్ ,ఏ టీ డి ఓ లు చిరంజీవి, శ్రీనివాస్, జి సి డి ఓ శకుంతల, స్థానిక ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడ్మేత జంగు, వార్డెన్ సాయి, అలీ, అశోక్, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ఆదివాసీ మహిళలపై దాడులు వెంటనే పోడు రైతులకు హక్కులు ఇవ్వాలి

- పోడు రైతులపై అటవీశాఖ అధికారుల దాడులు ఆపాలి
- సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో ఉద్యమిస్తాం: భద్రాద్రి జిల్లా
- వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్ పిలుపు



**ఆర్ సి జూలై 17 (తెలంగాణ పత్రిక ) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.గిరిజన పోడు రైతులపై అటవీ శాఖ అధికారులు దాడులు చేయడం సరి కాదని సేవాలాల్ బంజారా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రబోడు పోడు రైతులపై జరిగిన దాడిని ఆయన ఖండించారు. గిరిజన మహిళలను చుట్టుముట్టి విచక్షణారహితంగా అటవీ శాఖ అధికారులు దాడులు చేయడం దుర్మార్గం అన్నారు. కరపటి అరుణ, మల్లమ్మలను అటవీ శాఖ అధికారులు గాయపరిచారని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆదివాసి మహిళలకు రక్షణ కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అటవీ హక్కుల చట్టాన్ని కారేపల్లి అటవీ రేంజ్, సెక్షన్, బీట్ అధికారులు ఉల్లంఘించారని చెప్పారు. ఆదివాసీ మహిళలపై జరిగిన దాడిని తెలంగాణ సమాజం ఖండించాలని పిలుపునిచ్చారు.

## పంతాలు గారు ఛుట్టి తీసుకుంటె బడికి కూడా ఛుట్టినె

**వాంకిడి జూలై 17 (తెలంగాణ పత్రిక):-**వాంకిడి మండలంలోని లింబు గూడ గిరిజన ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయుడు హాజరు కాక పోవడంతో గురువారం ఉదయం 11 గంటలకె పాఠశాలకు తాళం వేసి ఉండటం చర్చ నియంశం అయింది. పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయుడు ఒకరే ఉన్నారని, అతను కూడా సెలవులో ఉన్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. గ్రామంలో తరచుగా ఇలానే జరుగుతుందని, ఉన్న ఒక్క ఉపాధ్యాయుడు సరిగ్గా హాజరు కాక పోవడంతో పాఠశాల తరచూ తాళం వేసి ఉంటుందని, పిల్లలు పాఠశాలకు వెళ్ళక ఊర్లో, కాలువల మరియు వాగుల గుండా తిరుగు తుంటారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయుని గారికి సంప్రదించగా, పాఠశాల ఉపాధ్యాయుడు సెలవులో ఉన్నారని మండలంలో ఉపాధ్యాయుల కొరత ఉండటంతో లింబుగూడ పాఠశాలకు వేరే ఉపాధ్యాయుడు ని కేటా యించలేక పోయామని, ఆయన సమాధానం ఇచ్చారు.ఒకవేళ సంబంధిత ఉపాధ్యాయుడు పాఠశాలకు రాలేకపోతే , ఇంకొక ఉపాధ్యాయుడిని పాఠశాలకు పంపించి , పిల్లలకు చదువు నేర్పాలని మండల విద్యాధికారిని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.?

## వన మహోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ కుమార్ దీపక్




**భీమారం జులై 17 తెలంగాణ పత్రిక :**భీమారం మండల కేంద్రంలోని భీమారం గ్రామపంచాయతీలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, ఎంపీడీవో, ఎంపీఓ, ఏపీఓ, ఏపీఎం, అంగన్వాడీ టీచర్లు ,ఈసీ, టిఏ ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ వన మహోత్సవం కార్యక్రమంలో 2000 మొక్కలు నాటడం జరిగిందని తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆర్కేపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.

## ఇసోజిపేట లో అంగరంగ వైభవంగా బోనాల



**పుల్కల్ జూలై18 (తెలంగాణ పత్రిక).ప్రతినిధి :**రవికుమార్. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక ఆయిన బోనాల పర్వదినం సందర్భంగా కనుల పండగ వాతావరణంలో అంగరంగ వైభవంగా బోనాలు జరుపుకోవాలని పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతషాలతో జీవించాలని అమ్మవారిని వెడుకుంటునమనారు ,ఇసోజిపెట గ్రామంలో వడవడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఉద్దేశంతో గ్రామంలో ప్రతి గుడికి బోనాలు అంగరగవైభవంగా జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని మాజీ ఉపసర్పంచ్ చాకలి ఎల్లయ్య అన్నారు, అషాడా మాసానికి అది దేవత చండిమత కాబట్టి దీని చండిమసంగ పిలుస్తారు ,ప్రకృతి ప్రత్యక్ష దైవ స్వరూపంగా ఆదరించడం మన సంప్రదాయం అధిసెక్తి వైభవ విలసనికి అషడా మాసం సంకేతం అని దేహిమహతంత్రం పేర్కొంది అధిషెక్తినుంచి విస్తరించిన రూపాలే గ్రామదేవతలనీ అషడంలో బోనాలు తీస్తారు 1864 లో ప్రారంభించిన ఈ బోనాల పండగ జరుగుతుంది, గోల్కొండ జగదంబ ఆలయంలో మొదలై బల్కంపేట ఎల్లమ్మ లలధర్వేజా సికింద్రాబాద్ ఉజయిని బోనాల పండగతో ముగుస్తుంది, ఇటి అషడమసంలో ఇసోజీపేట గ్రామంలో పోచమ్మ ఎల్లమ్మ దేవతలకూ బోనాల పండగలో మహిళలు బోనం ఎత్తుకొని సంప్రదాయ వస్త్రధారణతో పిల్లలు పెద్దలు కలిసి అమ్మవారికి మోకులు సమర్పించి గ్రమప్రజలందరి పై పోచమ్మ ఎల్లమ్మ దీవెనలు ఉంచి గ్రామంలో మంచిగా వర్షాలు కురిసి పంటలు పండేవిధంగా ఆ దేవతలు దేవించలని గ్రామ ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు,

## నిబంధనల ప్రకారం ఎరువులు,విత్తనాలు విక్రయించాలి

- స్టాక్, సేల్స్ రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలి
- నకిలీ ఎరువులు,విత్తనాలు అమ్మితే కఠినంగా చర్యలు తీసుకుంటాం

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

- చందుర్తి మండలంలోని ఎరువులు విత్తనాల దుకాణాలు, పీఏసీఎస్ లు ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్





**చందుర్తి తెలంగాణ పత్రిక జులై 17 :**నిబంధనల ప్రకారం ఎరువులు, విత్తనాలు విక్రయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.చందుర్తి మండలంలోని మరిగడ్డ శ్రీ పవన కుమార ఫెర్టిలైజర్ దుకాణం, చందుర్తి మండల కేంద్రం, సనుగుల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎరువులు, విత్తనాలు దుకాణాల్లో నిలువలు పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలోని సేల్స్, స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదాం ను తనిఖీ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని సూచించారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని యజమానులను కలెక్టర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన పసుపులేటి,వీరబాబు

**కొత్తగూడెం ఆర్ సి జూలై 17 (తెలంగాణ పత్రిక) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పసుపులేటి వీరబాబు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా, పలు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ కార్యకలాపాల ఇన్చార్జిగా, కొత్తగూడెం ములుగు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ బాధ్యునిగా, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పలు హొదాల్లో పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ విధేయుడినిగా పేరున్న ఆయనను గ్రంథాలయ చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కరుణ కుమారి ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి ఘన స్వాగతం పలకడం తో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె వీరబాబుకు జిల్లా గ్రంథాలయ ఉద్యోగులను పరిచయం చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంథాలయాలను త్వరలో పరిశీలిస్తానని, ఆయా గ్రంథాలయాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వానికి విన్నవించి పరిష్కరించే దిశగా కృషి చేయనున్నట్లు తెలిపారు.



గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలతో సమానమని, అలాంటి దేవాలయాలను సంపూర్ణంగా తీర్చిదిద్ది ఉద్యోగులు సిబ్బంది సహాయ సహకారాలతో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతానని తెలిపారు. అంతా కలిసిమెలిసి పని చేద్దామని, పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి పాఠకులకు అనుకూలమైన వాతావరణాన్ని గ్రంథాలయాల్లో మరింతగా ఏర్పాటు చేద్దామని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రంథాలయాల పరిరక్షణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ ఎం



నవీన్ కుమార్, గ్రంథ పాలకులు జి. మణి మృదుల, నాగన్న, మధుబాబు అశ్వరావుపేట నియోజకవర్గ బీసీ సంఘం యువజన అధ్యక్షులు పల్లె వరప్రసాద్, లక్ష్మీదేవి పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జల్లారపు ఈశ్వర్, భద్రాద్రి బీసీ సంఘం ఉపాధ్యక్షులు బండి శ్రీకాంత్ గౌడ్, లక్ష్మీదేవి పల్లి మండలం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లావుడియా నరేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్రాభివృద్ధికై సమరశీల పోరాటాలు

- సిపిఐ జిల్లా మహాసభలో పలు తీర్మానాలు.
- సిపిఐ జిల్లా కార్యదర్శిగా మంద పవన్,సహాయ కార్యదర్శిగా గడిపె మల్లేశ్ లు ఎన్నిక.

**హుస్నాబాద్, జులై 17 (తెలంగాణ పత్రిక) :**సిద్దిపేట జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని,జిల్లాలో పోరాట చరిత్ర ఉన్న సిపిఐ కి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శిగా మరోసారి ఎన్నికైన మంద పవన్ పేర్కొన్నారు. గురువారం రోజున హుస్నాబాద్ లోని అనభేరి,సింగిరెడ్డి అమరుల భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో




ఆయన మహాసభ వివరాలను వెల్లడించారు.సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా మంద పవన్,జిల్లా సహాయ కార్యదర్శిగా గడిపె మల్లేశ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలో పలు తీర్మాణాలు ప్రవేశ పెట్టామని,జిల్లాలో సమగ్ర అభివృద్ధి చేయాలని, మహిళలకు యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి నిరుద్యోగాన్ని నిర్మూలించడానికి జిల్లాలో పారిశ్రామిక కారిడార్లను ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని,సిద్దిపేట జిల్లాలో పేద, మధ్య తరగతి, బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడానికి ప్రభుత్వ యూనివర్సిటీలను నెలకొల్పాలని,అదే విధంగా పెండింగ్ ఉన్న గౌరవెల్లి,గండిపెల్లి, రిజర్వాయర్ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,చేర్యాల, మద్దూర్,కొమురవేల్లి,ధూల్మిట్ట మండలాలను చేర్యాల రెవెన్యూ డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని,వీటితో పాటు పలు తీర్మానాలను ప్రవేశ పెట్టినట్టు తెలిపారు.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- ప్లాస్టిక్ వాడకం తోటే ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు.
- పర్యావరణాన్ని మనమే పరిరక్షించుకోవాలి

మంత్రి పొన్నం చేపట్టిన కార్యక్రమం

- తెలంగాణకే ఆదర్శం కావాలి
- కొండా సురేఖ, రాష్ట్ర దేవాదాయమరియు అటవీ శాఖ మంత్రి

**హుస్నాబాద్ ,జూలై 17 (తెలంగాణ పత్రిక) :**ప్లాస్టిక్ భూతాన్ని సమాజం నుండి పూర్తిగా తరిమేయాలని ప్లాస్టిక్ వాడకం తోటే ప్రజలు అనారోగ్య బారిన పడి ఆరోగ్యాలు నాశనం



చేసుకుంటున్నారని రాష్ట్ర దేవాదాయ మరియు అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ పేరుమీద స్టీల్ బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా ఏర్పాటు చేసినందుకు ఎంతో కృషి చేస్తున్నారని అతని మంచి ఆలోచన విధానం తెలంగాణ వ్యాప్తంగా విస్తరింప చేసే విధంగా అందరం కృషి చేయవలసిన అవసరం ఉందని ఆమె అన్నారు అదేవిధంగా పర్యావరణాన్ని ఎప్పుడైతే పరిరక్షించుకుంటామో అప్పుడు రాష్ట్రం సస్యశ్యామలంగా ఆరోగ్యవంతంగా ఉంటుందని ఆమె అన్నారు ప్లాస్టిక్ భూతంతో ఈరోజు సమాజం పూర్తిగా నాశనం అయ్యే పరిస్థితి ఏర్పడిందని ఈ ప్లాస్టిక్ వాడకం ఎప్పుడైతే తగ్గిస్తామో అప్పుడు మనిషి ఆయుషు పెరుగుతుందని ఆమె అన్నారు పాత కాలంలో వాడిన విధంగా స్టీల్ వస్తువులను వాడాలని ఛాయ్ గాని అన్నం గాని ఇతరత్రా నిత్యవసరంగా మనం ఏది వాడిన అది ప్లాస్టిక్ లో కాకుండా స్టీల్ లేక ఇతర పదార్థాలను వాడి మన ఆరోగ్యాలను కాపాడుకోవాలని ప్రజలను ఉద్దేశించి ఆమె కోరారు

## మైనంపల్లికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పిన ఇంకిత జ్ఞానం రాలేదు: రాగిడి లక్ష్మారెడ్డి

- కాంగ్రెస్ గుండాల బెదిరింపులకు భయపడం
- పార్టీ నాయకులు,కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ అధిష్టానంఅండగా ఉంటుంది

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 17తెలంగాణ పత్రిక :** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి ప్రజాదరణ వస్తుందని, మైనంపల్లి హనుమంతురావు ఓరువలేక ప్రతిసారి ఎమ్మెల్యే, నాయకులు,కార్యకర్తలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని,మైనంపల్లి పద్ధతి మార్చుకోవాలని,బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి హెచ్చరించారు.మల్కాజ్ గిరి నియోజకవర్గం అల్వాల్ లో బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులపై, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడికి పాల్పడిన సందర్భంగా బోయిన్ పల్లిలోని మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలోఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డినీ కలిసి




సంఘీభావం తెలియ జెసి,గొడవకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మైనంపల్లికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పిన తనకి ఇంకిత జ్ఞానోదయం కలగలేదని లక్ష్మారెడ్డి అన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తే సహించం అన్ని హెచ్చరిస్తూ,మైనంపల్లి హనుమంతరావు నీకు దమ్ముంటే మల్కాజ్గిరి నియోజకవర్గానికి అభివృద్ధిలో బిఆర్ఎస్ తో పోటీపడి




పనిచేసి చూపించాలని సవాల్ విసిరారు.మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ శాసన సభ్యులతో మాట్లాడి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని,రాష్ట్ర డిజిపి, సైబరాబాద్ సీపీ లకు ఫిర్యాదు చేశామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధినీ గాలికి వదిలేసి,దాడులు దౌర్జన్యాలు ఏంటని రాగిడి లక్ష్మారెడ్డి ప్రశ్నించారు..

## “బంజారాల అభ్యున్నతికి పరితపించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్”

- ఏఐబిఎస్ జిల్లా అధ్యక్షుడు:సురేందర్ రాథోడ్



**ఎల్లారెడ్డి, జులై17(తెలంగాణ పత్రిక):**బంజారాల అభ్యున్నతికి సంత్ సేవాలాల్ మహారాజ్ పరితపించిన మహనీయుడని కామారెడ్డి జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షుడు సురేందర్ రాథోడ్ అన్నారు.సదాశివనగర్ మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ శ్రీనివాస్ నాయక్ తో కలిసి ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ప్రధాన కార్యదర్శి,జిల్లా ఎన్నికల అధికారిలు మోతిసింగ్,రిటైర్డ్ ఎస్సై పెంటయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ..సంక్షేమ ఫలాలు ప్రతి గిరిజనుడికీ అందినపుడే సంత్సేవాలాల్ మహారాజ్ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టం చేశారు.సేవాలాల్ ప్రభోధనల సన్మార్గంలో అందరూ నడవాలని కోరారు.ఆకలిగొన్న వాడికి



అన్నం పెట్టాలన్నదే సేవాలాల్ కీలక ప్రభోదనగా గుర్తు చేసుకున్నారు.బంజారా సమాజం సేవాలాల్ సూత్రాలను గొప్పగా చెప్పుకోవడమే కాకుండా ఆచరించాలని సూచించారు.అనంతరం సదాశివనగర్ మండల అధ్యక్షుడిగా జాటోత్ శంకర్ నాయక్,మండల ప్రధాన కార్యదర్శిగా మాలోత్ విజయ్ కుమార్ ను నియమించి నియామకపత్రాన్ని అందించడం జరిగింది.నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘాన్ని గ్రామీణ స్థాయిలో బలోపేతం చేస్తామన్నారు.మండలంలో జగదంబ మాత,సేవాలాల్ నిర్మాణ స్థలాన్ని చూసి బంజారాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రవణ్ నాయక్,సదర్ నాయక్,మోతిరామ్,నాయక్ బలిరాంనాయక్, బాబ్యానాయక్,సర్దార్నాయక్, చంద్రునాయ^క్,లస్కర్, ఆనంద్, గణేష్,ఏమాజీ,లాల్ సింగ్,శివరాం ఆయా తండాల నాయక్,కారోబారీలు పాల్గొన్నారు.

# ముడుపులే లక్ష్యంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ బిల్డర్లకు వరాలు ఇచ్చే ఐలన్నా, మల్లన్న,లుగ చైన్ మాన్ లు

- విద్యుత్ శాఖ అధికారులకు లక్షల రూపాయలు చేతులు మారుతుండడంతో ఇదంతా సులభంగా జరిగిపోతుంది..











**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూలై 17,(తెలంగాణ పత్రిక) :**ఒక నగర నిర్మాణానికి పట్టణ ప్రాణాలిక విభాగనీదే ముఖ్య పాత్ర ఎందుకంటే నిర్మాణమయ్యే నగరం యొక్క స్థల విస్తీర్ణాన్ని బట్టి కాలుష్య పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ఉండేల జనసాంద్రతను కట్టడి చేసే విధంగా నివాస గృహాలకు నిబంధనలతో కూడిన అనుమతులు ఇవ్వాలని పట్టణ ప్రాణాలిక విభాగం నగరాలకు అనుగుణంగా గృహ నిర్మాణాలకు అనుమతులను ఇస్తుంది, గ్రేటర్ మున్సిపాలిటీలు నగర మున్సిపాలిటీలకు మూలాధారం ఆదాయం కూడా పట్టణ ప్రాణాలిక విభాగం నుండే, ఇదే ఇప్పుడు కొంతమంది అవినీతి అధికారుల వల్ల
నగరవాసుల పాలిట శాపంగా మారింది, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి సర్కిల్ 20, లోని పట్టణ ప్రాణాలిక విభాగం లోని అధికారులు అవినీతిలో కూరుకుపోయి విధి నిర్వహణ విడిచి ముడుపులే లక్ష్యంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ బిల్డర్లకు వరాలు ఇచ్చే ఐలన్నా, మల్లన్న,లుగ చైన్ మాన్ లు, నిబంధనలు లేవు అంతా మీ ఇష్టమే అంటు చైన్ మాన్,లు ఇప్పుడు సెటిల్ మెంట్ మాన్,లు గమరి స్థల విస్తీర్ణతను పరిగణంలోకి తీసుకోకుండా 200 గజాలలో ఆకాశమే హద్దుగా ఐదు నుండి ఏడు, అంతస్తు నిర్మిస్తున్న తామేది చూడనట్టుగా అక్కడ అంత పెద్ద నిర్మాణాలు జరుగుతున్నట్టు తమకు తెలియదని చెప్పడం విడ్డూరం, ఉదాహరణకు కొండాపూర్ డివిజన్ రాఘవేంద్ర కాలనీ, సీ బ్లాక్ లోని ప్లాట్ నెంబర్ లలో 243, 252, 135, 216, 217. గచ్చిబౌలి డివిజన్ లోని గౌలిదొడ్డి జయబెహెరి( 4, సీజన్స్ ) హుడా లేఔట్ లోని ప్లాట్ నెం : 34, 35,లలో మెర్లిన్ హెూటల్ భవనానికి ఎదురుగా ఉన్న రెండు భవనాలు, ప్రస్తుతంనిం ్మాణంలో ఉన్న ఈ భవనలు చూస్తేనే అర్థమయిపోతుంది ఆ ప్రాంతాన్ని పర్యవేక్షిస్తున్న చైన్ మాన్ అవినీతి బాగోతం, ఇతనే ఇలాగైతే, శేరిలింగంపల్లి డివిజన్ ప్రాంతాన్ని పరివేక్షించే మరో చైన్ మాన్ నేనేమైనా తక్కువనా అన్నట్టుగా తన అభివృద్ధి కోసం తన వంతు కృషితోశేరిలింగంపల్లి డివిజన్ మసీదుబండ శ్రీ ప్రభుపాద టౌన్షిప్ లోని ప్లాట్ నెంబర్ 115. శ్రీరామ్ నగర్ కాలనీ బీ బ్లాక్ ప్లాట్ నెంబర్ : 579, లలో నిర్మాణం అవుతున్న భవనాలకు అంతా తానే వ్యవహరించడం గమనార్హం, ప్రస్తుతం వార్తల్లో నిలిచి నిర్మాణంలో ఉన్న ఈ భవనాలకు నిబంధన ప్రకారం పట్టణ ప్రాణాలిక విభాగం నుండి పొందినా అనుమతులు స్థల విస్తీర్ణాన్ని బట్టి స్టిల్ ప్లస్ 2, ఆపై స్టిల్ ప్లస్ 3, టీడీడీఆర్ తీసుకున్నట్లయితే స్టిల్ ప్లస్ 4,అనగా 4, అంతస్తులు, నిర్మించబడుతున్నది ఐదు నుండి ఏడు అంతస్తులు, ఇలాంటి అదనపు అంతస్తుల నిర్మాణాల పట్ల స్థానికులు కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తు, ఇదివరకే ఇలా ఇష్టానుసారంగా హదు అదుపు లేకుండా అదనపు అంతస్తులతో నిర్మాణమై ఉన్న భవనాలతో జనసాంద్రత పెరిగి అనేక ఇబ్బందులకు గురవుతున్నాము ఇప్పటికే పెరిగిన జనసాంద్రత వల్ల భూగర్భ జలాలు లేకపోవడం నీటి కొరత పారిశుద్ధ్యం డ్రైనేజీ వంటి సమస్యలు పెరుగుతున్నాయి, అని ఇదివరకే అక్రమ అదనపు అంతస్తుల నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టణ ప్రణాళిక విభాగంలోని అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అని, ఫీల్డ్ అధికారులుగా నిత్యం వారి పరిధిలో నిర్మాణం అవుతున్న నిర్మాణాలు అనుమతుల ప్రకారం నిర్మింప పడుతుందా లేదా అని పరివేక్షించాల్సింది పోయి వాళ్లే ముడుపులకు ఆలవాటు పడి అక్రమ నిర్మాణదారులకు కొమ్ము కాస్తుంటే, 30 ఏళ్ల నుంచి స్థిరపడి ఉన్న మా నగర వాసుల పరిస్థితి ఏమిటి ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నత స్థాయి అధికారులు అక్రమ నిర్మాణాలపై వాటికి కొమ్ము కాసే అధికారులపై చర్యలు తీసుకోకపోతే స్థానికులమైన మేము వేరే ప్రాంతానికి వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగర వాసులు జీవన విధానానీ నిర్దేశించే పట్టణ ప్రాణాలిక విభాగ అధికారులు ఇలా ఉంటే. ఇంకోవైపు నుండి విద్యుత్ శాఖ అధికారులు మేము ఎందులో తక్కువ అన్నట్టుగా ఓసి సర్టిఫికెట్లు లేని భవనాలకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను లెక్కకు మించిన గృహ వినియోగ విద్యుత్ మీటర్లను ఇచ్చేస్తున్నారు, అసలు విద్యుత్ శాఖ అధికారులు అనుమతులు లేని అంతస్తులకు గృహ వినియోగ విద్యుత్ మీటర్లను మంజూరు చేయకూడదు, అయినప్పటికీ బిల్డర్ ల నుంచి భవన యజమానుల నుండి విద్యుత్ శాఖ అధికారులకు లక్షల రూపాయలు చేతులు మారుతుండడంతో ఇదంతా సులభంగా జరిగిపోతుంది అదే సామాన్యుడు తన నివాస గృహానికి విద్యుత్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకుంటే నెలల తరబడి వేచి చూడాల్సి ఉంటుంది అదే అక్రమ నిర్మాణాలకు అయితే దరఖాస్తు లేకుండానే రోజుల వ్యవధిలో విద్యుత్ మీటర్లను అమర్చేస్తున్నారు, ఇలా ముడుపులకు ఆలవాటు పడి అధికార దుర్వినియోగానికి పాల్పడుతు అధికారులపై విద్యుత్ శాఖ ఉన్నత స్థాయి అధికారులు, జిహెచ్ఎంసి ఉన్నత స్థాయి అధికారులు, వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

# మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- పలు వ్యాపారుల్లో మహిళలు ఆర్థికంగా ఎదుగాలి మంత్రి సీతక్క







**ఏటూరునాగారం(ములుగు)జులై17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించి ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నదని, మహిళలు ఆర్థికంగా లబ్ధి పొందడానికి ప్రతి మహిళను సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క , భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదనపు సి ఈ ఓ సేర్ప్ పి. కత్యాయని దేవి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ కళలను నెరవేర్చడానికి పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని, మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామని అన్నారు.రాష్ట్రంలోని మహిళా సంఘాలకు లక్షల కోట్లు కేటాయించడంతో పాటు వడ్డీ రుణమాఫీ చేసిన ఘనత తమ దేనని, మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి పలు సంక్షేమ ఫలాలను అమలు చేయడంతో పాటు పలు రంగాలలో రాణించడానికి ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కన్నా ప్రైవేట్ రంగంలో పలు వ్యాపారంలో మహిళలు రాణించడానికి అవకాశం ఉందని, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ములుగు జియోజకవర్గం లో 9 మండల సమాఖ్యలు, 330 గ్రామ సమాఖ్యలు, 6 వేల 904 స్వయం సహాయక సంఘాలు, 69,736 స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొంటున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కృషి చేయడానికి బ్యాంకు లింకేజీల ద్వారా 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 249.07 కోట్ల రూపాయల రుణాలను అందించడం జరిగిందని, 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 618 స్వయం సహాయక సంఘాలకు 54.79 కోట్ల రుణాలను అందించడం జరిగిందని వివరించారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన 5109 స్వయం సహాయక సంఘాల లోని సభ్యులకు మహిళా 884.53 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని, 5212స్వయం సహాయక సంఘాల లోని 52615 మంది సభ్యులకు 10 కోట్ల 74 లక్షల వడ్డీ లేని రుణాలను మహిళా శక్తి సంబరంలో అందించడం జరిగిందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వలంబం కోసం ఇప్పటికే ఆర్టీసీ బస్సులను అందజేయడంతో పాటు లోన్ బీమా పథకం, ప్రమాద బీమా పథకం ఏర్పాట్లు, కొత్త సంఘాల ప్రారంభం, స్త్రీ నిధి రుణాలు అందజేయడం, మైక్రో ఎంటర్ప్రైజెస్, పాడి గేదెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్, సంచార చేపల విక్రయ కేంద్రం, వ్యవసాయ అనుబంధ జీవనోపాధి కల్పన కోసం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో ఏర్పాటు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు తదితర కార్యక్రమాలను మహిళా సంఘాల చే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిక్షత తో ఉందని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 75 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు.
మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నామని అన్నారు. బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. 60 సంవత్సరాల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని, 15 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు. మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలని అన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఎదగడానికి దోరపడుతుందని ప్రతి మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.
మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం.భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు.మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు.ఈ సందర్భంగా భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు.పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని అన్నారు.ప్రభుత్వ పథకాలతో జిల్లాలో మహిళలు అభివృద్ధి.
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల ఆర్థిక సాయం.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నామని, మహిళా సంఘాల్లో ఉన్న మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన మహిళలు ఆర్థికంగా పెట్టుబడి పెట్టని పరిస్థితిలో ఉన్న మహిళలకు లక్ష రూపాయల ముందస్తు రుణాలను ముందస్తు అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కలెక్టరేట్, రామప్ప, ఐటీడీఏ, బోగత జలపాతం, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేశామని, రానున్న రోజులలో లక్నవరం, బ్లాక్ బెర్రీ పర్యటక ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లాలోని మహిళా సంఘాల మహిళలకు ఇప్పటివరకు 300 కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేయగా, 10 కోట్ల రూపాయల వడ్డీ రుణాలను వారి ఖాతాలోని జమ చేయడం జరిగిందని వివరించారు. రానున్న రోజులలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న ములుగు జిల్లాలో మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా ఎదగడానికి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.అనంతరం ఇంద్ర మహిళా శక్తి సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు. మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో 4 గురికి కుట్టు మిషన్లను మంత్రి సీతక్క అందచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి ఏఎస్ఐ జగదీశ్వర్



**గజ్వేల్, జులై17,(తెలంగాణ పత్రిక):** వాహనదారులు రోడ్డు నియమాలు పాటించాలని కుకునూరుపల్లి ఏఎస్ఐ జగదీశ్వర్ అన్నారు. గురువారం గజ్వేల్ నియోజకవర్గం కుకునూర్ పల్లి పోలీస్టేషన్ పరిధిలోని కొడకండ్ల వద్ద వాహనాలను పోలీసులు విస్తృత తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కుకునూర్ పల్లి ఏఎస్ఐ జగదీశ్వర్ మాట్లాడుతూ ఎస్ఐ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వాహనాలు తనిఖీ చేయడం జరుగుతుందని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మైనర్లకు వాహనాలు, ఇవ్వొద్దన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సంతోష్ కుమార్, నరేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపట్టే లబ్దిదారులకు ఉచితంగా ఇసుక
## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ఏటూరునాగారం(ములుగు) జులై17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**జిల్లా లోని ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపట్టే లబ్దిదారులు ఉచిత ఇసుక కోసం సంబంధిత పంచాయితి సెక్రటరీల ద్వారా ఎం పి డి ఓ కార్యాలయంలో బుక్ చేసుకోవాలని, ఒక ఇంటి నిర్మాణం కోసం 25 క్యూబిక్ మీటర్ల ఇసుకను ఉచితంగా పొందవచ్చని కలెక్టర్ తెలిపారు.ఇసుక తోలకాలకు సంబంధించి కొంత మంది ట్రాక్టర్ల యజమానులు రిజిస్ట్రేషన్ ను చేసుకున్నారని, వాళ్ల ద్వారా లేదా స్వంత ట్రాక్టర్ ద్వారా ఇసుక తొలకాలు జరపాల్సి ఉంటుందని తెలిపారు. ఇతర వ్యక్తుల ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తే వాహనాన్ని సీజ్ చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# తపాలా సేవల్లో ఐటి 2.0

- ప్రజలలు మెరుగైన సేవలు అందించటమే తపాలా శాఖ లక్ష్యం.
- ములుగు ఇన్స్పెక్టర్ దయానంద్లి



**ఏటూరునాగారం(ములుగు) జులై17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**ఈ నెల 22 నుంచి ములుగు జిల్లా లో అన్ని తపాలా కార్యాలయాల్లో 2.0 సాంకేతికతను అందుబాటులోకి తెనున్నట్టు ములుగు పోస్టల్ ఇన్స్పెక్టర్ దయానంద్ తెలియచేసారు. ములుగు జిల్లా లోని 6 సబ్ ఆఫీసుల్లో , 85 బ్రాంచ్ పోస్ట్ ఆఫీసిల్లో, ఈ కొత్త సాంకేతికను 22 నుండి అమలు చెయ్యమున్నామని పేర్కొన్నారు. జులై 18, 19 తేదీల్లో తయారీ పనులు కొనసాగుతాయి అని, జులై 21 వరకు లావాదేవీలు జరగవు అని తెలియచేసారు. ఆ తర్వాత గ్రామ ప్రజలలు మరింత మెరుగైన సేవలు అందిస్తాం అని తెలియచేసారు.

## నిరుద్యోగ మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్ ఇస్తున్న

- కంటి ఆపరేషన్ లు ఉచితంగా చేపిస్తున్న సాయి బాబా ఆలయం చైర్మన్ పెంద్యాల ప్రభాకర్ కు అభినందనలు



**ఏటూరునాగారం(ములుగు)జులై 17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**ఏటూరు నాగారం మండల కేంద్రంలోని సాయిబాబా టెంపుల్ చైర్మన్ పెంద్యాల ప్రభాకర్,నిరుద్యోగ మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్ ఇస్తున్న సాయిబాబా టెంపుల్లో గురువారం సందర్శించడం జరిగింది.వారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న నిరుద్యోగ మహిళలకు,కుట్టు మిషన్లు ట్రైనింగ్ఇవ్వడంసంతోషకరమైన వార్త అన్నారు. అదేవిధంగా పేద ప్రజలకు సాయిబాబా టెంపుల్,హైదరాబాద్ వారి శంకర ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో చైర్మన్ పెంద్యాల ప్రభాకర్ ,కంటి ఆపరేషన్లు కూడా ఉచితంగా చెపియ్యేడం, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు రవి ఈసందర్భంగాతెలియజేశారు.ఇట్టి కార్యక్రమం సందర్భంగా స్థానిక ఆర్ ఎం పి డాక్టర్ నాగేశ్వరరావు అల్లుడు జన్మదిన సందర్భంగా విచ్చేసిన వారికి భోజనంపెట్టించారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు భాను ప్రకాష్ శర్మ, వంగూరి శారదా నాగేశ్వరరావు దంపతులు,కమిటీ సభ్యులు డాక్టర్ ల బృందం. తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో మార్నింగ్ వాక్ నిర్వహించిన రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు



**తెలంగాణ పత్రిక జులై 17 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణం సమాచార మరియు పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు గౌరవనీయులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్థానిక ఎమ్మెల్యే గౌరవనీయులు జారె ఆదినారాయణ ఐటీడీఏ పీవో బి రాహుల్ తో కలిసి ఈరోజు ఉదయం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో మార్నింగ్ వాక్ చేశారు ఈ సందర్భంగా ఇటీవల మున్సిపాలిటీగా ప్రకటించబడిన అశ్వారావుపేటలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ పట్టణ సుందరీకరణ పరిసరాల పరిశుభ్రత తాగునీటి సరఫరా వంటి అంశాలపై స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు వారి అవసరాలను తెలుసుకున్నారుఅధికారులతో చర్చిస్తూ పనుల నాణ్యతపై కచ్చితమైన పర్యవేక్షణ ఉండాలని ప్రజల అవసరాలకు తగిన విధంగా ప్రణాళికలు రూపొందించాలని సూచనలు చేశారు అభివృద్ధి పనుల వేగం పెంచాలని మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు...ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన 'వేదం పాఠశాల' విద్యార్థులు



**నిర్మల్ జిల్లా లోకేశ్వరం జూలై 17 (తెలంగాణ పత్రిక):** మండల కేంద్రంలోని వేదం పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓ తో పాటు ఏఎస్ఐ, పోలీస్ కానిస్టేబుళు ,, మహిళ పోలీసులు నిర్వహించే విధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థులు చిన్నతనం నుంచే సమాజంపై, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా బాలికలు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి తెలుసుకోవాలని ఎవరైనా బాలికల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే భయపడకుండా ఉపాధ్యాయులకు గానీ, తల్లిదండ్రులకు గానీ వెంటనే తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సెల్ఫోన్లను వీలైనంత తక్కువగా వాడాలని అలాగే తోటి విద్యార్థులతో స్నేహంగా, ఉపాధ్యాయులతో గౌరవంగా, తల్లిదండ్రులతో మరియు పెద్దలతో మర్యాదగా మెలగాలని అన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలకు చేరాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దడిగే రమేష్, ఉపాధ్యాయ బృందం మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలని సందర్శించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





భీమారం జూలై 17 తెలంగాణ పత్రిక: భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ లోని మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించి అనంతరం గిరిజన ఆశ్రమ బాలుర హాస్టల్ ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్. ఇటీవల గాడుపు దుమారానికి డైనింగ్ హాల్ పైకప్పు విరిగిపడిన వార్త తెలిసి వాటిని సందర్శించి వెంటనే మరమ్మతులు చేయాలని డి ఇ విద్యాసాగర్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల కాంగ్రెస్ నాయకులు కొక్కుల నరేష్ , వేముల అరుణ్ కుమార్ లు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చిలుక మధుసూధన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన గౌడ సంఘం సభ్యులు



అబ్దుల్లాపూర్ మెట్ జూలై 17(తెలంగాణ పత్రిక):-అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం సభ్యులు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ భాస్కరాచారి ని బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన గౌడ సంఘం కార్యవర్గాన్ని చిలుక మధుసూదన్ రెడ్డి అభినందించడం జరిగింది.అనంతరం గౌడ సంఘం కి కమ్యూనిటీ హాల్ కావాలని కోరగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరు చెప్పిస్తానని చిలుక మధుసూదన్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిగారిపై జగదీశ్ రెడ్డి మాటలు సిగ్గుచేటు

- కళ్ళు ముసకపోయిన జగదేశ్ రెడ్డి కళ్ళు తెరచి, మంత్రి పొంగులేటి జీవిత చరిత్ర తెలుసుకో



తెలంగాణ పత్రిక జులై 17 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :గౌరవ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిపై,జగదీశ్ రెడ్డి స్థాయి దిగజార్చుకుని మాట్లాడిన మాటలు సిగ్గు చేటని తిరుమలాయపాలెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లంజపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. జగదీష్ రెడ్డి శాసనసభ్యుడై ఉండి,గౌరవ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై నోరు పారేసు కోవడం ఆయన స్థాయిని ఆయనే దిగజార్చు కోవడం తప్ప, వేరే పనేం లేదని అన్నారు. ఇలాంటి అహంభావం ధోరణి ఉండటంవలనే రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠమే చెప్పారని గుర్తుచేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో,ఇందిరమ్మ ప్రభుత్వంపై,మంత్రులపై, ఎమ్మెల్యేలపై అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ విమర్శలు చేయడమే లక్ష్యంగా,నీచమైన ధోరణి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలకు అన్ని తెలుసు అని, మీరెన్ని కపట నాటకాలు ఆడిన తగిన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారని హేళన చేశారు.పొంగులేటి సేవా గుణం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని,కళ్ళుమూసకపోయిన జగదీశ్ రెడ్డి,కళ్ళు తెరిచి పొంగులేటి చరిత్ర తెలుసుకోవాలని దుయ్యబట్టారు.నోరు అదుపులో పెట్టుకో లేదంటే...ఖబర్దార్ జగదీశ్ రెడ్డి అంటూ శ్రీనివాస్ హెచ్చరించారు.

## వాహనాల వేలం ప్రభుత్వం నకు తొమ్మిది లక్షల డెబ్బై రెండు వేల ఆదాయం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూలై 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గురువారం రోజున ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ గూడూరులో, మహబూబాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి. కిరణ్ ఆధ్వర్యంలో, వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వాహనాల బహిరంగ వేలంలో ప్రభుత్వానికి అమ్మకం ద్వారా 8,28,700/- రూపాయలు, దీనికి గాను జి.ఎస్.టి. రూపంలో 1,43,928/- రూపా యలు. మొత్తంగా 9,72,628/- రూపాయలు ప్రభుత్వానికి రాబడి వచ్చింది. ఈ బహిరంగ వేలం కార్యక్రమంలో గూడూరు, చెన్నారావు పేట, నర్సంపేట, వర్ధన్నపేట, మహబూబాబాద్ కి చెందిన సుమారు 70 మంది వ్యక్తులు పాల్గొని, బహిరంగ వేలం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, బి. కిరణ్, గూడూరు సిఐ ఎన్. బిక్షపతి, ఎస్సై ఎస్. రాజేశ్వరి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పత్తి పంటను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ బీర్పూర్ మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి



బీర్పూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) జూలై 17 :బీర్పూర్ మండలం తుంగూర్ గ్రామంలో వ్యవసాయ అధికారి పత్తి పొల సందర్శనలో పంట ఆరోగ్యాన్ని అంచనా వేసి రైతులకు ఉత్తమ పద్ధతులపై సలహా ఇవ్వడం, తెగుళ్ళు లేదా వ్యాధుల వ్యాప్తి వంటి ఏవైనా సమస్యలను పరిష్కరించడం వంటివి సూచనలు సందర్శనలో అధిక సాంద్రత కలిగిన నాటడం వ్యవస్థలు , పత్తి దిగుబడి ,నాణ్యతను మెరుగుపరచడానికి ఉద్దేశించిన ఇతర సాంకేతికతల గురించి చర్చించారు.ఆకు ఆరోగ్యం, కాయల అభివృద్ధి , పోషక లోపాల సంకేతాలను పరిశీలించడం జరుగుతుంది. రైతులకు తగిన పురుగుమందులు లేదా శిలీంద్రనాశకాలు వంటి తగిన పరిష్కారాలపై సలహా ఇచ్చారు.పురుగుమందుల వాడకం ,పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్మెంట్ వ్యూహాల గురించి చర్చించవచ్చు.ఉదాహరణకు, గులాబీ రంగు కాయ పురుగు సమస్య అయితే, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రకారం పసుపు,నీలం రంగు స్టిక్కీ ట్రాప్‌లు, వేప నూనె లేదా నిర్దిష్ట రసాయన చికిత్సలను ఉపయోగించడం వంటి చర్యలను సూచించవచ్చు.

## చింతలపల్లి గ్రామములో లో దొంగల హల్చల్ రామచంద్రు, నాగలక్ష్మి దంపతుల ఇంట్లో పగలగొట్టి ఉన్న బీరువా

- ఎవరూ లేని ఇంట్లో 70,000 చోరీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి అరురి రవి (తోరూర్రు జులై 17):ఎవరూ లేని సమయంలో తాళాలు పగలగొట్టి బీరువాలో నుండి 70 వేల రూపాయలు చోరీకి పాల్పడిన సంఘటన మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు మండలం చింతలపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన యసారపు రామచంద్రు, నాగలక్ష్మి దంపతులు సోమవారం పెద్ద ముప్పారం గ్రామానికి నడిపి బిడ్డ భూపతి సత్తమ్మ ఇంటికి వెళ్లగా, ఇంట్లో ఎవరూ లేని అవకాశం తిసుకున్న దుండగులు తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాలో ఉంచిన రూ.70,000 నగదును అపహరించారు. గురువారం గ్రామస్థులు ఇంటి తాళం పగిలి ఉండటాన్ని గమనించి బాధితులకు సమాచారం అందించారు. వెంటనే స్వగ్రామానికి చేరుకున్న రామచంద్రు దంపతులు బీరువా పగలగొట్టి డబ్బు అపహరించిన విషయాన్ని గుర్తించారు. ఈ డబ్బును భూమి చదును కోసం అప్పుగా తీసుకున్నామని వారు వాపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. బాధితుడి రామచంద్రు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు.

## “ సదాశివనగర్ మండలంలో పర్యటించిన కలెక్టర్

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలి
- ప్రతి వర్షపు నీటిచుక్క ఒడిసి పట్టాలి







ఎల్లారెడ్డి, జులై17(తెలంగాణ పత్రిక):ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద రైతులు,ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా సమగ్ర విచారణ చేయడం జరుగుతుందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వన్ తెలియజేశారు.గురువారం సదాశివనగర్ మండలం కమ్మాజివాడి శివారులో సాగుకు యోగ్యత లేని భూముల ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం జరిగింది.వజ్జెపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలించి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని, తక్కువ ఖర్చుతో ఇళ్లనిర్మాణ విధానాన్ని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు.ఇళ్లనిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌యాప్‌లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వం సహాయం వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.నిర్మాణ దశలను బట్టి దశలవారీగా లబ్ధిదారులకు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ చేస్తాన్నారు.పద్మావజీవాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వనమహోత్సవంలో కలెక్టర్ పాల్గొని,మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవం కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా,పర్యావరణ పరిరక్షణకు ఒక బాధ్యతగా భావించాలని చెప్పారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా,వాటిని సంరక్షించేందుకు కృషి చేయాలని కోరారు.అనంతరం పాఠశాల చెందిన విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనందుకు వారిని సన్మానించడం జరిగింది.సదాశివనగర్ గ్రామంలో వర్షపు కుంట వద్ద మొక్కలు నాటి నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని,వర్షకాలంలో పడిన ప్రతీ నీటి చుక్కను వృథా పోనియకుండా భూమిలో ఇంకే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తెలిపారు.మనదేశం,మన రాష్ట్రం వ్యవసాయ అధారిత ప్రాంతం కావడంతో ప్రతి సంవత్సరం పడే వర్షాల కంటే ఎక్కువ నీటిని వాడుకోవడం జరుగుతుందని అన్నారు.దీని వల్ల రాను రాను భూగర్భ జలాలు అడుగంటి రాబోయే తరానికి నీరు లేకుండా పోయే ప్రమాదం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్,డివిజన్ అధికారిని వీణ, పంచాయతీ అధికారి మురళి, హౌసింగ్ అధికారి విజయపాల్ రెడ్డి,జిల్లా విద్యాధికారి రాజు,తహసిల్దార్ సత్యనారాయణ,ఎంపీడీఓ సంతోష్ కుమార్,మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి,ఎంపీఓ సురేందర్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ దివ్య నాయన ఆధ్వర్యంలో వైద్య శిబిరం



చర్ల జులై 17(తెలంగాణ పత్రిక) :చర్ల మండలం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న బూరుగుపాడు గ్రామంలో డాక్టర్ దివ్య నాయన ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అక్కడి పాఠశాలలో ఉన్న పిల్లలకు సికిల్ సెల్ అనిమియా పరీక్షలు నిర్వహించారు.ఈ హెల్త్ క్యాంప్ లో సాధారణ వ్యాధులకు మందులు ఇచ్చినఅనంతరం గృహాలు సందర్శించి డ్రై డే కార్యక్రమం నిర్వహించారు.రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీళ్లు నిల్వలేకుండా చూసుకో వాని,దోమ తెరలను వినియోగిం చుకోవా లని,ఎల్లపుడు పరిశుభ్రంగా నీటిని తీసుకో వాలని, నిల్వ ఉన్న నీళ్లలో టేమోపాస్ ద్రావణాన్ని చల్లాలని, ఆశా కార్యకర్తకు సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికెల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య నాయన, హెచ్ఈవో బాబురావు, తిరుపతమ్మ ఎమ్ పీ హెచ్ ఎస్ ముత్తమ్మ, ఏఎన్ఎమ్,ఆశా కార్యకర్తలు రాజీ, రాంబాయి, సీతమ్మ, ముత్యాలక్క తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోటే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగయ్య అన్నారు



తెలంగాణ పత్రిక జూలై 17రాయికోడ్ మండల :పరిధిలో మైబాద్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అన్యాయం చేయడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలోనే . ఇందిరమ్మ ఇండ్లు 500 గ్యాస్ రైతు భరోసా మహిళలకు ఒక మహిళ కోటి మంది మహిళలతో చేయడమే ప్రభుత్వం లక్ష్యమని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషితోటి అందోల్ నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు

## లోపలి కోట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు





సదాశివపేట,జూలై 17, (తెలంగాణ పత్రిక ): గురువారం నాడు లోపలి కోట పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు ఊరేగింపు నిర్వహించారు. మహిళలు బోనాలకు పూజలు నిర్వహించిన అనంతరం బోనాలను ఊరేగింపుగా గాంధీ చౌక్ మీదుగా దుర్గమ్మ మందిరం వరకు నిర్వహించారు. అనంతరం దుర్గమ్మ మందిరంలో అమ్మవారికి పూజలు నిర్వహించి నైవేద్యాల సమర్పించి మొక్కులు తెచ్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి పట్టణ అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం, గడిల గణేశం, పోల మనోహర్,పోల వెంకటేశం, నాగారం గోపాల్,గోనె శంకర్, మద్దెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు




జన్నారం భోజనపు సురేందర్ జూలై 17 (తెలంగాణ పత్రిక): ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను అప్రతిష్ట పాలు చేసే విధంగా వాట్సాప్ గ్రూప్ లలో పోస్ట్ చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జన్నారం మండలం నాయకులు కోరారు. గురువారం వారు జన్నారం పోలీస్ స్టేషన్ లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య, మామిడిపల్లి ఇందయ్య, దుమల్ల రమేష్, బాదావత్ సుధాకర్ నాయక్, నందు నాయక్, పాదం రాకేష్, మందాడి నరేశ్వర్, షాకీర్ అలీ, జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం గోపురం చెక్కుతూ ఆలయ శిల్పి మాయం

- ఆలయ సమీపంలోనే సమాధి అయిన శిల్పి తల్లి.
- ఇందూరు కంఠాభరణంగా విరాజిల్లుతున్న నీల కంఠేశ్వరాలయం
- 1400 ఏళ్ల చరిత్ర కలిగిన మహిమాన్విత శైవ క్షేత్రం.









నిజామాబాద్ బ్యూరో, నిజామాబాద్ :పరమేశ్వరునికి అనేక నామాలున్నాయి,కానీ అక్కడ నీల కంఠునిగా కొలువుదీరాడు,శాతవాహనుల కాలం నాటి రెండవ పులకేశి నిర్మించిన ఆలయం జైన ఆలయంగా ఆపై కాకతీయుల కాలంలో శివాలయంగా రూపాంతరం చెందింది.ఈ ఆలయం శిఖర గోపురం ఏర్పాటు చేస్తున్న సమయంలో శిల్పి ఎందుకు మాయం అయ్యాడు,అతని తల్లి కూడా అప్పుడే కొడుకు అయిన ఆ శిల్పి ని చూడగానే సమాధి ఎందుకు అయ్యింది,నిత్య నీరాజనాలు అందుకుంటున్న ఆ దివ్యాలయం నీల కంటేశ్వరల్ ఆలయం వైభవంపై తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం.నిజామాబాద్ గా పిలుచుకునే పూర్వపు ఇందూరు నగరంలో శ్రీ నీల కంటేశ్వరాలయం అత్యంత పురాతనమైనది.ఈ ఆలయాన్ని 1400 ఏళ్ల క్రితం శాతవాహన రాజైన రెండవ పులకేశి నిర్మించినట్టు చారిత్రక ఆధారాల ద్వారా తెలిసింది.ఆపై జైన మతాన్ని స్వీకరించిన అనంతరం ఈ ఆలయాన్ని జైన ఆలయంగా తీర్చిదిద్దినట్టు ప్రతీతి,అనంతరం కాకతీయుల రాజులు ఈ ఆలయాన్ని శివాలయంగా మార్చినట్టు చరిత్రపుటల ద్వారా అవతమవుతోంది,రెండవ పులకేసి నాటి ఆలయంలో స్వయంభూ శివలింగం విష్ణువు నాభి నుంచి ఉద్భవించిన బ్రహ్మ ఉండడం గమనించి నీలకంఠేశ్వరాలయముగా మలిచారు.ఆలయ చరిత్రానుసారం ఈ ఆలయ శిఖరం మాఘశుద్ధ సప్తమి నాడు రథసప్తమి పర్వదినాన జరిగినట్లు తెలుస్తోంది,ఈ విషయానికి సంబంధించి ఒక పురాణ గాథ ఒకటి ప్రచారంలో ఉంది.శిఖర స్థాపన రోజు శిల్పి తనకోసం భోజనం (సద్ది) తీసుకొచ్చిన తన తల్లితో ఒక రహస్యం చెప్పాడట. తాను శిఖర స్థాపన చేస్తున్నాను కాబట్టి భోజనం పెట్టేసి వెనుతిరగకుండా వెళ్లాలని తన తల్లికి సూచించాడట,పుత్రవాత్సల్యంతో కొద్ది దూరం వెళ్ళాక తల్లి శిఖరం వైపు చూసిందట.అంతే అకస్మాత్తుగా శిల్పి అదృశ్యం కావడం కొద్ది దూరం వెళ్ళాక తల్లి నిలబడ్డ స్థానంలోనే సమాధి కావడం ఏకకాలంలో జరిగాయట,ఈ ఘటన జరిగాక ప్రతి రథసప్తమి నాడు తాను రథంపై ఆలయం నుంచి ఊరేగింపుగా వెళ్లి తన తల్లి సమాధిని సందర్శిస్తానని శిల్పి అశరీర వాణి తన వంశీకులకు కలలో కనిపించి చెప్పారట,ఇప్పటికీ ఏటా రథసప్తమి నాడు రథం ఊరేగింపు వైభవంగా నిర్వహిస్తున్నారు, ఆలయం నుంచి ప్రారంభమయ్యే రథాన్ని భక్తులు తాళ్లు కట్టి లాగుతారు,ఆలయానికి సమీపంలో రోడ్డు మధ్యలో ఉన్న శిల్పి తల్లి సమాధి వరకు రథం ఊరేగింపు ఉంటుంది,అక్కడి నుంచి మళ్లీ ఆలయానికి చేరుకుంటుంది,ఇందుకోసం ఆలయ నిర్వాహకులు ఇటీవలే 50 లక్షల పైగా ఖర్చుపెట్టి ప్రత్యేకంగా రతాన్ని తయారు చేయించారు.గర్భాలయానికి ముందు ప్రధాన ద్వారం పైన విఘ్నేశ్వరుని మూర్తి ఉంటుంది,ఆ వినాయకుని ఆశీస్సులతో భక్తులు ముందుకు సాగుతారు,ఆ ప్రధాన ద్వారం కూడా పురాతన కళావైభవాన్ని చాటడం చెప్పుకోదగ్గ విషయం,పరమ శివుడు దర్శనం ఇచ్చే ఈ గర్భాలయంలోనే శ్రీ మహా విష్ణువు కూడా దర్శనం ఇస్తాడు.మరోవైపు విష్ణుమూర్తికి సపర్యలు చేస్తున్న శ్రీ మహాలక్ష్మి వార్ల విగ్రహాలు సైతం దర్శనం ఇచ్చి భక్తి భావాన్ని పెంచుతాయి,శ్రీ మహా విష్ణువు కూడా ఉండటంతో ఈ ఆలయం శివ కేశవ క్షేత్రంగా కూడా పిలవబడుతుంది.అత్యంత మహిమాన్వితమైన పుణ్యక్షేత్రంగా ఉన్న శ్రీ నీల కంటేశ్వరాలయంలో జైన ఆర్య శిల్ప కళా కౌశల అపురూప ఆలయం,ఆలయం అంతా మనోహరమైన స్థంభాలు కట్టడాలతో అందంగా ఆహ్లాదకరంగా ఉండటం విశేషం.ప్రతి సోమవారంతో పాటు నిత్యం శంభో శివ శంభో అంటూ భక్తులు పెద్ద సంఖ్యలో పరమేశ్వరుని దర్శించుకుంటూ భక్తి పారవశ్యంలో మునిి తేలుతున్నారు,ఇందూరు శ్రీ నీల కంటేశ్వారాలయం వివిధ దేవతా మూర్తుల నిలయంగా భాసిల్లుతోంది.ప్రధాన ఆలయంలో స్వామి వారికి ఎదురుగా భారీ ఆకారంలో సిరా రూపంలో ఉన్న నందీశ్వరుడు దర్శనం ఇస్తాడు.పరమశివుడు ఎల్ల వేళలా అంటిపెట్టుకుని ఉండే నందీశ్వరుడు శివునికి ఎంతో ప్రీతి పాత్రుడని శివ పురాణం చెబుతోంది,ఆ కారణంగానే ఆ నందీశ్వరునికి తమ కోర్కెలు నివేదించుకుంటే ఆ స్వామి వారికి నంది చెరవేస్తుందని భక్తులు విశ్వసిస్తారు.లోపలికి వచ్చే ద్వారం వద్దే ఉండటంతో భక్తులు నందీశ్వరుని చెవిలో అట్టి కోరికలు శివునికి చెప్పాలని చెప్పి ముందుకు సాగుతారు.గర్భాలయం బయట ఎడమ వైపున పార్వతి అమ్మవారి అపురూప దర్శనం కలుగుతుంది.సర్వాలంకిత శోభితురాలైన ఆ తల్లి సకల భాగ్యాలనిచ్చే చల్లని తల్లిగా విరాజిల్లుతోంది.పసుపు ముఖారవిందంతో దర్శనమిచ్చే ఆ పార్వతీ మాత వల్లే ఇందూరులో పాడి పంటలు చల్లగా ఉంటాయని అందరూ విశ్వసిస్తారు.మూడు ఎకరాల సువిశాల ప్రాంగణంలో ఉండే ఈ ఆలయంలో ఉత్తర దిక్కున భారీ పుష్కరిణి దర్శనమిస్తుంది.ఈ కోనేరులోనే నాడు రాజులు రాణులు భక్తులు పుణ్య స్నానం ఆచరించే వారిని చెబుతారు.భక్తుల పూజలతో పునీతం అవుతున్న పుణ్యధామం శ్రీ నీల కన్టేశ్వరాలయం,భక్తుల కొంగు బంగారమై దివ్య ధామంగా విరాజిల్లుతోంది.ఇందూరులో ప్రాచీన ఆలయాలు అనేకం ఉన్నాయి,అందులో నగర నడి ఒడ్డున ఉంటుందీ ఆలయం.ఈ గుడి పేరుతోనే ఆ ప్రాంతానికి కంటేశ్వర్ అని కూడా పేరొచ్చింది.ఈ ఆలయానికి వెళ్ళు మార్గాలుసికింద్రాబాద్ కాచిగూడ ల నుంచి నిజామాబాద్ కు రైలు మార్గం ఉంది.ఎంబీబీఎస్ జేబీఎస్ బస్టాండ్ లు వరంగల్ కరీంనగర్ ఆదిలాబాద్ నలుమూలల నుంచి నిజామాబాద్ కు బస్సు మార్గం ఉంటుంది.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# పెద్ద దుబ్బతండ అంగన్వాడీ కేంద్రం

■ అద్వానంగా మారిన అంగన్వాడి కేంద్రం



**తెలంగాణ పత్రిక ప్రతినిథి అరురి రవి(తొర్రూరు, జూలై 17) :**అంగన్వాడి కేంద్రంలో ఆయా లేక అధ్వానంగా మారిన సంఘటన మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని పెద్ద దుబ్బ తండా అంగన్వాడి కేంద్రంలో గురువారం మధ్యాహ్నం 12 గంటలైనా ఒక్కరు కూడా పిల్లలను తీసుకురాలేదు. అంగన్వాడి టీచర్ కేంద్రం వద్ద కూర్చొని కాలయాపన చేస్తుండగా, అంగన్వాడి ఆయా రాకపోవడంతో కేంద్రం మొత్తం చెత్తచెదారుతో ముడిపడి ఉంది. పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపే విధంగా కేంద్రం అస్వచ్ఛంగా ఉండటం, వారికి సరైన పోషకాహారం, శుభ్రమైన వాతావరణం లేకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా క్లస్టర్ సూపర్వైజర్ కూడా సరైన చర్యలు తీసుకోకపోవడంపై ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన సీడీపీఓ కమలాదేవి మాట్లాడుతూ,అంగన్వాడి టీచర్‌పై మెమో జారీ చేస్తామని, ఆమెకు 15 రోజుల జీతాన్ని నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల చిన్నారుల భద్రత, అభివృద్ధిపై ప్రభావం పడుతోందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ఇల్లందులో జరిగిన ఇందిరా మహిళాశక్తి సంబురాలు బహిరంగసభలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి, సీతక్క లతో కలిసి పాల్గొన్న

■ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల




**కొత్తగూడెం ఆర్ సి జూలై 17 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఇల్లందు పట్టణంలో గురువారం జరిగిన, ఇందిరా మహిళాశక్తి సంబురాల్లో,భాగంగా జరిగిన బహిరంగసభలో,రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూర్య (సీతక్క), లతో పాటు,రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు లబ్దిదారులకు రేషన్ కార్డులు పంపిణి, ఇళ్ళ పట్టాల పంపిణి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బహిరం గసభలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో,కొత్వాల, తోపాటు,ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ రాహుల్, జిల్లా ఎస్పీ, రోహిత్ రాజ్, అడిషనల్ కలెక్టర్ విద్య చందాన, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, డీసీసీబీ,డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై,వెంకటేశ్వర్లు,పలువురు అధికారులు, సొసైటీ చైర్మన్లు పాల్గొన్నారు.

# యువకుని దారుణ హత్య





**వెల్గటూర్ జూలై 17(తెలంగాణ పత్రిక) :**వెల్గటూర్ మండల కేంద్రంలో పాత వైన్స్ దగ్గర తీసుకెళ్లి దారుణంగా హత్య చేశారు. స్థానికుల సమాచారం ప్రకారం వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామానికి చెందిన సల్లూరి మల్లేష్ (25)ను విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేశారు. హత్యకు గల కారణం ప్రేమ వ్యవహారమని స్థానికులు అనుమానిస్తున్నారు.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## పేద మహిళ వైద్యం కోసం చట్ల ఉమేష్ ఆర్థిక సహాయం





**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ జులై 17:-**బోథ్ మండల కేంద్రం లోని 1వ వార్డు కు చెందిన షేక్ సాబ్ డ్రైవర్ కూతురు లీవర్ కు సంబందించిన వ్యాధితో నిజామాబాద్ హాస్పిటల్ లో ప్రాణాలతో పోరాడుతున్నారు. దింతో విషయం తెల్సుకున్న సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్ స్పందించి ఆమె వైద్య ఖర్చులకోసం తనవంతుగా రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు.

## గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**గిరిజన సంఘం రాష్ట్ర కో కన్వీనర్ జబ్బర్**




**కామారెడ్డి ,జూలై 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా కేంద్ర ంలోని స్థానిక కార్యాలయంలో మదినబాంత గిరిజన సంఘం ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి ఎన్నికలకు వచ్చిన తర్వాత సంస్థ గత స్థానిక ఎన్నికలకు రావాలని పారి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇంప్రూవ్మెంట్ చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు రాబోయే రోజుల్లో గిరిజన్లో గనుక 12 శాతం రిజర్వేషన్ కల్పించకపోతే తీవ్ర ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు అలాగే గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు పిలిపిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సాయిరాం నాయక్ నర్సింలు నాయక్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి



**జన్నారం జూలై 17 భోజనపు సురేందర్ (తెలంగాణ పత్రిక):**రైతులు పంటలలో సస్యరక్షణ చర్యలను తప్పకుండా తీసుకోవాలని జన్నారం మండలంలోని పొన్కల్ క్లస్టర్ ఏఈవో త్రిసంధ్య కోరారు. గురువారం పొన్కల్ గ్రామ శివారులో రైతులు పొలాల్లో వేసిన ఆయిల్ ఫామ్, జొన్న, మొక్కజొన్న పంటలను ఆమె పరిశీలించారు. అనంతరం రైతులకు పలు సూచనలు చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో పొలాల్లో గడ్డి, కలుపు మొక్కలు పెరిగే అవకాశం ఉందని, వాటిని ఎప్పటికప్పుడు తీసివేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలి

■ జిల్లా కోశాధికారి నాగమల్లయ్య డిమాండ్



**తెలంగాణ పత్రిక ప్రతినిథి అరురి రవి (తొర్రూరు జులై 17 ):** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పీజీ హెడ్మాస్టర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలంటే బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేయాలని టీఎస్‌యుటిఎఫ్ జిల్లా కోశాధికారి కొండ నాగమల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టీఎస్‌యుటిఎఫ్ తొర్రూరు మండల శాఖ నిర్వహించిన సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు పాఠశాలలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల జీతాలను 010 హెడ్ కింద మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మెడికల్ రియింబర్స్‌మెంట్ సౌకర్యాన్ని కల్పించడంతో పాటు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులకు 5,571 పోస్టులను మంజూరు చేసి, బీఈడీ, డీఈడీ అర్హతలున్న ఉపాధ్యాయులకు ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రఫీ, ఉపాధ్యక్షులు చైతన్య, మల్లయ్య, మండల కార్యదర్శి శంకర్, మధు, వెంకటయ్య, మహేష్, మహేందర్, చిత్రాంజలి, శేషు, సమత, సంగీత, ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు, సుల్తానా, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సఖి సేవలపై సమీక్ష అతివరకు ఆపద కాలంలో అండగా ఉండాలని ఆదేశం

■ సఖి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ





**(తెలంగాణ పత్రిక) ఆదిలాబాద్ జిల్లా జూలై 17:** మహిళలపై జరుగు నేరాలకు అడ్డుకట్ట వేస్తూ వారికి అండగా ఉండాలని ఆదేశం. సఖి కేంద్రం ద్వారా పోలీసు సహాయం, న్యాయ సలహా, వైద్య సహాయం, తాత్కాలిక వసతి, కౌన్సిలింగ్ సేవలు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్. ఆపత్కాలంలో ఉన్న అతివలకు అండగా ఉండాలని సఖి కేంద్రం సిబ్బందికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టర్ చౌరస్తానందుగల సఖి కేంద్రాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. సఖి కేంద్రం ద్వారా మహిళలకు అందుతున్న సేవలపై సమీక్షించారు. ముఖ్యంగా ఆదిలాబాద్ సఖి కేంద్రం ద్వారా కుటుంబ కలహాలతో ఉన్న మహిళలకు మరియు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ సేవలు అందించబడతాయని, కౌన్సిలింగ్ ద్వారా సంపరిష్కారం కానీ సందర్భాలలో పోలీసు సహాయం మరియు న్యాయ సహాయంతో అతివలకు తగు న్యాయం చేకూర్చే సేవలు లభిస్తాయని ఎలాంటి ఆపద సందర్భంలోనైనా అతివలు సఖి కేంద్రాన్ని సంప్రదించిన యెడల వైద్య సదుపాయం మరియు వసతి సదుపాయం ఉంటుందని తెలిపారు. మహిళలు యువతులు చిన్నారులు ప్రతి ఒక్కరూ సఖి కేంద్రాన్ని యొక్క సేవలను ఆపద సమయంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు అత్యవసర సమయాలలో డయల్ 100 సేవలు లేదా సఖి కేంద్రం కై 181 నెంబర్ పై సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్ర నిర్వాహకులు మరియు ఆదిలాబాద్ ఒకటో పట్టణ సిఐ బి సునీల్ కుమార్, సఖి సెంటర్ సిబ్బంది లావణ్య, సంఘమిత్ర, అక్షయ్, నాగమణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐదు బంగారు పతకాలు సాధించడం కామారెడ్డి జిల్లాకే గర్వ కారణం

■ వి.విశ్వనాథం సెక్రటరీ కర్షక్ బి.ఎడ్ కళాశాల




**కామారెడ్డి ,జులై 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**తెలంగాణ విశ్వవిద్యాలయంలో నిన్నటి రోజున నిర్వహించిన రెండవ స్నాతకోత్సవంలో కామారెడ్డి కర్షక్ బి.ఎడ్ కళాశాల విద్యార్థులకు వరుసగా ఐదు విద్యా సంవత్సరాలకు గాను 2017,2018,2019,2020,2021 బి.ఎడ్ విభాగంలో టాపర్లు గా నిలిచి బంగారు పథకాలు సాధించడం జరిగింది,రాష్ట్ర చరిత్రలోనే ఏ యూనివర్సిటీలో కూడా ఐదు సంవత్సరాలు వరుసగా ఒకే కళాశాలకు ఇప్పటివరకు బంగారు పథకాలు రాలేదని,ఆ ఘనతను సాధించిన ఏకైక కళాశాలగా కర్షక్ బి.ఎడ్ కళాశాల నిలిచిందని అన్నారు.వీరికి గౌరవ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బంగారు పథకాలను అందజేయడం జరిగింది,దీనిని పురస్కరించుకొని నేడు కళాశాలలో బంగారు పతక విజేతలను ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ వి.విశ్వనాథం మాట్లాడుతూ బి.ఎడ్ విభాగంలో విశ్వవిద్యాలయ పరిధిలో అత్యుత్తమ ప్రతిభను కనబరచడమే కాకుండా వరుస సంవత్సరాలలో బంగారు పథకాలను సాధించడం జిల్లాకే గర్వకారణమని అన్నారు.సమాజానికి ఉపాధ్యాయుడు వెన్నుముక లాంటి వాడని అటువంటి ఉపాధ్యాయుడిని తయారు చేసే విద్య కళాశాలలు అత్యంత విలువైనవని అన్నారు. తెలంగాణ యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవంలో కూడా కర్షక్ బి.ఎడ్ విద్యార్థినికే బంగారు పతకం రావడం జరిగిందని అన్నారు,ఈ సందర్భంగా ఆయన బంగారు పథకాలను సాధించిన ఐదుగురు విద్యార్థులను కళాశాల యాజమాన్యంతో కలిసి ఘనంగా సన్మానించారు,బంగారు పథకాలు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ మా విజయం వెనుక కళాశాల అధ్యాపకులు,తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిదని నిష్కలంకమైన ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేస్తూ,ఉత్తమ పౌరులను తయారు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం పుండరీకా చారి, వీరయ్య,లక్ష్మయ్య,ప్రతాప్ రెడ్డి,జనార్దన్ రెడ్డి,పెంటయ్య,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.కె.రషీద్ అధ్యాపక బృందం కిషన్,డాక్టర్ బాలు,భీమాగౌడ్,మమత, తయ్యబ,బాబురావు,విద్యార్థులు పాల్గొన్నారు

# “మోదీ గిఫ్ట్” పేరుతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిల్ పంపిణీ

- అంబేద్కర్, మోదీ స్ఫూర్తిగా రాణించండి.
- ప్రజాసంగ్రామ యాత్రలో పేదల కన్నీళ్లను చూసిన.
- విద్యార్థుల మొట్ట మొదటి ఆస్తి
- సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోండి.
- హుజూరాబాద్ లో టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ.
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు





**హుజూరాబాద్ జూలై 17 (తెలంగాణ పత్రిక) :**ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయాలనే ఆలోచనకు కారణం ప్రజా సంగ్రామ యాత్రేనని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ప్రజా సంగ్రామ యాత్రలో కాళ్లకు చెప్పులు కూడా లేకుండా ఎంతో మంది పిల్లలు ఎండలో నడుస్తూ ప్రభుత్వ పాఠశాలలకు వెళుతున్న బాధాకరమైన దృశ్యాలను కళ్లారా చూశానని చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకునే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గురువారం రోజు హుజూరాబాద్ ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్ లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ తన చేతుల మీదుగా సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగావిద్యార్థులతో కలిసి నిర్వహించిన సైకిల్ ర్యాలీలో బండి సంజయ్ పాల్గొని కాసేపు సైకిల్ తొక్కారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు జిల్లా అదనపు కలెక్టర్ తోపాటు విద్యాశాఖ అధికారులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ విద్యార్థుల మొట్ట మొదటి ఇష్టమై ఆస్తి సైకిల్. ఆ ఆస్తిని నేను మీకు అందజేస్తున్నా. ఇది ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఇస్తున్న గిఫ్ట్. సక్రమంగా వినియోగించుకోండి. ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసం గొప్ప కార్యాన్ని చేయాలని ప్రధాని మోదీ పదేపదే స్పూర్తిదాయకమైన సందేశం ఇస్తుంటారు. అందులో భాగంగానే ఈరోజు ‘మోదీ గిఫ్ట్’ పేరుతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నాం. ఇప్పటికే కరీంనగర్, సిరిసిల్లలో సైకిళ్లను పంపిణీ చేశాం. గురువారం రోజు హుజూరాబాద్ లో పంపిణీ చేస్తున్నం. ఈ మూడు ప్రాంతాల్లో ప్రతి ఒక్క విద్యార్థికి సైకిల్ అందిన తరువాతే ఇతర నియోజకవర్గాల్లో పంపిణీ చేస్తాం. దాదాదాపు 20 వేలకుపైగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నాం. ఇది నా సొంత ఆస్తి కాదు. ప్రభుత్వ నిధులు కాదు. కొన్ని సంస్థలు, దయార్థ్ర హృదయులు ఇచ్చిన సీఎస్సార్ ఫండ్ తో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నా అని అన్నారు.

# భద్రతపై మహిళలకు భరోసా కల్పించడం కోసం షీ టీం ఏర్పాటు

■ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్











**నర్సంపేట జులై 17 తెలంగాణ పత్రిక :**నర్సంపేట డివిజన్ పరిది .లోని మహిళలు, విద్యార్థునులకు భద్రతపై భరోసా కల్పించడంలో భాగంగా నర్సంపేటలో ఏర్పాటు చేయడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. నర్సంపేట డివిజన్ పరిధిలో మహిళల భద్రత కోసం నర్సంపేట పట్టణ కేంద్రంలో పోలీస్ సిబ్బంది నివాస సముదాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన షీ టీం కార్యాలయాన్ని వరంగల్ లాంఛనంగా ప్రారంభించగా. నర్సంపేట షీ టీం విభాగం తొలి ఎస్.ఐగా నియమించబడిన స్వాతిని పోలీస్ కమిషనర్ మొక్కను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సంపేట నూతనంగా ఏర్పాటు చేసిన షీ టీం విభాగం నిర్వహించాల్సిసన విధులపై షీ టీం ఏసిపి సదయ్య పోలీస్ కమిషనర్‌కు వివరించగా, మహిళ, కాలేజీ,పాఠశాల విధ్యార్థునుల భద్రత కోసం షీ టీం తరుపున కాలేజీ విధ్యార్థునులు అకతాయిల నుండి తమకు తాము రక్షించుకొనేందుగాను షీ టీం ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫేన్స్‌లో భాగం విద్యార్థునులకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ అందించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మీడియాతో మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న నర్సంపేట పట్టణంలో పదుల సంఖ్యల ఉన్నత విద్యకు సంబంధించిన కళాశాలతో పాటు, చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో వివిధ అవసరాల కొసం నర్సంపేట నగరానికి వచ్చి పోయే మహిళలతో పాటు స్థానిక మహిళలు, విద్యార్థునులకు భద్రత కల్పించడం కోసమే నర్సంపేటలో షీ టీం విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రస్తుతం మూడు షీ టీంలు పనిచేస్తున్నాయని. ఎవరైన ఆకతాయిలు మహిళలను వేధించిన, లైంగిక వేధింపులు గురిచేసిన తక్షణమే నర్సంపేట టీం విభాగం ఫోన్ నంబర్ 8712552326 సమాచారం అందించాల్సి వుంటుందని. నర్సంపేటలో ఏర్పాటు చేసినట్లే రాబోవు రోజుల్లో జనగామ జిల్లా కేంద్రంలోను షీ టీంను ఎర్పాటు చేయడం జరుగుతుందని. అదే విధంగా అవకాశాన్ని బట్టి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరిన్ని షీ టీం బృందాలను ఎర్పాటు చేయడం జరుగుతుందని.ఈ కార్యక్రమములో ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్, నర్సంపేట,షీ టీం ఏసిపిలు రవీందర్ రెడ్డి, సదయ్య, వరంగల్ పోలీస్ కమిషనరేట్ షీ టీం సిఐ సుజాత, నర్సంపేట ఇన్స్‌స్పెక్టర్ రఘు, దుగ్గొండి సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ సాయిరమణ, నర్సంపేట డివిజన్ ఎస్.ఐలు ఇతర పోలీస్‌సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.నర్సంపేట, ఖానాపూర్, దుగ్గొండి పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపివరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం నర్సంపేట డివిజన్ పరిధిలోని నర్సంపేట,దుగ్గొండి, ఖానాపూర్ పోలీస్ స్టేషన్లతో పాటు, నర్సంపేట ఏసిపి, దుగ్గొండి సర్కిల్ పోలీస్ కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ అధికారులు పోలీస్ కమిషనర్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలిమచడంతో పాటు, స్టేషన్ పనీతీరూ, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారిని అడిగి తెలుసుకున్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# ఇరవై నాలుగు గంటల్లోనే కేసును చేదించిన పోలీసులు

■ ముగ్గురు నిందితుల అరెస్ట్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం, కేసముద్రం మండలం మర్రితండ చెందిన, వాంకుడోతు సునీల్ కొత్తగూడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ద్వితీయ సంవత్సరం పూర్తి చేశాడు. డిగ్రీ చదువుకోవడం కోసం కొత్తగూడ ప్రభుత్వ కాలేజీలో సర్టిఫికెట్లు తీసుకెళ్లడం కోసం రాగా, ఉపాధ్యాయులు గడువు ఇవ్వడం తో తిరిగి బస్సు కోసం అంగడి సెంటర్ వద్ద నీలబడగా, బండి మీద ఇద్దరు వ్యక్తులు వచ్చి మా నాన్నతో ఫోన్ మాట్లాడాలిని కోరగా, సెల్ ఫోన్ ఇవ్వగా ఫోన్ మాట్లాడకుండా ముందుకు వెళ్లాడు. నువ్వు బండి ఎక్కు నీకు అక్కడ ఇస్తాం మని చెప్పాగా, సునీలు బండి ఎక్కడం తో పెగడపల్లి వైపు తీసుకెళ్లారు.అడవిలోకి తీసుకెళ్లి సునీల్ ను



కొట్టుతుండగా, గొర్రెల కాపరి చూడగా వదిలేసి వెళ్లారు. కాపరి సాయంతో కొత్తగూడ చేరుకొని, కాలేజీ ఉపాధ్యాయునికి సమాచారం ఇవ్వగా, సునీల్ తండ్రి కి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న తండ్రి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి గొర్రెల కాపరిని విచారించగా, పెగడపల్లి గ్రామానికి చెందిన మడిపల్లి వినయ్, నర్సంపేట చంద్ర పల్లికి చెందిన భోగి రఘు, భానోజీపేట కు చెందిన పెరమండ్ల బాలాజీ లుగా ముగ్గురిని గుర్తించారు. ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ ఆధ్వర్యంలో, మూడు బృందాలుగా ఏర్పడి గాలింపు చేస్తుండగా, పొగళ్లపల్లి క్రాస్ వద్ద ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండడంతో అనుమానించి, అదుపులో తీసుకొని విచారించగా నిందితులు వీరేనని నిర్ధారించారు. వారి వద్ద నుండి ఒక టు వీలర్, సెల్ ఫోన్, బ్యాగు, నగదు వంద రూపాయలు స్వాధీన పరుచుకున్నారు. వినయ్ హనుమకొండ పోలీస్ స్టేషన్ లో గంజా కేసులో అరెస్టై కండిషన్ బెయిల్ పై తిరుగుతున్నాడు. గంజాయికి అలవాటు పడి ఇలాంటి సంఘటనకు పాల్పడుతున్నారు. ముగ్గురు పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు, సీఐ సూర్య ప్రకాష్, ఎస్సై కుశ కుమార్ లు తెలిపారు.

# అభివృద్ధి సోపానాలు,మనకు పెరుగాల్సింది సంస్కరంకవిఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,జూలై 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : మనిషి గొప్పవాడు కావాలని నిరంతరంకలలుకంటుంటాడు. ధనాశ కలిగినవాడు కుబేరు ణ్ని మించి పోవాలనుకుంటా డు. అధికారదాహం కలవాడు అత్యున్నతస్థాయి కుర్చీని ఆక్ర మించుకోవాలనుకుంటాడు. జ్ఞాని పరమజ్ఞానిగా, సాధకు డు సిద్ధుడిగా,శూరుడుయోధు డిగా, వైద్యుడు ధన్వంతరి సమంగా ఇలా ఉంటాయి ఆశ ల కలలు. కలలు వేరు, వాస్త వం వేరుధాన్యాన్ని సంచుల్లోనే ఉంచుకుని, పదింతల పంట కోసం కలలు కనడం ఎంతవ రకు సబబు, హలాలతో పొలా లు దున్ని భూమాతను నమ్ము కుని తగినంతగా కృషి చెయ్యా ల్సి ఉంటుంది.కలలు కృషితో జత కలిసినప్పుడే సత్ఫలితా లు లభిస్తాయి.ఉద్యోగి తన ప్రజ్ఞకు పదును పెట్టుకుంటూ, అంకితభావంతో పనిచేసినప్పు డే పదోన్నతులు లభిస్తాయి. తన కళ్లముందు తనకంటే వెన కవాళ్లు అభివృద్ధి సోపానాలు ఎక్కుతుంటే అసూయతోరగిలి పోవడం మన ఆరోగ్యానికే చేటు. అలాగే విద్యార్థులు కూడా. అమూల్యమైన సమయాన్ని ఆటపాటలు, వినోదాలతో వ్యర్థం చేసుకుంటే ఉత్తీర్ణతే కష్టం కావచ్చు. ఇక ఉన్నతశ్రేణికి అవకాశం ఎలా ఉంటుంది?గతించిన కాలం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కిరా దు. సర్వసమర్థుడైన భగవం తుడైనా కాలాన్ని వెనక్కి తిప్ప డు. కోట్లాదిరూపాయలుగుమ్మ రించినా గతించిన క్షణాల్ని తిరి గిపొందడం అసాధ్యం. కానీ, చాలామంది ఈ సత్యాన్ని గమనికలోకి తీసుకోరు.నేను చాలా తప్పులు చేశాను. తల్లి దండ్రుల్ని హింసలుపెట్టాను. ఒక్కసారి వారికి మళ్ళీ సేవలు చేసే అవకాశం ఇవ్వు భగ వం తుడా' అని ఎంత మొత్తు కు న్నా- పోయినవాళ్లు మళ్ళీ ప్రత్యక్షం కారు.సమయం మన చేతుల్లో ఉన్నప్పుడే సద్విని యోగం చేసుకోవాలి. ధనం పుష్కలంగా ఉన్నప్పుడే దానధర్మాలుచెయ్యాలి.యౌవనంలో ఉండగానే తీర్థయాత్ర లు చేయాలి. బాలుడిగా ఉన్న ప్పుడే శ్రద్ధగా విద్యాభ్యాసం చేయాలి. మనసు మనమాట వినే సమయంలోనే ఆధ్యాత్మిక సాధన చేయాలి. మంచి చెడు ల విచక్షణ కల్పించే జ్ఞానాన్ని సదారక్షించుకోవాలి.కుబేరుడు శ్రీనివాసుడికి రుణం ఇచ్చిన కథ ఉంది. అంతటి ధన సంప న్నుడూ ఎవరికీ ఎక్కడా దాన ధర్మాలు చేసిన కథలు కనిపిం చవు. అందువల్ల కుబేరుడికి భక్తులుండరు.సిరుల దేవత శ్రీమహాలక్ష్మినిఎందరోఆరాధిస్తారు. ఆ తల్లి చల్లనిచూపు పడితే చాలనుకుంటారు. ఎం దుకంటేఆమహాదేవిఅనుగ్రహమేఅమోఘదానంతోసమానం. ప్రపంచంలో కుబేర సమాను లెంతమంది ఉన్నాసత్కార్యా లు, దానధర్మాలు చేయనిదే వాళ్లకుగుర్తింపుఉండదు.కాబట్టి, తన సంపదనుపంచడంతో పాటు, తోటివారిని ఆదుకునే తత్వాన్ని పెంచుకోవాలిఅవధు లెరుగనిదాతఅనిపించుకోదగినవాడు భగవంతుడొక్కడే. ఆయనదాతలకేదాత.ఎదుగుదలను భౌతిక ంగా, సిరిసంపద లు, అధికారహోదాలకు, విద్యాధిక్యత, జ్ఞానసంపదకు ముడిపెట్టుకున్నంత కాలం మనిషి సత్యానికి దూరంగా ఉంటాడు. అసలు సత్యమే మిటంటే, మనలోని సంస్కా రం ఒక్కో మెట్టు ఎదగాలి. సంపూర్ణ సంస్కారవంతుడికి ఎవరి ఎదుగుదలపట్లా అసూ య, ద్వేషాలుఉండవు.తులసి మొక్క సర్వలోకపూజిత. అది ఎప్పుడూ చిన్నదిగానే ఉంటుం ది. తాడిచెట్టు చాలా ఎత్తుగా ఉంటుంది. కానీ,తులసిమొక్క పవిత్రత ముందు అది ఎందు కూ కొరగాదు. అభివృద్ధి సోపా నాలు ఎక్కడానికి ఆరాట పడ టంకంటేమనఅర్హతలుపెంచుకు నేందుకు కృషిచేయడం చాలాముఖ్యం. ఎవరో మనల్ని మించిపోతున్నారనే దుగ్ధ మన ఎదుగుదలకు ప్రధాన అవరో ధం కనుక, ఆ భావాన్ని మన లోకి రానివ్వకూడదు. మనం మనంగానే ఉండాలి. మనకు లభించాల్సినవి లభిస్తూనే ఉం టాయి. పెరగాల్సింది సంస్కా రం. మరేవీ కావు. ఇదే జీవన విజయసూత్రం.

# ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

■ పి డి ఎస్ యు ఆధ్వర్యంలో డీఈఓ రాజు కు వినతి

కామారెడ్డి ,జులై 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : పి డి ఎస్ యు కామారెడ్డి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డి ఈ ఓ కు వినతి పత్రం అందచేశారు ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు అనుముల సతీష్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా అధిక ఫీజులు చేస్తున్నాయన్నారు విద్యార్థులకు సరిపడా ఆటస్థలం లేకుండా ప్రయోగా శాలలు లైబ్రరీ లేకుండా



విద్యార్థులకు సరిపడా బాత్రూమ్స్ మరుగుదొడ్లు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా పాఠశాలలో నడిపిస్తున్నాయన్నారు మరికొన్ని పాఠశాలలు అపార్ట్మెంట్లలో కొనసాగుతున్నాయన్నారు ఇలాంటి పాఠశాలలకు గుర్తింపు రద్దు చేయాలి మరికొన్ని పాఠశాలలో పాఠశాల ఆవరణలోనే పుస్తకాలు డ్రెస్సులు ఇతర సామగ్రిని అమ్ముతున్నారు కార్పొరేట్ పాఠశాలలు గుర్తింపు లేకున్నా విద్యార్థులను అడ్మిషన్ చేసుకొని మోసం చేస్తున్నాయన్నారు సీబీఎస్ఈ ఐటిఐ జేఈఈ మెయిన్స్ కోచింగ్ ఇస్తామంటూ ప్రచారం చేసుకొని విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాల చర్యలు తీసుకోవలన్నారు లేకుంటే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పిడిఎస్యు కామారెడ్డి పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# మాలల ఐక్యమత్యంతో కేంద్రానికి దక్క కలిగేలా ఉద్యమిధం

పోతంగల్ తెలంగాణ పత్రిక జూలై 17 :మాలలు అందరూ ఐక్యమత్యంగా ఉండి ఐక్యమత్యంతోనే తమ బలం ఏమిటో చూపిద్దామన్నారు. ఐక్యమత్యంతోనే కేంద్రానికి దక్క తగిలేలా ఉద్యమాలు చేద్దామని మాల మహానాడు జిల్లా నాయకులు మిర్జాపురం సాయన్న, దండు భూమేష్, బేగారి రాములు అన్నారు. జూలై 27వ తేదీన బాన్సువాడ నియోజకవర్గం కేంద్రంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఉన్నందున గ్రామ ,గ్రామాన మాలల కాలనీకి వెళ్లి మాలలకు చైతన్యం పరిచి, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరుతూ, ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి గ్రామానికి వెళ్లి మాలలకు చైతన్యం చేస్తున్నారు. గ్రామీణ స్థాయి నుంచి హైదరాబాద్ వరకు ఉన్న మాలలు అందరూ చైతన్యం కావాలని అందులో భాగంగా గ్రామీణ స్థాయి నుంచి హైదరాబాద్ వరకు ఉన్న మాలలంతా ఒక తాటి పైకి వచ్చి ఒక పెద్ద సమావేశం ఏర్పాటు చేసి దాని







ద్వారా ఢిల్లీ పునాదులు కదేలా చేద్దామని పిలుపునిచ్చారు. మాలలు తలుచుకుంటే ఏమైనా సాధించవచ్చు అని అన్నారు. సోంపురు, టాక్లి, కొల్లూరు గ్రామాల్లో మాలల కాలానికి వెళ్లి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల సంగం దండు భూమేష్ బాల గంగారం బ్యాగరి రాములు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిపై జగదీశ్ రెడ్డి మాటలు సిగ్గుచేటు

■ తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం రాత్రింబగళ్ళు పనిచేస్తున్న మంత్రుల జోలికొస్తే తాటతీస్తామని నిప్పులు చెరిగారు

■ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

సత్తుపల్లి, జులై 17 (తెలంగాణ పత్రిక) :రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై జగదీశ్ రెడ్డి మాటలు సిగ్గుచేటు అని కాంగ్రెస్ పార్టీ గురించి నోటికొచ్చినట్టు మాట్లాడితే తాటతీస్తామని జగదీశ్వర్ రెడ్డిని తూర్పారబట్టారు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, గురువారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ జగదీశ్ రెడ్డి నీకు లాగా రౌడీ రాజకీయం, గుండాయిజం చేయటం ఎవరికి రాదు, సేవ చేయటం తప్ప నీకు లాగా బెదిరింపు రాజకీయాలు చేయటం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలియదన్నారు. మీరు మీ బిఆర్ఎస్ పార్టీ వాళు చేస్తున్న తప్పులను అరాచకాలు కప్పిపుచ్చుకోవటానికి,నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మిమ్మల్ని ప్రజలు క్షమించరని గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని హెచ్చరించారు. ఇలాంటి మాటలు వల్లే నోటి శుద్ధి లేకుండా ఇష్టం వచ్చినట్లు తప్పుడు ఆరోపణలు చేయటం వల్లే మీకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు రెండు సార్లు సిగ్గు చెప్పిన గాని ఇంకా సిగ్గు తెచ్చుకోలేదు, భవిష్యత్తులో మీకు ఇంతకంటే దౌర్భాగ్యస్థితి తెలంగాణ ప్రజలు ఇవ్వబోతున్నారన్నారు. పది సంవత్సరాలు పేద ప్రజల సొమ్ము అంతా దోచుకున్న నువ్వు, ఈరోజు మా మంత్రుల గురించి మా పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు ఎక్కడ ఉంది? అన్నారు. మంత్రిగా పనిచేసిన నువ్వు నీకు ఇంగిత జ్ఞానం కూడా లేదని ఎద్దేవ చేశారు. ప్రజాస్వామ్యంలో



ప్రజలు అన్నీ గమనిస్తున్నారని సిగ్గు లేకుండా మాట్లాడటం వలన తెలంగాణ ప్రజలు ఈ రోజు నిన్ను ఛీదరించుకునే పరిస్థితి తెచ్చుకున్నావు జగదీశ్ రెడ్డి అని నిప్పులు చెరిగారు. రాజకీయ లబ్ధి కోసం ఎంత నీచనికైనా ఒడిగట్టే నీలాంటి నాయకులు వల్లే మీకు ఈ దౌర్భాగ్యం దాపరించిందని తెలుసుకోవాలన్నారు. నిత్యం ప్రజల శ్రేయస్సు కోసం ప్రజల బాగోవుల కోసం భవిష్యత్తు కోసం ఆరాటపడుతున్న పొంగులేటి శీనన్న గురించి గానీ మా జిల్లా మంత్రులు గురించి గానీ కాంగ్రెస్ పార్టీ గురించి గానీ ఇప్పుడైనా భవిష్యత్తులో అయినా మళ్లీ నీ నోటి నుంచి మాట్లాడితే కఠిన చర్యలను ఎదురుకోవాల్సి ఉంటుందని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దంపతులు హెచ్చరించారు. మీకు, మీ పార్టీకి, మీ నాయకులకి మతిబోయి 18 నెలలు అవుతుందని మీ మతిబోయిన మైండ్ తో ఏం జరుగుతుందో ఏం జరగబోతుందో తెలుసుకోకుండా గుడ్డెద్దు చేలో పడ్డట్టు సంస్కారహీనంగా మాట్లాడితే మీ భవిష్యత్తు మీ బతుకు కూడా అంతే ఉంటుందని గ్రహించండి అని వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం రాత్రింబగళ్ళు నిద్రాహారాలు లేకుండా ప్రజల మధ్యనే ఉంటూ అభివృద్ధి, సంక్షేమం, కోసం అహర్నిశలు కృషి చేస్తుంటే ఓర్వలేక అసత్య ఆరోపణలు చేయటం సిగ్గుచేటని పేర్కొన్నారు.

## సదాశివపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అకస్మాతి తనిఖీ చేసిన అవినీతి నిరోధక శాఖ





సదాశివపేట ,జూలై 17, ( తెలంగాణ పత్రిక ) : సదాశివపేట పట్టణంలో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తనిఖీ చేసిన అవినీతి నిరోధక అధికారులు సోదాలు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ నేతృత్వంలో సిఐలు రమేష్, వెంకటేశ్వర్లు కార్యాలయానికి చేరుకుని తనిఖీలు ప్రారంభించారు. తనిఖీలు ప్రారంభంలో కార్యాలయంలో నలుగురు డాక్యుమెంట్ రైటర్లు సబ్ రిజిస్టర్ సహా అధికారులు ఉన్నారు. వారిని ఏసీబీ అధికారుల ప్రశ్నిస్తూ కార్యాలయంలో ఉన్న డాక్యుమెంట్లను పరిశీలిస్తున్నారు. దాదాపు 5 గంటలుగా తనిఖీలు కొనసాగుతుండగా ఏ విధమైన అవినీతి లావాదేవులు జరిగాయి అన్న కోణంలో ఏసీబీ అధికారులు ఆధారాలను సేకరిస్తున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాలసి ఉంది.

## జమ్మికుంట బిజెపి పార్టీలో వర్గ పోరు లేదు

■ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చెయ్యండి



జమ్మికుంట జూలై 17 (తెలంగాణ పత్రిక) : జమ్మికుంట పట్టణంలో బిజెపి వర్గ పోరు అనే విషయం నిన్న ఈటెల రాజేందర్ వర్గం సీక్రెట్ మీటింగ్ పెట్టుకుని వర్గ పోరు నడుస్తుందని తెలియజేశారు అసలు బిజెపి పార్టీలో వర్గ పోరూ అనేది ఉండదు కావల్చుకుని పార్టీని బదనాం చేయడానికి తప్ప మరొకటి ఏమీ లేదు పార్టీనీ నమ్ముకుని ఉన్న వ్యక్తులకు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న వ్యక్తులకు పార్టీ ఏదో ఒక రోజు గుర్తింపునిస్తుంది ఆనాడు నరేంద్ర మోడీ ఒక బీజేపీ పార్టీ కార్యకర్త అలాగే ఆయన కార్యకర్తగా ఉంటూ చాయ్ అమ్ముకునే వ్యక్తి కానీ ఈ రోజు ఆయన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాడు కాబట్టి ఈరోజు ప్రధానిగా అవకాశం ఇచ్చి పార్టీనీ ముందుకు సాగిస్తుంది అలాగే కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఒకనాడు బిజెపి కార్యకర్తగా పనిచేసే ఆ తర్వాత పార్టీని కార్యకర్తగా ఉంటూ ముందుకు సాగిస్తూ కెడీసీసీ మెంబర్ గా ఉండి ఆ తర్వాత కార్పొరేటర్ గా గెలిచి ఈనాడు ఒక కేంద్ర మంత్రిగా ఉన్నారు అంటే దీని అంతటికి కారణం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండటం కొత్త పాత అని తేడా ఏమీ లేదు పార్టీ జెండా కింద పార్టీ సిద్ధాంతాల కింద బిజెపి పార్టీకి అందరూ సమానులే ఈ విషయాన్ని ప్రతి ఒక్క కార్యకర్త గుర్తుపెట్టుకుని పార్టీ సిద్ధాంతాల కింద కట్టుబడి పని చెయ్యండి పదవులు అవే వస్తాయి అని వారు అన్నారు.ం

## సాగరాన్ని తలపిస్తున్న ధర్మసాగర్ రామాలయపు దారి

ధర్మసాగర్ జూలై 17 (తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో తేలికపాటి వర్షం పడితే ఎస్ బి ఐ రామాలయం దారి ధర్మసాగర్ చెరువును తలపిస్తుంది.వివరాల్లోకి వెళితే ధర్మసాగర్ మండల కేంద్రంలోని శివాలయం వెనక దారి కాస్త ముందు ఎస్ బి ఐ అతి కొద్ది దూరంలో రామాలయం ఎడమ వైపు గ్రామపంచాయతీ కార్యాలయం ఈ నాలుగు ప్రదేశాలలో రెండు ప్రదేశాలు ప్రజల ఆధ్యాత్మిక అవసరాలు తీర్చేవి కాగా మరో రెండు ప్రదేశాలు ప్రజల సామాన్య






ఆర్థిక అవసరాలు తీర్చేవిగా ఉన్నాయి. ఈ దారి ఎప్పుడు రద్దీగా జనాలతో కిటకిటలాడుతూ ఉంటుంది. అలాంటి నిత్య జనసంచారం ఉండే దారిలో చిన్నపాటి వర్షం పడితే నడిచే దారి చెరువును తలపిస్తూ ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుందనీ వర్షం పడినప్పుడు నిలువ ఉండే నీటికి జనాలు జారిపడిన దాఖలాలు ఉన్నాయనీ ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దారి గుంతలు పూడ్చి మరమ్మతులు చేపట్టి వర్షపు నీరు దారిలోనిలవకుండా చూడాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ం

## భవిత జూనియర్ కళాశాలఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ





సదాశివపేట, జూలై 17, (తెలంగాణ పత్రిక ) :సదాశివపేట భవిత జూనియర్ కళాశాలలో గురువారం నాడు ఘనంగా బోనాల సంబరాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజు మాట్లాడుతూ బోనాల పండుగ అనేది తెలంగాణ సంస్కృతికి సూచిక అని ఈ పండుగ వల్ల విద్యార్థులలో తెలంగాణ సంస్కృతి ఆచారాలను తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అందుకే ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా బోనాల సంబరాలను నిర్వహిస్తున్నాం అలాగే భవిత కళాశాల నుండి పురవీధుల గుండా దుర్గా భవాని మాతకు బోనాలను సమర్పించుకోవడం జరిగింది పోతురాజుల విన్యాసాలు విద్యార్థుల ఆటపాటలతో సంతోషంగా ఈ ఉత్సవాన్ని జరుపుకోవడం జరిగినది అని ఇది మన తెలంగాణ ఆచారమని పేర్కొన్నాడు ఈ కార్యక్రమంలో భవిత కళాశాల డైరెక్టర్ మధుకర్ రెడ్డి రాజు శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరంగం రవి అధ్యాపకులు మల్లేశం వీరన్న చారి గోపాల్ నీలోపత్తురెడ్డి కృష్ణ సుజాత సంతోషి విజయలక్ష్మి ఉమారాణి తేజస్విని మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా న్యాయ దినోత్సవం



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 17 :-బోథ్ మండల కేంద్రంలోని వాగ్దేవి జూనియర్, డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో న్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది కుమ్మరి విజయ్ కుమార్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయాన్ని గెలిపించడానికే చట్టాలు ఉన్నాయని అన్నారు. చట్టాలను ప్రతిఒక్కరు తెలుసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం న్యాయవాది విజయ్ కుమార్ ను కళాశాల యాజమాన్య, అధ్యాపక బృందం, విద్యార్థులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజశేఖర్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, యాజమాన్య సభ్యులు కుమ్మరి పోశెట్టి, ప్రవీణ్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

(తెలంగాణ పత్రిక జులై 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ) :ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పర్యటలనలో భాగంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈరోజు కూసుమంచిలో మహిళా శక్తి సంబరాల్లో పాల్గొని వెళ్తుండగా మద్దులపల్లి దగ్గర ఓ వ్యక్తి ప్రమాదానికి గురై రోడ్డు మీద పడి ఉన్నాడు. వెంటనే కాన్వాయ్ ఆపిన మంత్రి కారు దిగి అతన్ని పరామర్శించి, చికిత్స కోసం సమీపంలోని ఆస్పత్రికి తరలించాలని పోలీస్ అధికారులకు సూచించారు.

# శ్రీ దుర్గమ్మ తల్లి జాతర మహెూత్సవానికి మాజీ మంత్రి హరీష్ రావు ఆహ్వానం



సదాశివపేట,జూలై 17, ( తెలంగాణ పత్రిక ) :సదాశివపేట పట్టణంలో ఈ నెల 18 న అంగరంగ వైభవంగా జరిగే జాతర మహెూత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు హరీష్ రావు కు హాజరు కావాలని చింత సాయినాథ్ గారి ఆధ్వర్యంలో దుర్గ భవాని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు.హరీష్ రావు గారి నివాసం వెళ్లి ఆహ్వాన పత్రిక అందజేశారు.

# ప్రభుత్వా నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

- గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 17:ఇందిరమ్మ ఇండ్ల విషయంలో జిల్లా స్థాయి మొదలుకొని గ్రామ స్థాయి వరకు అధికారులు, సిబ్బంది ఎలాంటి విమర్శలు,ఆరోపణలకు తావు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గ్రౌండింగ్ మొదలుకొని ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పూర్తి పారదర్శకత ప్రదర్శించాలని చెప్పారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా, దామరచర్ల ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఎంపీడీవో, తహసిల్దార్, మండల ప్రత్యేక అధికారి , గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షించారు.లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని, ఇండ్లు నిర్మించుకున్న వారికి నిబంధనల మేరకు వివిధ స్థాయిలలో చెల్లింపులు చేయాలని, ఇళ్ల నిర్మాణంలో విమర్శలు,ఆరోపణలకు ఆస్కారం ఇవ్వవద్దని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు వారి ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలకు లోబడి ఇల్లు నిర్మించుకున్న వారికి మాత్రమే బిల్లుల చెల్లింపు జరుగుతుందని, ఈ విషయంలో లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరూ సహకరించాలని కోరారు.స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి ,డిసిఓ పత్యా నాయక్, తహసిల్దార్ జావహార్ లాల్, ఎంపీడీవో, గృహ నిర్మాణ ఏ ఏ లు తదితరులు ఉన్నారు.

# మండలంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తరుపున సభ్యత్వ నమోదు కార్యక్రమం




తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జూలై 17 :-విద్యారంగంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను డి ఏ లు పి ఆర్ సి వచ్చేటట్లు ప్రయత్నం చేస్తానని ఉపాధ్యాయులకు తెలపడం జరిగింది.జీవో 317 బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలపడం జరిగింది. పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతుల కొరకు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షించే లక్ష్యంతో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పనిచేస్తుందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత రాష్ట్ర ఉపాధ్యక్షులు వద్నపు, రాజశేఖర్ , ఆదిలాబాద్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు,చౌహాన్ సునీల్ ఇచ్చోడ మండల బాధ్యులు గోపాల్ మరియు శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

## చలో కలెక్టరేట్ ను మధ్యాహ్న భోజన కార్మికులు విజయవంతం చేయాలి




జన్నారం భోజనపు సురేందర్ జూలై 17 (తెలంగాణ పత్రిక): సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిర్వహించే చలో కలెక్టరేట్ ను మధ్యాహ్న భోజన కార్మికులు విజయవంతం చేయాలని సిఐటియు జన్నారం మండల అధ్యక్షులు అంబటి లక్ష్మణ్ కోరారు. గురువారం జన్నారంలో ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులను వెంటనే ఇవ్వాలన్నారు. అలాగే మెనూ చార్జీలను కూడా పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని శుక్రవారం చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నామని, దానికి అందరూ రావాలని ఆయన కోరారు.

# కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విదంగా పనిచేయాలి

- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్



తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 17:జిల్లాలో చింతపల్లి,దేవరకొండ పోలీసు స్టేషన్ లో పనిచేస్తున్న రాజారాం నాయక్,రవి నాయక్ లకు కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ పట్టీలు అందజేసి శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడుతూ పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. పోలీసు స్టేషనుకు వచ్చే పిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడుతూ సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తూ తమకు అప్పగించిన విధులను క్రమ శిక్షణతో బాధ్యతతో పని చేయాలని అన్నారు.అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందన అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సంఘం అధ్యక్షుడు జయ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడి కుటుంబానికి 50కేజీ ల బియ్యం అందచేత



ముస్తాబాద్ ప్రతినిధి జూలై 17(తెలంగాణ పత్రిక) :ముస్తాబాద్ మండల కేంద్రంలో ఇటీవలే గుండెపోటుతో మరణించిన మంగలి రమేష్ కుటుంబాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు పరామర్శించారు.ఆ నిరుపేద కుటుంబానికి జిల్లా నాయకులు శీలం రాజు ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని అందచేశారు.ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు మెరుగు అంజాగౌడ్,జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,కరుణాకర్,నాగరాజు,మంగలి బాలయ్య,శ్రీనివాస్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి

- పత్రిక ప్రచురణార్థం తేదీ 17/7 2025
- అవినీతికి కారణమైన మాజీ మేయర్ సునీల్ రావు ఆస్తులపై ఏసీబీ దాడులు చేయాలి సిపిఐ

కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 17:

కరీంనగర్ నగరంలో స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి జరిగిందని దీనిపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని, మాజీ మేయర్ సునీల్ రావు అక్రమ ఆస్తులపై ఏసీబీ అధికారులు విచారణచేయాలని కోరుతూ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో లినగరపాలక సంస్థ కార్యాలయం ముందు ధర్నానిర్వహించారుఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో కోట్ల రూపాయల నిధులతో జరిగిన స్మార్ట్ సిటీ పనుల్లో పూర్తిగా అవినీతి అక్రమాలు రాజ్యమేలాయని దీనిని పట్టించుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మేయర్ సునీల్ రావు కొందరు బినామీ కాంట్రాక్టర్లను ఏర్పరచుకొని ఇష్టం వచ్చిన రీతిలో స్మార్ట్ సిటీ పనులలో అవినీతి అక్రమాలు ప్రోత్సహించాడని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దిగమింగాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుట్ పాతుల నిర్మాణం, జంక్షన్ల సుందరీకరణ, పార్కుల నిర్మాణం, రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలలో పూర్తిగా అవినీతి అక్రమాలు జరగాయని అధికారులు రాజకీయ నాయకులు ఒక్కటై కరీంనగర్ నగరాన్ని దోచుకున్నారని విమర్శించారు. సంవత్సరం కాకముందే ఫుట్ పాతుల టైల్స్ దెబ్బతిన్నాయని, రోడ్లు పగళ్ళు వచ్చాయని కాంట్రాక్టర్ పూర్తిగా నాణ్యత పాటించకపోవడం కాంట్రాక్టర్ కి వత్తాసు పలకడం వల్ల అవినీతి రాజ్యమేలిందని వెంటనే స్మార్ట్ సిటీ పనుల్లో జరిగిన అవినీతి పై విచారణ జరిపి కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

మొన్నటి వరకు మేయర్ గా కొనసాగిన సునీల్ రావు స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి జరిగిందని మేయర్ పదవి పోయిన తర్వాత గుర్తుకు రావడం సిగ్గుచేటని సునీల్ రావు మాటలు వింటుంటే దొంగే దొంగ అన్నట్లుగా వ్యవహరించడం సరైంది కాదనిఆరోపించారు.సునీల్ రావుకు కరీంనగర్ నగరంలో బహుళ అంతస్తుల భవనం, విదేశాల్లో భవంతులుఏ విధంగా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. సునీల్ రావుకు చిత్తశుద్ధి ఉంటే తను కౌన్సిలర్ గా గా పోటీ చేసిన సమయంలో ఎన్నికల అపిడవిట్లో పెట్టిన ఆస్తుల వివరాలు ఇప్పుడు తన ఆస్తుల వివరాలు ప్రజలకు వివరించి తన చిత్త శుద్ధి నిరూపించుకోవాలన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్మార్ట్ సిటీలో జరిగిన అవినీతి, సునీల్ రావు అక్రమాలపై విచారణ చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని సురేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ ధర్నాలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికిరెడ్డి బుచ్చన్న యాదవ్,బీర్ల పద్మ, కొట్టి అంజలి, మచ్చ రమేష్, ఆర్ వెంకటేష్ నగర కార్యవర్గ సభ్యులుతదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ బాధితుడు బొల్లు శ్రీనివాస్ కు ఎమ్మెల్యే భరోసా



కరీంనగర్ టౌన్,రాపాక శంకర్, జూలై17(తెలంగాణ పత్రిక) :మానకొండూర్ మండలం కొండపలకల గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించారు. అందులో భాగంగానే బొల్లం శ్రీనివాస్ ఇంటిని సందర్శించి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయడంతో కొండపలకల గ్రామశాఖ బీఆర్ఎస్ అధ్యక్షునిగా కొనసాగుతున్న బొల్లం శ్రీనివాస్ ను ఆ పార్టీ సస్పెండ్ చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే రాక ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ బొల్లం శ్రీనివాస్ కు పూర్తి భరోసా ఇచ్చారు. నిరుపేదలే ప్రాతిపదికగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగిందని చెప్పారు. అందులో భాగంగానే బొల్లం శ్రీనివాస్ కు ఇల్లు మంజూరు చేశామని, బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారైనప్పటికీ ఇందిరమ్మ ఇంటికి అర్హుడు కావడం వల్లనే అతనికి ఇల్లు మంజూరైనట్టు ఎమ్మెల్యే చెప్పారు. శ్రీనివాస్ మాదిరిగా బీఆర్ఎస్ తోపాటు ఇతర పార్టీలకు చెందిన 270 మందికి ఈ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని ఆయన వివరించారు.ప్రభుత్వ పథకాలు అందించే విషయంలో ఎవరికీ అన్యాయం జరగనివ్వమని, నిరుపేదలకు ఇళ్లు ఇస్తామని చెప్పారు.పార్టీలు శాశ్వతం కాదని, మానవత్వమే ముఖ్యమని డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బొల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడైనప్పటికీ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదరించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని కొనియాడారు. ఇల్లు నిర్మాణం కొనసాగుతోందని, తొలి దఫా బిల్లు కింద లక్ష రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ అయినట్టు ఆయన చెప్పారు. తనకు సహరిస్తున్న ఎమ్మెల్యేకు, పార్టీ స్థానిక నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దూలం దేవేంద్ర, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,నాగిశెట్టి రాజయ్య,నల్లగొండ రాములు, మాడ తిరుపతిరెడ్డి, దూలం వీరస్వామి,కోంద్ర సురేష్, బండి సంపత్, శ్రీనివాస్ రెడ్డ్, పి.మొగిలి, కదారి ప్రభాకర్,ఆర్ శ్రీనివాస్ రెడ్డి, మడుపు ప్రేమ్ కుమార్, ఇర్ఫాన్, రామకృష్ణ, కనకం కుమార్, గొల్లెన కొమురయ్య, సాయిరి దేవయ్య,కె.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# క్లైమాక్స్ కు చేరిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

- 24న విచారణకు రావాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కి సిట్ నోటీసులు జారీ
- ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని తొలిసారి తెరపైకి తీసుకొచ్చిన నేత బండి సంజయ్
- కేంద్ర మంత్రితోపాటు పీఆర్వో, పీఏలకూ నోటీసులు జారీ చేసిన సిట్ పోలీసులు
- కేంద్ర మంత్రి నివాసానికి వచ్చి నోటీసులందించిన సిట్ అధికారులు


Office of the
Asst. Commissioner of Police,
Jubilee Hills Division, Hyd.

No.243/CR/PS-PG/Hyd/24-25 Dated: 17-07-2025

NOTICE U/S. 160 Cr.P.C

Sub:- Request to appear before the undersigned for examination and record your detailed statement for the purpose of investigation - Reg

Ref:- Cr.No.243/2024 U/Sec. 166, 409, 427, 201, 120 (B) r/w. 34 IPC; Sec.3 of PDPP Act; Sec. 65, 66, 66 (F)(1)(B)(2) 70 of I.T. Act 2000 of P.S. Panjagutta, Hyderabad

* * *

With reference to the subject cited above, it is to inform you that, a case noted in reference is under investigation. During the investigation, it is learnt that your mobile number 8499991033 was in surveillance by SIB during Assembly General Elections 2023.

Hence, you are requested to appear before the undersigned for examination and record your detailed statement on 24-07-2025 at 11.00 hours for the purpose of further investigation.

Please acknowledge the receipt of this notice.

(P.Venkatagiri)
Asst. Commissioner of Police,
Jubilee Hills Division, Hyd.

To
Sri Pasunuri Madhu s/o P.Sree ramulu,
Cell:8499991033

Asst. Commissioner of Police
Jubilee Hills Division, Hyderabad.

కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 17:ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం క్లైమాక్స్ కు చేరింది. బీఆర్ఎస్ పాలనలో అనేక మంది ప్రముఖుల ఫోన్లు ట్యాప్ అయ్యాయనే అంశంపై విచారణ జరుపుతున్న స్పెషల్ ఇన్వెస్ట్ గేషన్ టీం (సిట్) అధికారులు ఇప్పటికే పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు, ప్రముఖులను విచారణకు పిలిచి స్టేట్ రికార్డ్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తొలుత తెరపైకి తీసుకొచ్చిన నాటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ప్రస్తుత కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు సిట్ నోటీసులు జారీ చేసింది. బండి సంజయ్ తోపాటు ఆయన పీఆర్వో పసునూరు మధు, పీఏ బోయినిపల్లి ప్రవీణ్ రావు, మాజీ పీఏ పోగుల తిరుపతికి కూడా నోటీసులు అందజేసింది. ఈనెల 24న ఉదయం 11 గంటలకు విచారణకు హాజరు కావాలని పేర్కొంది. బండి సంజయ్ కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నందున ఆయన వద్దకే వచ్చి స్టేట్ మెంట్ ను రికార్డు చేయాలని పోలీసులు నిర్ణయించారు. అందులో భాగంగా బండి సంజయ్ సూచన మేరకు హైదరాబాద్ లోని దిల్ కుష్ ప్రభుత్వ అతిథి గ్రుహంలో విచారణ జరపాలని పోలీసులు నిర్ణయించారు. బండి సంజయ్ తోపాటు పీఆర్వో పసునూరు మధు, పీఏ బోయినిపల్లి ప్రవీణ్ రావు, మాజీ పీఏ పోగుల తిరుపతి స్టేట్ మెంట్లను కూడా రికార్డు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు వీరంతా అదే రోజు విచారణకు సిద్ధంగా ఉండాలని పేర్కొంటూ సిట్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. మరోవైపు కొద్దిరోజుల క్రితమే బండి సంజయ్ వ్యక్తిగత డ్రైవర్ రమేశ్ ను సిట్ పోలీసులు విచారణకు పిలిచి స్టేట్ మెంట్ రికార్డు చేసుకున్న సంగతి విదితమే.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని బయట పెట్టిందే బండి సంజయ్.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఫోన్లను ట్యాప్ చేస్తున్నారంటూ మొట్టమొదటగా గళం విన్పించిన నేత బండి సంజయ్. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న సమయంలో కేసీఆర్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బండి సంజయ్ అనేక ఉద్యమాలు, ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తూ పాలకులకు కొరకరాని కొయ్యలా మారిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో బండి సంజయ్ ను కట్టడి చేయాలని భావించిన నాటి ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ కు ఒడిగట్టింది. తనను నేరుగా ఎదుర్కొనే దమ్ములేక కేసీఆర్ ప్రభుత్వం తనతోపాటు తన కుటుంబ సభ్యుల, వ్యక్తిగత సిబ్బంది ఫోన్లను ట్యాపింగ్ చేస్తూ నీచానికి ఒడిగడుతోందని 2022లోనే బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తనతోపాటు నాటి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిసహా జడ్జీల, ప్రతిపక్ష పార్టీల నాయకుల, సినీ తారలతోపాటు బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఫోన్లను కూడా కేసీఆర్ ప్రభుత్వం ట్యాప్ చేస్తోందంటూ పలుమార్లు ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సమాచారం ద్వారానే టెన్త్ పేపర్ లీక్ అనే తప్పుడు కేసు బనాయించి అర్ధరాత్రి తన నివాసంపై దాడి చేసి అరెస్ట్ చేశారని బండి సంజయ్ పేర్కొన్న సంగతి తెలిసిందే. కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో 317 జీవోను సవరించాలంటూ చేపట్టిన దీక్ష జరగకుండా నిలువరించేందుకు పోలీసులు శతవిధాలా ప్రయత్నించి చివరకు టియర్ గ్యాస్ ఆఫీసు గేటు బద్దలు కొట్టి, ఆఫీస్ అద్దాలు ధ్వంసం చేసి బండి సంజయ్ ను, బీజేపీ శ్రేణులను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. భార్యాభర్తలు పడక గదిలో మాట్లాడుకునే సంభాషణలను కూడా ట్యాప్ చేసి అనేక మంది జీవితాల్లో చిచ్చు పెట్టిన దుర్మార్గులు కేసీఆర్, కేటీఆర్ అంటూ బండి సంజయ్ అనేక సభల్లో, మీడియా వేదికల ద్వారా ఆరోపించిన విషయం అందరికీ తెలిసిందే. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఫోన్ ట్యాపింగ్ పై విచారణ చేపడుతున్న సిట్ పోలీస్ వర్గాలు నాడు బండి సంజయ్ చెప్పిందంతా నిజమేనని చెబుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం తన ప్రత్యర్థులతోపాటు జడ్జీల, సినీ తారల ఫోన్లను కూడా ట్యాప్ చేసిందని, చివరకు బీఆర్ఎస్ నేతల ఫోన్లు కూడా ట్యాప్ కు గురయ్యాయని పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి హెూదాలో బండి సంజయ్ ను ఈనెల 24న సిట్ విచారించడంతోపాటు ఆయన స్టేట్ మెంట్ ను రికార్డ్ చేసేందుకు సిద్ధమైంది. మరోవైపు బండి సంజయ్ సైతం తన వద్ద ఉన్న సమాచారాన్ని సిట్ ముందుంచాలని భావిస్తున్నారు.

# దశాబ్ద కాలంగా పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులకు న్యాయం చేయాలి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోరుతూ అద్దంకి దయాకర్ కు దరఖాస్తు సమర్పించిన కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి



కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 17 :దాదాపు దశాబ్ద కాలానికి పైగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతూ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్న నిత్యం ప్రజా సంక్షేమం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శ్రమించిన పార్టీ క్రియాశీలక కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని వారి రాజకీయ ఎదుగుదలకు సహకరించాలని జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి నిన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థ గత పునర్నిర్మాణ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా టిపిసిసి ఇన్చార్జ్ అద్దంకి దయాకర్ కి అందజేసిన వినతిపత్రం ద్వారా కోరడం జరిగింది.

కాంగ్రెస్ పార్టీలో ఎన్ ఎస్ యు ఐ నుండి ప్రస్తుత డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొనసాగుతూ గతంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గా, సింగిల్ విండో చైర్మన్ గా మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీలో దాదాపు రెండు దశాబ్దాల నుండి కష్టపడుతున్నానని మా కష్టాన్ని గుర్తించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అవకాశం కల్పించాలని కోరుతూ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అద్దంకి దయాకర్ కి దరఖాస్తు ఫారం అందజేసినారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విశ్వాసం కోల్పోయారు

- బీసీ రిజర్వేషన్ ను వెంటనే అమలు చేయాలి
- మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్



డోర్నకల్ జూలై 17 (తెలంగాణ పత్రిక) :కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విశ్వాసం కోల్పోయారని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే అన్నారు. గురువారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం భార్గవ ఫంక్షన్ హాల్ నందు గ్రంధాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అధ్యక్షతన చిన్న గూడూరు మరిపెడ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తలు నిర్దేశించి మాజీ ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం కోల్పోయారని అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన ఏ హామీని నెరవేర్చని అసమర్థత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి కార్యకర్త రానున్న స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచ్ వార్డ్ మెంబర్ల నుంచి ప్రతి ఒక్కరూ కష్టపడి ఆయా గ్రామాలలో గ్రామ సర్పంచులను కైవసం చేసుకోవాలి. డోర్నకల్ నియోజకవర్గంలో నాలుగు మండలాలకు ఎంపీపీ జడ్పీటీసీలను బిఆర్ఎస్ పార్టీ కైవాసం చేసుకుంటుందని దిమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు డిఎస్ రవిచంద్ర, అచ్యుతరావు, వెంకన్న రాంబాబు గంది మహేష్ శాస్త్రి చిన్న గూడూరు మండల అధ్యక్షులు రాంసింగ్ నాయక్, కాలు నాయక్, చిన్నగూడూర్ మరిపెడ మండలాల యూత్ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ,ఎస్టీ సెల్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# పలు అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ

- బాలుర పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రి,రెవెన్యూ
- కార్యాలయం, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్,
- మున్సిపల్ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ









**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోదాడ : జూలై 17:** జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ గురువారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పాఠశాలలో 20 లక్షలతో రూపాయలతో నిర్మించబడుతున్న ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్ పనుల పురోగతిని నూతనంగా నిర్మిస్తున్న గదుల నిర్మాణాన్ని పరిశీలించి. అలాగే బాలికలకు ప్రత్యేక టాయిలెట్ నిర్మాణానికి 7 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ నిర్మాణానికి ఆదేశించారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ లో ఓపి రిజిస్టర్ను పరిశీలించి గైకాలజిస్ట్ పద్మావతి లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పరిశీలనకు వచ్చిన ప్రతిసారి గైనకాలజిస్ట్ విధులలో కనిపించడం లేదని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ దశరథ్ ను నివేదిక సమర్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. డెలివరీ వార్డులో ఉన్న పేషెంట్ల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని. ఆసుపత్రి 30 పడకల నుంచి 100 పడకల నూతన నిర్మాణ పనులు చేపడుతున్నటువంటి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం నందు భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రెవెన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే పట్టణంలోని మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరము ఎంపీసీ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి సామర్థ్యాలను పరిశీలించి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని కళాశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా ఎలా చదువుతున్నారు, కళాశాలలో భోజనం సరిగా ఉంటుందా పాఠాలు అర్థమవుతున్నాయా ఏమైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వారిలో విద్య పట్ల ప్రేరణ ఆసక్తి కలిగేలా ఉద్బోధించారు. పాఠశాల హాస్టల్ నిర్వహణను పరిశీలించారు. స్టోర్ రూమ్ నందు ఉన్న బియ్యం కూరగాయలను పరిశీలించి మెనూ ప్రకారం వండిన అన్నం కూరలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి కోదాడ పట్టణంలోని నూతన మున్సిపల్ కార్యాలయం కడుతున్న సందర్భంగా పాత కార్యాలయం ఎం ఎస్ ఆర్ స్కూల్లోకి మార్చుట కొరకు స్కూల్ భవనాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న రోడ్లు, భవనాల కార్యాలయ పనులను సందర్శించి నూతన మోడల్ భవనాన్ని నిర్మాణాన్ని నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డీఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, మండల విద్యాధికారి సలీం షరీఫ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఆర్ఎండిబి అధికారులు, మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ మాధురి, ఉపాధ్యాయురాలు ఆకుల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా హై కోర్టు న్యాయవాదులకు మద్దిశెట్టి సన్మానం



**సత్తుపల్లి జూలై 17 (తెలంగాణ పత్రిక) :**భారతీయ యువ సేవా సంఘ్ దక్షిణాది రాష్ట్రాల లీగల్ అడ్వైజర్ జి. ప్రశాంత్,అడ్వకేట్ రవి కుమార్ కిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజనపురం గ్రామంలో భారతీయ యువ సేవ సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు నివాసంలో అంతర్జాతీయ న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా న్యాయవాదులను ఘనంగా సన్మానించి అభినందించడం జరిగింది. భారతీయ యువ సేవా సంఘ్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాలలో జిల్లాకి ఒక లీగల్ అడ్వైజర్ ని నియమించాలని అదే విధంగా ప్రతి కోర్టులో ఒక అడ్వకేట్ ని నియమించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. మద్దిశెట్టి సామేలు,భారతీయ యువ సేవ సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ తరపున రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న న్యాయవాదులందరికీ అంతర్జాతీయ న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మద్దిశెట్టి సామేలు మాట్లాడుతూ దేశ ప్రజల ఆత్మ రక్షణ, మానవ హక్కుల పరిరక్షణ తోపాటు దేశ అభివృద్ధి సంక్షేమం లో న్యాయవ్యవస్థ పాత్ర ఎంతో కీలకమైనదని దేశ ప్రజలకు న్యాయస్థానాలు న్యాయవాదులపై అత్యంత విశ్వాసం కలిగి ఉంటారని భారత న్యాయవ్యవస్థ మాత్రమే ప్రతి పౌరుడికి రాజ్యాంగ సూత్రాలు ఒకే విధంగా అమలు చేస్తుందని పేర్కొన్నారు.

# ప్లాస్టిక్ వాడడంతో పర్యావరణానికే ముప్పు

- ప్లాస్టిక్ భూతాన్ని సమాజం నుండి తరిమేద్దాం
- మానవ సేవ చేసే అవకాశం మంచి సంకల్పం
- మంత్రి పొన్నం ప్రభాకర్ లాగా రాష్ట్రంలో సమాజ సేవకు అందరూ ముందుకు రావాలి
- బర్ధన్ బ్యాంకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ








**హుస్నాబాద్, జులై 17 (తెలంగాణ పత్రిక) :**ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని అలాంటప్పుడు సమాజం నుండి ప్లాస్టిక్ భూతాన్ని పూర్తిగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహకారం అందిస్తే ప్లాస్టిక్ రహిత సమాజంగా నిర్మించుకోవచ్చని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ అన్నారు గురువారం సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బర్ధన్ బ్యాంక్ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు అనంతరం మహిళా సంఘాలను ప్రజలను ఉద్దేశించి గవర్నర్ మాట్లాడుతూ మానవ సేవ చేసే అవకాశాలు జీవితంలో అరుదగా వస్తాయని వాటిని వినియోగించుకొని సమాజానికి సేవ చేయాలని అన్నారు. నాకు మంత్రి పొన్నం ప్రభాకర్ బర్ధన్ బ్యాంక్ గురించి రాజ్ భవన్ కు వచ్చినప్పుడు చెప్పారని ఇలాంటి మంచి కార్యక్రమం చేయడం చాలా బాగుంటుందని నేను ఆయనతో అన్నాను. మహాత్మా గాంధీ చెప్పినట్లు సంపూర్ణ స్వతంత్రం గ్రామ స్వరాజ్యం వచ్చినప్పుడే వస్తుందని గ్రామాలు ఆరోగ్యంగా ఉంటేనే మన దేశం ఆరోగ్యంగా ఉంటుందని నేటికీ అత్యధిక జనాభా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని ఆయన అన్నారు. ఈ బర్ధన్ బ్యాంకు చిన్నపనే అయినా అది భవిష్యత్ కి భయాలు వేస్తుందని, దీని ప్రభావం ఆటోమొబైల్, ఐటీ విప్లవం ,కంటే కూడా చాలా గొప్పదని ఎందుకంటే ఇది మన ఆరోగ్యం కోసం చేపడుతున్న ఒక బృహత్తర కార్యక్రమం అని అన్నారు. ప్లాస్టిక్ ఉంటే మన పరిసరాలు పచ్చదనంగా ఉండదని నేను ప్రతి మహిళ సంఘాలకు చెప్పేది ఏంటంటే మీరు నాయకురాలుగా సమాజన్ని ముందుకు తీసుకెళ్లడానికి కంకణ బద్ధులు కావలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమం ఈ ప్రాంతానికే కాకుండా పూర్తిగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టాలన్నదే నా ఆకాంక్ష అని గవర్నర్ అన్నారు. మానవ సేవ చేయాలని సంకల్పించినప్పుడు అదొక ఉద్యమంగా మారుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ కి నా శుభాభివందనాలు ఈ కార్యక్రమం మంచిగా కొనసాగించాలని నేను కోరుకుంటున్నాను అని గవర్నర్ తన ప్రసంగంలో అన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు మహర్దశ వృద్ధులకు అండగా కీలక నిర్ణయం

- సీఎం రేవంత్ రెడ్డికి క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే.
- సీఎం అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల పట్ల సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హర్షం



**సత్తుపల్లి జూలై 17 (తెలంగాణ పత్రిక) :**తెలంగాణలోని అంగన్‌వాడీలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించినట్లు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ సమావేశంలో పిల్లలకు పౌష్టికాహారంతో పాటు పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని, కంటైనర్లతో ఆధునిక కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. దివ్యాంగుల వివాహాలకు ప్రోత్సాహకాలు అందించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ మరింత అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది అని తెలిపారు.తెలంగాణ అంగన్‌వాడీ కేంద్రాలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారని అన్నారు. ఈ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు కేవలం పౌష్టికాహారాన్ని అందించడమే కాకుండా.. ఐదేళ్ల వయసు వరకు వారికి పూర్వ ప్రాథమిక విద్యను బోధించి నేరుగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలని సీఎం సూచించారు అని తెలిపారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖలపై మంత్రులు ధనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి ఈ కీలక సూచనలు చేశారు అని అన్నారు.అంగన్‌వాడీల నిర్మాణంలో అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పిల్లల అవసరాలకు తగ్గట్లుగా కంటైనర్లతో డిజైన్ చేయించిన కేంద్రాలను ఏర్పాటు చేసే అంశాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. సోలార్ ప్లేట్లు, బ్యాటరీ బ్యాకప్‌తో కూడిన కంటైనర్ అంగన్‌వాడీ కేంద్రాలు తక్కువ వ్యయంతో ఎక్కువ సౌకర్యాలను అందిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో ఉన్న కంటైనర్ కేంద్రాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని చెప్పారు.అంగన్‌వాడీ కేంద్రాల్లోని ప్రతి చిన్నారికి పౌష్టికాహారం అందించాలని, ఇందుకు ఎన్జీవోల (%చీ+ూం%) సేవలను వినియోగించుకోవాలని సీఎం సూచించారు. బాలామృతం ప్లస్ ను పెద్ద మొత్తంలో అందించే అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు. కర్ణాటకలో జొన్న రొట్టెలను పౌష్టికాహారంగా వినియోగిస్తున్నందున, పౌష్టికాహార నిపుణులతో చర్చించి, వాటిని మహిళా సంఘాల ద్వారా పిల్లలకు అందించే అంశంపైనా దృష్టి సారించాలని సూచించారు. అంగన్‌వాడీల్లో పౌష్టికాహార పంపిణీ, వాటి పర్యవేక్షణ, నిర్వహణపై వంద రోజుల కార్యాచరణను రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు.గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంక్షేమం విషయంలో అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు సమన్వయంతో పనిచేయాలని సీఎం సూచించారు. అనాథ పిల్లలకు పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్టే, ఏటీసీల్లోనూ వారికి ప్రవేశాలు కల్పించాలని ఆదేశించారు. తెలంగాణ పిల్లలను సింగపూర్‌లోని నైపుణ్య శిక్షణా కేంద్రాలకు పంపే ఒప్పందం చేసుకున్న నేపథ్యంలో, అక్కడికి పంపే వారిలో అనాథ పిల్లలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు.
అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రతిసారి అంగన్వాడి పిల్లలు దివ్యాంగులు మహిళలు యువత భవిష్యత్తు తీర్చిదిద్దాలని ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసినట్లు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ తెలిపారు. సీఎం ఎనమల రేవంత్ రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ సమావేశంలో అంగన్వాడీ కేంద్రాలకు మహర్దశ పట్టే విధంగా ఆదేశాలు చేయడం శుభ
పరిణామం అని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డికి క్యాబినెట్ మంత్రులకు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్
ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 17 (తెలంగాణ పత్రిక) :** అన్నపురెడ్డిపల్లి : మాదిగ జాతి కోసం పోరాడి ప్రతి గ్రామంలో ఓ జెండా ఎగరవేసి ఎంతో మందికి జాతి అభివృద్ధి కోసం పోరాడిన వ్యక్తి మంద కృష్ణమాదిగ అని మండల ఇంచార్జీ చాపలమడుగు వెంకటేశ్వర్లు అన్నారు.మండల పరిధిలోని రాజపురం గ్రామంలో అంబేద్కర్ నగర్ లో జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని సంవత్సరాల నుండి వెనుకబడిన మాదిగ జాతి కోసం పోరాడి రిజర్వేషన్ సాధించుకోవడం చాల శుభపరిణామం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు వేముల వెంకటేశ్వరావు,రవిచంద్ర,ప్రశాంత్ బాబు,రమేష్,రాఘవులు,శ్రీనాథ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో మార్నింగ్ వాక్ నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





**తెలంగాణ పత్రిక అశ్వారావుపేట, జూలై 17 :** రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఐటీడీఏ పీవో బి రాహుల్ కలిసి గురువారం ఉదయం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల మున్సిపాలిటీగా ప్రకటించిన అశ్వారావుపేట లో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ, పట్టణ సుందరీకరణ, పరిసరాల పరిశుభ్రత, తాగునీటి సరఫరా వంటి అంశాలపై స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. అధికారులతో చర్చిస్తూ పనుల నాణ్యతపై ఖచ్చితమైన పర్యవేక్షణ ఉండాలని, ప్రజల అవసరాలకు తగిన విధంగా ప్రణాళికలు రూపొందించాలని సూచనలు చేశారు. అభివృద్ధి పనుల వేగం పెంచాలని, మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఎన్నిక

- సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 17
- టీఎస్ జేఏసీ జిల్లా అధ్యక్షులుగా గాజుల యాదగిరి ఎన్నిక



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూలై 17 :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.
తెలంగాణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాను యాదగిరి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుల కమిటీ ఎన్నిక, అధ్యక్షులు గాజుల యాదగిరి ఎన్నిక ఉపాధ్యక్షులుగా కర్రీ చంద్రమౌళి ప్రధాన కార్యదర్శిగా పెంట సత్యనారాయణ కార్యదర్శి మొగిలి పాక నరసింహ సహాయ కార్యదర్శి తునికి బిక్షపతి ఆర్గనైజింగ్ కార్యదర్శి మాసాల మధుకర్ రాచకొండ గిరి బాబు మాటూరు కృష్ణమోహన్ నెయ్యిలే సుక్కయ్య జిల్లా కళాకారులు
అధ్యక్షులు గా భూపతి రాములు ఉపాధ్యక్షులు కొత్త రామచంద్రు ప్రధాన కార్యదర్శి కానుకుంట్ల పుష్ప జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు చేరాల సుగుణ ఉపాధ్యక్షులు అంకిరెడ్డి వినోద ప్రధాన కార్యదర్శి కోటోజు బాలమణి గా ఎన్నిక కావడం జరిగింది జిల్లా అధ్యక్షులు గాజుల యాదగిరి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరినారు.

## నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం






**ఇబ్రహీంపట్నం జూలై 17 ( తెలంగాణ పత్రిక):-**ప్రయాణికుల రవాణా కష్టాలను తెలుసుకునేందుకు ఇబ్రహీంపట్నం డిపో కార్యాలయంలో నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ వెంకట నర్సప్ప తెలిపారు.ప్రయాణికులు మధ్యాహ్నం12:00 గంటల నుండి 13:00 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. 9959226141నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు తెలిపి,విలువైన సూచనలు,సలహాలు ఇవ్వాలని కోరారు.

## దుగ్గొండి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**నర్సంపేట జులై 17 తెలంగాణ పత్రిక :**వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ దుగ్గొండి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిత%శీ%గా తనికి చేయడం జరిగింది. కమిషనర్ కు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికిన ఎస్సై రావుల రణధీర్ . తనిఖీలు భాగంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు స్టేషన్ పనితీరు పాత కొత్త కేసుల వివరాలు తెలుసు కోవడం జరిగింది. స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాల తో పాటు గ్రామాల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంటూ రాబోయే ఎలక్షన్ లో జాగ్రత్తగా పనిచేసే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్. బిపి పరీక్షలు




**తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై17 :**తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గౌడాస్ బజార్ నందు ఉచిత షుగర్ ,బిపి ,పల్స్ నిర్ధారణ పరీక్షలుతల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈరోజు గౌడాస్ బజార్ తల్లాడ నందు ఉచిత షుగర్, బిపి, పల్స్, నిర్ధారణ పరీక్షలు 60 మందికి చేయటం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ తల్లాడ గౌడస్ బజారు నందు ఉచిత పరీక్షలు చేయించుకున్న వారిలో ఒక ఇద్దరికీ బీపీ షుగర్లు ఉన్నట్లు నిర్ధారణ కావడంతో గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి పరీక్ష చేయించుకుని మందులు వాడవల్సిందిగా తెలియజేసినాము. ఈ కార్యక్రమంలో జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, డి సి దగ్గులరాజశేఖర్ రెడ్డి, గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

## అమర్లపూడి వెంకటరత్నంకు నివాళులర్పించిన దొడ్డ నరసింహారావు
## పెయింటింగ్ వర్కర్స్ మాజీ అధ్యక్షులు



(తెలంగాణ పత్రిక జులై 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :బాబురావు పెట్రోల్ బంక్ అడ్డా.. పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సీనియర్ మేస్త్రి అమర్లపూడి. వెంకటరత్నం నిన్న గుండెపోటుతో.మరణించడం జరిగిన ది. ఆయన పార్థివ దేహానికి పూలదండలు వేసిన మాజీ అధ్యక్షులు. దొడ్డా నరసింహారావు... మాజీ ఉపాధ్యక్షులు బోయిన సైదులు... దేగల నరసింహారావు ఎస్కే కథర్ ఠాగూర్ కోటి. జంగం మేస్త్రి. చింతమల వీరస్వామి చింతమల ఉపేందర్ . వేల్పుల మంగయ్య బోయిన ప్రసన్న కల్లూరు సురేష్ మిగతా యూనియన్ సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఖమ్మం నగర పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ బాబురావు పెట్రోల్ బంక్ అడ్డా

## గుండెపోటుతో యువకుడు మృతి



తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై17 :తల్లాడ: గుండెపోటుతో యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన తల్లాడ మండలం మల్లారం గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం మల్లారం గ్రామానికి చెందిన అద్దంకి అశోక్(35) గత కొద్దిరోజులుగా ఛాతిలో నొప్పిగా ఉంటుందని ఖమ్మం హాస్పటల్ కు వెళ్లి పరీక్షించుకుందామని తన భార్యకు చెప్పి కొద్దిసేపు పడుకున్నాడు. నిమిషాల్లోనే ఒక్కసారిగా అశోక్ కు నొప్పి ఎక్కువ కావడం తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. అశోక్ మృతి తోగ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## గంజాయి మత్తు పదార్థాల బాధితులకు వాటి నుండి విముక్తిని కలిగించాలి

- కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి ,జూలై 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : ,గంజాయి ,కల్తీకల్లు వంటి మత్తు పదార్థాలను అరికట్టే కార్యాచరణ లో భాగంగా 11 వ సమావేశం ఈ రోజు జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వన్ అధ్యక్షత జరిగినది.ఈ సమావేశంలో పాల్గొన్న సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ 10 వ మీటింగ్ లో తీసుకున్న కార్యాచరణ ప్రణాళికను సమీక్షించి భవిష్యత్తు లో చేయవలసిన కార్యక్రమాలకు దిశా నిర్దేశం చేసినారు.గంజాయి , కల్తీకల్లు వంటి మత్తు పదార్థాలు తాగే వారి అలవాటు మనిపించడం కోసం ఎన్జీవోస్ లు వైద్య ఆరోగ్య శాఖ సహకారం తో వారిని ఆ అలవాటు నుండి బయట పడే విధంగా చేయాలని కోరారు.అన్ని విద్యా సంస్థలు, విద్యార్థుల కు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు వివరించాలని సంబంధిత అధికారుల ను ఆదేశించారు.జిల్లా అధికారులు అందరూ పూర్తి సహకారం తో కామారెడ్డి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా గా చేయాలని కోరారు.జిల్లా రాజేష్ చంద్ర మాట్లాడు తు అమలు చేసేటప్పుడు సంబంధిత ఎన్ఫోర్స్మెంట్ అధికారులు చట్టం లో ని నిబంధనల ను తు చ తప్పకుండా పాటించాలని ,డ్రగ్స్ బారిన పడిన వ్యక్తులను వారి యొక్క ప్రవర్తన, శారీరక లక్షణాలు బట్టి గుర్తించి వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో డి అడిక్షన్ సెంటర్ లో చేర్పించి అదే విధంగా కుటుంబ సభ్యుల సహకారంతో వారిని చైతన్య పరిచి ఆ అలవాటు నుండి బయటపడేలా చేయాలని కోరినారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీ విక్టర్ , అధికారి చంద్రశేఖర ,వివిధ ఎన్జీవో సంఘాలు పాల్గొన్నారు.

## నూతన నాయబ్ తహసిల్దార్ కు సన్మానం
## బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు శాకారం శ్రీనివాస్ గౌడ్



వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,17 (తెలంగాణ పత్రిక):వెల్దుర్తి మండల నాయబ్ తాసిల్దారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన టి శ్రీనివాసును గురువారం తహసిల్దార్ కార్యాలయంలో వెల్దుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు శాకారం శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని డిప్యూటీ తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ప్రసాద్ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.ద

## ఘనంగా అంతర్జాతీయ న్యాయవాదుల దినోత్సవం



రాయికల్ జూలై 17(తెలంగాణ ప్రతిక):లయన్స్ క్లబ్ ఆఫ్ రాయికల్ శాఖ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ న్యాయ దినోత్సవ సందర్భంగా స్థానిక న్యాయవాదులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్, రాయికల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మోర హనుమాండ్లు ,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపెల్లి రంజిత్ కుమార్ న్యాయవాది , ప్రధానకార్యదర్శి బొడుగం అంజిరెడ్డి, కోశాధికారి బెక్కం తిరుపతి, ఉపాధ్యక్షులు వాసం స్వామి, జిల్లాల సూర్యం రెడ్డి మరియు న్యాయవాదులు రాజేందర్, నిఖిల్ ,మల్లేష్ ,శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## సాయి మందిరంలో దాతలకు, కమిటీ సభ్యులకు ఘన సన్మానం

- దేవాలయం చైర్మన్ నల్లపాటి నరసింహారావు



కోదాడ : జూలై 17 :కోదాడ మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో శ్రీ సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు కు సహకరించిన దాతలను, కమిటీ సభ్యులను దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో రత్నశ్రీ ,లక్ష్మీ, నర్సమ్మ పాపమ్మ ,వంశీకృష్ణ అనూష,బండ్ల రమేష్ గాంధీ జ్యోతి,సాయి, కాశీ విశ్వనాథం, కృష్ణవేణి ,మారుతి, కిరణ్, వరుణ్ ,అంజమ్మ భక్తులు పూజలో అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతలకు ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ,ప్రసాద్ రెడ్డి, సుధాకర్, గంట సత్యనారాయణ,కొత్త బ్రహ్మయ్య, నర్రా వెంకటేశ్వరరావు, కొనుగుంట్ల రవి, నవీన్, బండ్ల రమేష్ గాంధీ, కమిటీ సభ్యులు ముంద్ర నరసింహారావు, ముంద్ర రంగారావు, నల్లపాటి ఆదినారాయణ, ముంద్ర రామారావు, ఈదులపురం శ్రీనివాసరావు, కొల్లూరి శేషు, సర్వేశ్వరరావు,నారాయణ,శివరామకృష్ణ,అర్చకులు సాయి శర్మ లను శాలువాలతో సన్మానించి ఆయన మాట్లాడారు. దేవాలయానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. దాతల సహకారం మరువలేనిది అన్నారు. దాతలు సహకరించడం వల్లనే ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమాలు గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో 24న జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

- టియుడబ్ల్యూ జే ఐజేయు జర్నలిస్టులు ప్రదర్శన

తెలంగాణ పత్రిక జులై 17 ఖమ్మం స్టాపర్/ వైరా :ఈనెల 24న వైరాలో అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో ఉన్న శబరి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగే ఖమ్మం జిల్లా టియు డబ్ల్యూజే ఐజేయు మహాసభను జయప్రదం చేయాలంటూ వైరాలో స్థానిక రింగ్ రోడ్ నుండి పాత సెంటర్ వరకు ,అక్కడ నుండి మరల రింగ్ రోడ్డు వరకు జర్నలిస్టులు ప్రదర్శన నిర్వహించారు .జర్నలిస్టుల సమస్యల పరిష్కా రంలో టి యు డబ్ల్యూజే ఐజేయు ఎప్పుడు ముందుంటుందని జర్నలిస్టుల ఐక్యతను చాటిచెబుతుందని పలువురు జర్నలిస్టులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త వెంకటే శ్వరరావు, ఏపూరి రాజారావు, మోటపోతుల బాబురావు,పులి కృష్ణార్జునరావు, గొల్లమందల విజయ్, ఎక్కిరాల శ్రీనివాసరావు, ఆదూరి ప్రేమ్ కుమార్, మెరుగు కృష్ణ ,గద్వాల్ రవీందర్, నల్లమోతు శ్రీనివాసరావు, సూతకాని శ్రీకాంత్, అత్తహుల్ల ,రేచర్ల నాగరాజు, అక్కిశేటి రవితేజ,సత్తెనపల్లి లక్ష్మాచారి, ధర్మపురి రవితేజ, ప్రశాంత్(చేరి ),మోదుగు వినోద్, గొల్లమందల బాబు, దేవ బత్తిని సీతారాములు, పమ్మీ రాజు, గుండ్ల బాబురావు, ఇజ్జ గాని మురళి, తదిత రులు పాల్గొన్నారు

## నూతన ఎంపీడీవోగా డి.జితేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



తెలంగాణ పత్రిక,వేములపల్లి జూలై 17: వేములపల్లి మండల ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించిన శారద దేవి సంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు.వారి స్థానంలో యాదాద్రి జిల్లా వలిగొండ మండలం ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న దండ. జితేందర్ రెడ్డి బదిలీపై వేములపల్లి ఎంపీడీవో గా గురువారం బాధ్యతలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వ నిబంధన ప్రకారం లబ్ధిదారులు నిర్మించాలని బిల్లుల విషయంలో ఎటువంటి అసత్య ప్రచారాలు నమ్మవద్దని విడతలవారీగా నగదు ఎకౌంట్లో జమ అయితాయని తెలిపారు.ప్రజా సమస్యలను సత్వర పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని మండల ప్రజలకు మెరుగైన సేవలందిస్తానని తెలిపారు.

## మహిళల ఆరోగ్యంపై వికాస్ తరంగిణి ఉచిత స్క్రీనింగ్ శిబిరం





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 17 (తెలంగాణ పత్రిక) :అన్నపురెడ్డిపల్లి: మహిళలలో ఇటీవలి కాలంలో అధికంగా నమోద వుతున్న రొమ్ము క్యాన్సర్ మరియు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌లను ముందుగానే గుర్తించి నివారించేందుకు వికాస్ తరంగిణి ట్రస్టు తరఫున ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు డబ్ల్యుహెచ్వో ఆమోదించిన వీఐఏ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్ష ద్వారా బ్లడ్ టెస్టులు లేకుండానే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ తొలి లక్షణాలను గుర్తించవచ్చు. అలాగే, రొమ్ము భాగాన్ని పరిశీలించి అనుమాన స్పదమైన పరిస్థితుల గురించి మహిళలకు సమాచారం ఇచ్చారు. పరీక్షల్లో ఎవరికైనా అనుమానాస్పద లక్షణాలు కన్పించినవారికి తగినదిగా వైద్య సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ పరీక్షలు పూర్తిగా ఉచితం కాగా, మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచే ఉద్దేశంతో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో వికాస తరంగణి ఉమ్మడి జిల్లాల ఆర్గనైజర్ రోజా, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్సా వెంకట్, వివో కాకాల వెంకటరమణ, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున గుడి చైర్మన్ మల్లెల నరసింహారావు, వైస్ చైర్మన్ గుజ్జా పూర్ణచంద్రరావు, మాయర కృష్ణ, కేసరి కృష్ణ, బోయినపల్లి వెంకటేశ్వరరావు, గుజ్జా బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలి

- టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు

కామారెడ్డి , జులై 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం ఇవ్వగా డీఈవో జర్నలిస్టుల పిల్లలకు 50 ఫీజులో రాయితీ ఇవ్వాలని విడుదల చేసిన కాపీని టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టి డబ్ల్యు జే ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి తమ యూనియన్ తరపు నుండి జిల్లా విద్యాశాఖ అధికారికి, కలెక్టర్కు వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు లో 50 శాతం రాయితీ ఇచ్చేలా కృషి చేయ డం జరుగుతుందన్నారు. ఈ ఒక్క విష య ంలోనే కాకుండా జర్నలిస్టులకు వివిధ సంక్షేమ పథకాలపై సైతం తమ యూనియన్ ఆధ ్వర్యం లో పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు.

## తీజ్ వేడుకల్లో పాల్గొన్న చేన్నమనేని వికాస్ రావు



కథలాపూర్ తెలంగాణ పత్రిక జులై 17 :గురువారం రోజున కలికోట తండాలో తీజ్ పండగ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ నాయకులు శ్రీ డాక్టర్ చెన్నమనేని వికాస్ గారు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి గారు మండల అధ్యక్షులు మల్యాల మారుతి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వ రావు,బద్రి సత్యం, గాందారి శ్రీనివాస్,ఎడమల వినోద్ రెడ్డి,కథలాపూర్ మహేష్,నరెడ్ల రవి,కాసోజీ ప్రతాప్,ఆరే శివ,రాం సింగ్,జెలందర్, నరేష్,నారాయణ,ప్రసాద్,రాజేష్, ప్రవీణ్,సునీల్,శ్రీను,కమలకర్ పాల్గొన్నారు.

## శ్రీగురుపీఠంలో గురువారం ప్రత్యేక పూజలు



శివ్వంపేట/ తెలంగాణ పత్రిక17 :ఆధ్యాత్మిక కేంద్రంగా నిర్మితమైన గూడూరు శ్రీగురుపీఠంలో ట్రస్టు చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో గురువారం సందర్భంగా శ్రీదత్తాత్రేయ స్వామి, షిరిడి సాయినాథుని ఆలయంలో దివ్యమూర్తులకు విశేషపూజలు నిర్వహించడం జరిగినది. మధ్యాహ్నం సాయిబాబా ఆలయంలో హారతి నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారు గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దగొని శివకుమార్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడకాంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మండల పార్టీ అధ్యక్షులు రమణా గౌడ్ కొడకంచి శ్రీనివాస్ గౌడ్ జంగం వెంకటేష్ వంజరి కొండల్ రాజీపేట వెంకటేష్ పోచ గౌడ్ రాజు మురళి బల్కంపేట భాస్కర్ శ్రీగురుపీఠం ట్రస్టు సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## భూభారతి ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి ,జూలై 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం కమ్మాజీ వాడి శివారులో భూభారతి దరఖాస్తు ఫీల్డ్ వెరిఫికేషన్ పరిశీలించారు వజ్జపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించి లబ్ధిదారులతో చర్చించడం జరిగింది సానిటేషన్ పరిశీలించి సూచనలు చేయడం జరిగింది తర్వాత పద్మాజీ వాడి ఉన్నత పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా మొక్కను నాటారు విద్యార్థులతో ముచ్చటించి ట్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థుల సన్మానించడం జరిగింది మధ్యాహ్న భోజనం పరిశీలించారు పంచాయతీ నర్సరీ మొక్కల పంపిణీ తీరును తనిఖీ చేయడం జరిగింది తర్వాత సదాశివ నగర్ గ్రామ పరిధిలో వర్షపు నీటి సంరక్షణ కుంట వద్ద మొక్కలు నాటారు వర్షపు నీటి సంరక్షణ వలన భూగర్భ జలాలు జీవ వైవిధ్యం పెరుగుదలకు దోహద పడతాయని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ రెవెన్యూ డివిజనల్ అధికారి వీణ జిల్లా పంచాయతీ అధికారి మురళి జిల్లా హౌసింగ్ విజయ పాల్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ను జిల్లా మహాసభలు ఆహ్వానించిన టియుడబ్ల్యుజె (ఐజెయు )జర్నలిస్టులు



తెలంగాణ పత్రిక, జులై 17 ఖమ్మం స్టాపర్/ వైరా : ఈనెల 24న వైరాలో శబరి గార్డెన్ లో జరిగే టి యు డబ్ల్యూజే ఐజేయు జిల్లా మహాసభలకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను వైరా జర్నలిస్టులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొత్త వెంకటేశ్వరావు, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జున రావు ,ఎక్కిరాల శ్రీనివాసరావు, గొల్లమందల విజయ్, నల్లమోతు శ్రీనివాసరావు సత్తేనపల్లి లక్ష్మాచారి,శ ,అక్కిశెట్టి రవితేజ, రేచర్ల నాగరాజు ప్రశాంత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## వైన్ షాపులో నగదు దొంగలించిన వ్యక్తులను పట్టుకున్న ఎస్సై గోవర్ధన్



నల్లబెల్లి జులై 17 తెలంగాణ పత్రిక :నల్లబెల్లి ఎస్ఐ తన సిబ్బందితో నల్లబెల్లి క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమాన స్పదంగా ఉండి పోలీసులు చూసి పారిపోతుండగా వారిని పట్టుకుని విచారించగా 1.బొడిగ ప్రశాంత్ఏబక్కులు %ూ/శీ% రమేష్, వయస్సు: 21 సంవత్సరాలు, కులం: ముదిరాజ్, వృత్తి : ఎలక్ట్రిషన్ గ్రామం నల్లబెల్లి గ్రామం %డ% మండలం ఎలబోయిన సాయికుమార్ఏబన్ని %ూ/శీ% లింగమూర్తి(లేట్), వయస్సు: 20 సంవత్సరాలు కులం: ముదిరాజ్, వృత్తి : స్టూడెంట్ అని తెలిపి వారు ఇద్దరు కలిసి తేదీ 14.07.2025 రోజున అర్ధ రాత్రి నల్లబెల్లి లోని తిరుమల వైన్స్ షాప్ వెంటిలేటర్ బొడిగ ప్రశాంత్ఏబక్కులు పగలకొట్టి అందులో నుండి లోపలికి వెళ్ళి క్యాష్ కౌంటర్లో ఉన్న డబ్బులు దొంగిలించగా, కాపలాగా, ఎలబోయిన సాయికుమార్ఏబన్ని ఉన్నాడు. ఆ డబ్బులను తీసుకొని ఇద్దరు కలిసి గురువారం రోజు వరంగల్ కు వెళుతుండగా నల్లబెల్లి క్రాస్ వద్ద వారిని పట్టుకుని పంచుల సమక్షంలో వారివద్ద నుండి 19800/- రూపాయలను స్వాదీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసి జుడీష్యల్ రిమాండ్ కు తరలించనైనది.

## తిమ్మాయిపల్లి మెగా ఆయిల్ పామ్ సాగు



నంగునూరు, జులై 17 (తెలంగాణ పత్రిక):ఆయిల్ ఫామ్ సాగులో సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో 20 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. గ్రామంలోని కల కుంట్ల గురువయ్య తదితరుల వ్యవసాయ క్షేత్రాలలో 20 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఉద్యాన శాఖ, ఆయిల్ ఫెడ్, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన పామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో నంగునూరు మండల వ్యవసాయ అధికారి గీత మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు వల్ల రైతులకు అధిక లాభాలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజా ప్రతినిధులతో వ్యవసాయ విస్తరణ అధికారులు చొప్పరి శిరీష, ప్రేమ్ సాగర్, చైత్యన, సాయి వర్మ, ప్రవళిక, రమ్య శ్రీ, పవన్, బాపూరాజు, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ నితీశ్ కుమార్ పాల్గొన్నారు.

## లబ్దిదారులు తక్షణమే ఇళ్ల నిర్మాణం చేపట్టాలి

- జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడి.దామోదర్ రెడ్డి



దుబ్బాక, జూలై17 (తెలంగాణ పత్రిక) :రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి, ఇంటి నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడి దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక పురపాలికలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించి, పుర కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలికలో 346 ఇండ్లకు 170 ఇండ్ల నిర్మాణాలను, దుబ్బాక మండలంలో 396 ఇండ్లకు గాను 275 మంది ఇండ్ల నిర్మాణాలను చేపట్టారని తెలిపారు. ఇంటి నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేస్తే, దశలవారీగా ప్రభుత్వం బిల్లులను త్వరగా చెల్లిస్తుందన్నారు.ఇళ్ల నిర్మాణంకు ఇసుక అవసరం ఉన్నవారు తహసిల్దార్ కార్యాలయంలో టోకెన్లను తీసుకొని, ఇసుకను తెచ్చుకోవచ్చన్నారు. ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను ప్రారంభించని లబ్ధిదారులు, తక్షణమే ఇంటి నిర్మాణాలను చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పురపాలిక కమిషనర్ రమేష్ కుమార్, గృహ నిర్మాణ శాఖ ఏఈ జాహ్నవి, పుర మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు గెలుచుకున్న కంటోన్మెంట్ బోర్డ్ అందుకున్న బోర్డ్ సీఈవో మధుకర్ నాయక్



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 17తెలంగాణ పత్రిక :** కేంద్ర ప్రభుత్వం మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ 2024,25 అవార్డ్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ఎంపికయింది. న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో జరిగిన ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ కంటోన్మెంట్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర గృహనిర్మాణం,పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ చేతుల మీదగా స్వచ్ఛ సర్వేక్షణ్ మినిస్ట్రియల్ అవార్డును కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్, డిప్యూటీ సీఈవో పల్లవి విజయ వంశ, హెల్త్ సూపరిడెంట్ ఎం.దేవేందర్, నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద అందజేశారు..

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవీ ఇప్పించండి

### ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి రాథోడ్



**శివ్వంపేట/ తెలంగాణ పత్రిక17 :** ఎంతో కాలంగా పార్టీలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు నిరంతరం శ్రమించిన తనకు శివ్వంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి కేటాయించాలని ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి రాథోడ్ విజ్ఞప్తి చేశారు. గురువారం శివ్వంపేటలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఇంతవరకు గిరిజనులకు అవకాశం రాలేదని, శివ్వంపేట మండలంలో ఎన్నో గిరిజన తండాలు ఉన్నాయని అందులో ఎక్కువ మంది కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని, గిరిజనుల సేవలను కాంగ్రెస్ పెద్దలు గుర్తించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గిరిజన బిడ్డనైన తనకు ఒకసారి అవకాశం కల్పించాలని ఆయన కోరారు.గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులుగా తాను మండలంలో విస్తృతంగా పర్యటించి, గిరిజన తండాలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తున్న తనకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.తనను మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నిక చేసేందుకు గాను నర్సాపూర్ కాంగ్రెస్ ఇం చార్జి ఆవుల రాజిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,సొసైటీ బ్యాంకు చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఉమాలక్ష్మీకాంతారావు, బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్ మంతూరి రమేష్ గౌడ్,సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త తోడ్పాటు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సంక్షేమ పథకాల అందరూ సహకరించాలి

■ కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జి రాజిరెడ్డి

**శివ్వంపేట/ తెలంగాణ పత్రిక17 :** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు.గురువారం ప్రభుత్వం నుండి మంజూరైన శివ్వంపేట మండలానికి సంబందించిన కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన సందర్బంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందరికి అందుతాయని, పథకాలు అందుకున్న ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ సర్కార్ కు అండగా నిలవాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఉమాలక్ష్మీకాంతారావు, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త, ఎల్కంటి వినోద్ కుమార్, గేమ్ సింగ్ నాయక్, మైనార్టీ జిల్లా నాయకులు షేక్ అలీ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీలు



**జగిత్యాల జూలై 17(తెలంగాణ ప్రతిక):** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానమునకు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దంపతులు మరియు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ స్వామి ,వారిని దర్శించుకున్నారు.వీరికి దేవస్థానం పక్షాన మేల తాళాలతో స్వాగతం పలికిన వేద పండితులు అర్చకులు ఆశీర్వచనం తో పాటు దేవస్థానం పక్షాన శ్రీ స్వామివారి శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ,దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు దేవస్థానం, వేద పండితులు బొజ్జ రమేష్, శర్మ ,ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చెర్మన్

**కరీంనగర్ టౌన్,రాపాక శంకర్, జూలై 17( తెలంగాణ పత్రిక) మానకొండూర్ మండలం రంగపేట లో :** ప్రభుత్వం ద్వారా 1.61లక్షలు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కి మార్కెట్ కమిటీ చైర్మన్ మత్రి ఓదెలు, వైస్ చెర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి,మండల ప్రెసిడెంట్ రంగచారి,డైరెక్టర్లు ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి,తాళ్లపల్లి సంపత్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## నీలోజిపల్లి గ్రామంలో గూడ నరసింహారెడ్డి అనారోగ్య కారణంతో మృతి



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై,17) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో గూడ నరసింహారెడ్డి నిన్నటి రోజున అనారోగ్య కారణంతో మృతి చెందాడు.గూడ నరసింహారెడ్డి చనిపోయారన్న వార్త వినడానికి చాలా బాధగా ఉంది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ దుఃఖ సమయంలో వారికి ధైర్యం కలగాలని కోరుకుంటున్నాను

## నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

■ నర్సంపేట డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట జులై 17 తెలంగాణ పత్రిక :** నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం లక్నేపెల్లి నుండి తిమ్మంపేట,మహ్మదాపురం మీదుగా దుగ్గొండికి వెళ్ళడానికి,గిర్నిబావి నుండి నందిగామ వరకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు,మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నా విషయం తెలుసుకొని,ఆ గ్రామాలకు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని నర్సంపేట డిపో మేనేజర్ కి వినతి పత్రం అందచేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల



రాణా ప్రతాప్ రెడ్డి.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన అంటూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అని చెప్పి అధికారంలోకి వచ్చి గ్రామాలకు అస్సలు బస్సు సౌకర్యమే కల్పించలేదు,ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు మహిళలకు ఇబ్బంది కలగకుండా అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు..ఈ సమస్య వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం,ప్రజా సమస్యలపైన భారతీయ జనతా పార్టీ తరుపున కొట్లాడుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రా కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహరాములు ,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి , ఓ బి సి మోర్చా రాష్ట్రా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు ,జిల్లా ఎసీ మోర్చా కన్వీనర్ కునమ్మల్లా పృథ్వీ ,శీలం సత్యనారాయణ ,కుంభం కోమల్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ,దుగ్గొండి మండల సీనియర్ నాయకులు నూతనకంటి శ్రీనివాస్ ,మండల ప్రధాన కార్యదర్శులు కాథరబాజీ చిరంజీవి ,కొండపాక మధు ,జిల్లా నాయకులు,ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు,నియోజకవర్గ నాయకులు,పట్టణ,మండల ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు హైదరాబాద్ లో ఇంద్ర పార్క్ వద్ద సర్పంచ్ ల సంఘం రాష్ట్ర జాక్ కమిటీ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాను జయప్రదం చెయ్యాలి

■ రాష్ట్ర సర్పంచుల సంఘం జాక్ నాయకులు మోడెం విద్యాసాగర్

**వరంగల్ జిల్లా జులై 17 తెలంగాణ పత్రిక :** తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి అప్పుల పాలైన మాజీ సర్పంచుల బాధలు వర్ణనాతీతమని సర్పంచుల సంఘం రాష్ట్ర జాక్ నాయకులు మోడెం విద్యాసాగర్ అన్నారు. గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు చేయడం హేయమైన చర్య అని



అన్నారు.పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాదిన్నర కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని రాష్ట్రవ్యాప్తంగా ఆయాగ్రామలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన 1200 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సర్పంచుల కుటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా అని ఆవేదన వ్యక్తం చేశారు..వందల కోట్ల రూపాయల బకాయిలు ఉంటే 153 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకోవడం ఏమిటని ప్రశ్నించారు.సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, పెండింగ్ బిల్లులు విడుదల చేసేంతవరకు సర్పంచుల పోరాటం ఆగదని ఆయన తెలిపారు.

## నేలకు ఒరిగిన కరెంటు స్తంభం

■ పట్టించుకోని అధికారి యంత్రాంగం

**అశ్వారావుపేట టౌన్ జులై 17 (తెలంగాణ పత్రిక) :** అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామ పరిధిలో దబ్బతోగు ఓ గిరిజన ప్రాంతంలో నెలలుగా ఒరిగిపోయి ప్రమాదకరంగా నిలిచిన విద్యుత్ స్తంభం స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తోంది. మొక్కల మధ్యకు పూర్తిగా ఒరిగిపోయిన ఈ విద్యుత్ పోల్ ఎప్పుడైనా కూలిపోవచ్చని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అయితే అధికార యంత్రాంగం మాత్రం దీన్ని చిన్నచూపు చూస్తోంది. పునరుద్ధరణ చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం కొనసాగుతోంది. విద్యుత్ పోల్ ఒరిగినప్పటికీ పట్టించుకోని యంత్రాంగం పొలం మధ్యలోకి వంగిపోయిన విద్యుత్ స్తంభం స్థానికులకు అటు దారి వెళ్లడం సైతం భయంగా మారింది. అయితే స్థానిక విద్యుత్ శాఖ అధికారులు దీన్ని తీవ్రతతో తీసుకోకుండా, ఎలాంటి మరమ్మత్తులు చేపట్టకపోవడం బాధ్యతా రాహిత్యాన్ని బట్టబయలు చేస్తోంది. ఇంత ప్రమాదకరంగా మారిన పరిస్థితిని కనీసం పరిశీలించకపోవడం పై ప్రజలు తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం



చేస్తున్నారు.సమాచారం ఇచ్చినా స్పందించని అధికారులు! ఈ విద్యుత్ స్తంభం గురించి సంబంధిత అధికారులకు పలుమార్లు సమాచారం ఇచ్చినప్పటికీ, వారు కనీసం స్థలానికి వచ్చి పరిశీలించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రజల ఆరోగ్యానికి, భద్రతకు సంబంధించి ఉన్న ఈ సమస్యపై ఇంతటి అప్రమత్తత లేకపోవడమే ప్రజల ఆవేదనకు కారణం. ప్రాణాలు పోతేనే స్పందిస్తారా? ప్రజల గగ్గోలు స్థానికుల గళం ఇలా ఉంది: ప్రమాదం జరిగిన తర్వాత స్పందించి ఏమి లాభం? ప్రాణాలు పోయిన తర్వాత చర్యలు చేపట్టే అధికారుల వ్యవస్థ మాకు అవసరమా?"ఇటువంటి అధికారులు మాకొద్దు అంటూ గిరిజనుల మండిపాటు సాధారణంగా ప్రభుత్వంపై నమ్మకం పెట్టుకునే గిరిజనులే ఇప్పుడు విరుచుకుపడుతున్నారు.ఎప్పుడూ గిరిజన ప్రాంతాలనే విస్మరించేస్తారు. మా కోసం పట్టు పట్టి చెప్పినా పట్టించుకోరు. ఇటువంటి అధికారులకు ఇక్కడ పని చేసే అర్హత లేదంటూ" మండిపడుతున్నారు కరెంట్ లేక నీరు లేకనెలరోజులుగా విద్యుత్ లేకపోవడం వల్ల చుట్టుపక్కల తోటల్లోని పంటలకు నీరు అందక ఈ ప్రాంతంలో బోర్లు పూర్తిగా విద్యుత్ ఆధారంగా పనిచేస్తుండటంతో, కరెంట్ లేకపోవడం వల్ల సాగు నీరు అందడం లేదు. దాంతో పామాయిలు తోటలు మాడిపోతున్నాయి. వృద్ధి దశలో ఉన్న మొక్కలు పూర్తిగా వాడిపోతూ రైతులు తీవ్ర నష్టాలకు దారితిస్తుంది. డివిజనల్ అధికారులు స్పందించాలి: ప్రజల డిమాండ్ స్థానిక శాఖల నుంచి నిర్లక్ష్యం ఉంటే, పై స్థాయి అధికారులే స్పందించాల్సిన అవసరం ఉంది. ప్రజలు డివిజనల్ విద్యుత్ అధికారిని ప్రత్యక్షంగా రంగంలోకి దిగాలని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.విద్యుత్ పోల్ మారకుంటే, ప్రాణాలు పోయే ప్రమాదం స్పష్టంగా ఉంది. ఇది ఓ వ్యక్తిగత సమస్య కాదు, సామూహిక భద్రతకు సంబంధించినది. అధికారుల నిర్లక్ష్యం ప్రాణహానికి దారి తీసే ముందు చర్యలు తీసుకోవాలని ప్రజలు విన్నవిస్తున్నారు.

## తెలంగాణ భవన్, హైదరాబాద్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి తెలంగాణ భవన్, హైదరాబాద్ లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది

**(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా జులై 17):** దేవాదుల మరమ్మతులు పూర్తి చేసి, మోటార్లు ప్రారంభించాలి. దేవాదుల నీళ్లిచ్చి రైతులను ఆదుకోవాలి. కేసీఆర్ మీద కోపంతో ఓరుగల్లు రైతులను ఎండబెడుతున్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు. కాంగ్రెస్ తెచ్చిన కరువు రైతుల మీద చిత్తశుద్ధి లేని కారణంగానే వరుణ దేవుడు కూడా కరుణించడం లేదు. వండి సిద్ధంగా ఉన్నవాటిని వడ్డించడానికి కూడా కాంగ్రెస్ కు చేత కావడం లేదు. నీళ్ళ మీద అవగాహన లేని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి, రిజర్వాయర్ ల గురించి తెలియని ఉత్తం కుమార్ రెడ్డి నీళ్ళ మంత్రి అందుకే తెలంగాణ దుస్థితి ఇలా దాపురించింది. స్తానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఆలోచించండి, ముఖ్యమంత్రినే దొంగను చూసినట్టు చూస్తున్నారట నిధులు లేవు, అప్పులు కూడా పుట్టడం లేదట. ఇంకా గ్రామాలకు నిధులు ఎలా వస్తాయి. ఇప్పుడు కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. కాంగ్రెస్ నాయకులు అధికారం మాదే అని ఆశపడితే అప్పులపాలై గోసపడుతారు. మళ్ళీ వచ్చేది %దీ=హా% ప్రభుత్వమే ఈ ప్రభుత్వం ఇంకో 3 ఏళ్లు ఉంటది. చివరి ఏడాది ఎన్నికలే. రాబోయే %దీ=హా% ప్రభుత్వంలో ఇప్పుడు గెలిచినవాళ్ళు 2 ఏళ్లు ఉంటారు. కాబట్టి, %దీ=హా% అభ్యర్థులను గెలిపించండి %దీ=హా% అభ్యర్థులను గెలిపిస్తే ప్రతిపక్షం బలంగా ఉండి, ఈ మూడేళ్లు అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఒళ్ళు దగ్గర పెట్టుకొని పని చేస్తది. రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి కేవలం ఓటర్ల లాగానే కనిపిస్తారు. వాళు ్ళ ఆరకొరగా ఇచ్చిన రుణమాఫీ, రైతు భరోసా ను అందుకే వాళ్ల దయా దాక్షణ్యం లాగా మాట్లాడుతున్నారు.దేవాదుల దగ్గరికి మా నాయకత్వ బృందం వెళ్ళినప్పుడు అక్కడి అధికారులు ఏడాదికి ఒక కోటి రూపాయల నిర్వహణ ఖర్చులు అవుతాయి 6 నెలలు 6 కోట్లు ఇవ్వాలి వాటిని సమకూర్చకపోవడం వల్లనే పనులు నిలిచిపోయాయని వాపోయారు.దేవాదుల పంపులు, పైపు లైన్ ల నిర్వహణ లోపం ఉందని గత ఏడాది కాలంగా %దీ=హా% పార్టీ వరంగల్ జిల్లా నాయకత్వం, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి , రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు. ఎందుకంటే చిత్తశుద్ధి లేదు కాబట్టి.2000 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. 4 ఏళ్లలో 2004 వరకు తట్టెడు మట్టి తీయలేదు. 2004 నుండి 2014 వరకు పదేళ్లలో కాంగ్రెస్ పాలనలో ఎన్నో గొప్పలు చెప్పుకొని తూతూ మంత్రంగా 50 వేల ఎకరాలకు నీళ్లిచ్చారు. తొమ్మిదిన్నర ఏళ్లలో కేసీఆర్ అయిదున్నర లక్షల ఎకరాలకు నీళ్ళందించే కార్యక్రమం చేపట్టారు. అనేక పనులు చేపట్టి భీమ్ దెన్ పురం నుండి దేవన్నపేట 42 కిలో మీటర్ల టన్నెల్ తవ్వి నీళ్లు తెచ్చి మోటార్లు బిగిస్తే, మిషన్లు అమర్చి 10% పనులు పూర్తి చేసి మోటార్లు ఆన్ చేసి, కాలువల ద్వారా నీళ్ళు అందించే పరిస్థితి లేదు.కాంగ్రెస్ చేసిన నిర్వాకం వల్ల దేవాదుల క్రింద రిజర్వాయర్లు, చెరువులు అన్ని ఎండిపోతున్నాయి.దేవాదుల ప్రాజెక్టు మొదలు పెట్టారు. కానీ, గత పాలకులు ఎవరు దానికి సోర్స్ చూపెట్టలేదు. కానీ, కేసీఆర్ దూరదృష్టి తో సమ్మక్క సారక్క బ్యారేజి ద్వారా దేవదులకు నీళ్లు తెచ్చిపెట్టారు.కానీ, కాంగ్రెస్ పాలన ఎలా ఉందంటే అన్నం కూర వండినా వాటిని వడ్డించే పరిస్థితి లేదు.4 మోటార్లు ఆన్ చేసి దేవాదుల క్రింద ఉన్న రిజర్వాయర్లు నింపితే జనగామ, పాలకుర్తి, స్టేషన్ ఘనపూర్, వర్ధన్నపేట నీళ్లు అందిస్తే 80% వరంగల్ సస్యశ్యామలం అవుతాయి.స్తానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోగ్యం సహకరించకున్నా అధికారుల వెంబడిపడుతున్నా, గతంలో %దీ=హా% పార్టీ బృందం అనేక నిరసన కార్యక్రమాలు చేసిన ప్రభుత్వానికి సోయి రావడం లేదు. తక్షణమే యుద్ధ ప్రాతిపాదికన ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రాణ ప్రధాయినీ అయిన దేవాదుల పైపు లైన్ లను మరమ్మతులు చేసి,




2 మోటార్లను ప్రారంభించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో రైతాంగంతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల పై రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ఎట్టకేలకు మన రాష్ట్రంలో స్తానిక సంస్థల ఎన్నికలు వచ్చేలా ఉన్నాయ్. %దీ=హా% పార్టీ రోజు ప్రభుత్వం వెంట పడుతుంటే, కోర్టు మొట్టికాయలు వేస్తే ప్రభుత్వం ఇన్నాళ్ళకు మేల్కొని స్తానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ముందుకొస్తునట్టు సంకేతాలు వస్తున్నాయ్.సర్పంచ్ ల పదవీ కాలం పూర్తయి ఏడాది అయింది. ఎంపీటీసీ జడ్పీటీసీ ల పదవీ కాలం ఏడాది పూర్తికావోస్తుంది ఇన్నాళ్ళకు తప్పనిసరి పరిస్థితిలో పెట్టాల్సి వస్తుంది అన్నట్టుగానే బలిమీటికి పెట్టడానికి పూనుకున్నారు.ఇప్పటి కాంగ్రెస్ పాలన నాటి ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పరిస్థితికి అద్దం పడుతుంది. ఆనాడు తెలంగాణ లోని పల్లెల పరిస్థితి గురించి "పల్లెపల్లెనా పల్లేర్లు మొలిసే తెలంగాణ లోనా మన పంటచెలలలోనా, పాతగోడలు, పందిరి మంచం చిన్నబోయినాయి మన తెలంగాణ లోనా అని పల్లె గోసలను అద్దం పట్టినట్టు పాట రూపంలో పడుకునేది."కేసీఆర్ కి నాటికి 40 ఏళ్ల ప్రజా జీవితం అనుభవం అన్నింటికి వినియోగించి, పల్లెలకు ప్రగతి బాట పెట్టించడానికి ఎంతగానో కృషి చేశారు.కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన యువకున్ని నువ్వు సర్పంచ్ వి అయితే ఏం చేస్తావు చెప్పు అంటే ఏం ఏం రాస్తాడో అవన్నీ చేసి చూపించాడు. కేసీఆర్ నాయకత్వంలో గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చి, పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. అభివృద్ధి అంటే ఎలా చెయ్యాలో ప్రాక్టికల్ గా చేసి చూపించారు. డబుల్ రోడ్డు, రోడ్డుకు ఇరువైపుల చెట్లు, నర్సరీ, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, క్రీడా ప్రాంగణం, వైకుంఠ ధామం, డంపింగ్ యార్డ్, మిషన్ కాకతీయ చెరువుల పోటిక తీత, మిషన్ భగీరథ నీళ్లు, తారు రోడ్లు, విద్యుత్ వెలుగులు, 24 గంటల కరెంట్, వ్యవసాయానికి ఉచిత కరెంట్, రైతుబంధు, నేతన్నల పింఛన్లు, పింఛన్లు, కళ్యాణ లక్ష్మీ, పిల్లలు పుడితే కూడా కేసీఆర్ కిట్, బిడ్డ పుడితే 13 వేలు, అబ్బాయి జన్మిస్తే 12 వేల నగదుబుక్కడ ఇచ్చారు.ప్రతీ గ్రామానికి కావలసిన ప్రతిదీ ఊరిలోకి వచ్చేముందు పొలిమేర దగ్గర ఊరు బోర్డు నుండి శ్మశాన వాటిక వరకు ప్రతీది చేసి చూపించారు. ఒక నాయకుడు తన ప్రజల కోసం ప్రాంతం కోసం ఏం కలలు కంటాడో అన్నింటిని ఒక్కొక్కటి చేసి చూపించాడు. కానీ, రేవంత్ రెడ్డి వచ్చాక పల్లెల్లో పాలన పడకేయడం కాదు ఏకంగా పాడె ఎక్కింది. కేసీఆర్ గ్రామాల్లో సృష్టించిన ఆస్తులను మెయింటైన్ చెయ్యడం కూడా కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి రావడం లేదు.మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెచ్చిన మార్పు ఏంటయ్యా అంటే, హరితహారం ను వనమహోత్సవం, రైతుబంధును రైతు భరోసా చేసిండు, డబుల్ బెడ్రూం ఇళ్లను ఇందిరమ్మ ఇళ్లు, అన్నపూర్ణ క్యాంటీన్ లను ఇందిర క్యాంటీన్ చేసిల్లు, తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిని చేసిల్లు.గ్రామాల్లో శాశ్వత అభివృద్ధి చేసి చూపారు. ఎన్నో ఆస్తులు నిర్మాణం చేశారు. ఒక ట్రాక్టర్ కొంటే దాన్ని నిర్వహించడానికి డీజల్ పొయ్యలేకపోతున్నారు. నర్సరీలు పెడితే అందులో మొక్కలు పెట్టీ నీళ్లు కొట్టడం లేదు. పల్లె ప్రకృతి వనాలను నిర్వహించడం లేదు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా బ్లీచింగ్ పౌడర్, దోమల మందు కొట్టే దిక్కు లేదు. ఎక్కడైనా మోటార్ రిపేర్ అయితే వినాకచవితి చందాలు వేసుకున్నట్టు ప్రజలు చందాలు వేసుకొనే దుస్థితి. వీధి దీపాలకు పంచాయతీ కార్యదర్శులు సొంత సొమ్ము పెట్టే పరిస్థితి వచ్చింది. గ్రామాలు పొక్కిలి పొక్కిలిఅవుతున్నాయ్. ఒకప్పుడు గ్రామాలకు వెళితే ఇరువైపుల చెట్లు ఉండేవి, ఇప్పుడు చెత్తకుప్పలు దర్శనం ఇస్తున్నాయ్. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఒక్కసారి ఆలోచించాలి. మీ ముఖ్యమంత్రికే అప్పు పుట్టడం లేదట, ఎవరు నమ్మడం లేదట అంటే గ్రామాలకు నిధులు రావడం కష్టం కాంగ్రెస్ మీద ప్రజలు ప్రేమతో లేరు కాబట్టి కాంగ్రెస్ నాయకులు రిస్క్ చేసి గెలిచి అప్పులపాలు అవ్వడంతప్ప ఇంకేం ఉండదు.
కాంగ్రెస్ ప్రభుత్వం 2 ఏళ్లు పూర్తయింది. ఇంకా ఆ పదవి ఉండేది 2 ఏళ్ళు మాత్రమే చివరి ఏడాది ఎన్నికలే ఉంటాయి.
ఇప్పుడు గెలిచిన వాళ్ళు రాబోయే %దీ=హా% పార్టీలో 2 ఏళ్లు సర్పంచిగా ఉండాల్సి వస్తుంది కాబట్టి ఆలోచించి ప్రతిపక్ష పార్టీ %దీ=హా% నే గెలిపించి, కాంగ్రెస్ ప్రభుత్వానికి షాక్ ట్రీట్మెంట్ ఇవ్వాల్సిందిగా పిలుపునిస్తున్నాం

# అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల అమలు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది
- నేను వేములవాడ విడిచి పట్నంలో ఉండే నాయకున్ని కాదు
- పట్నం నుండి వచ్చి రాజకీయాలు చేసేవాడిని కాదు
- వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్స్
- నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్





**వేములవాడ, జూలై,17, తెలంగాణ పత్రిక :** రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేస్తుందని, ఇందులో భాగంగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి వేములవాడ పట్టణంలో గల మహా లింగేశ్వర గార్డెన్స్ లో వేములవాడ రూరల్, అర్బన్ మండలానికి చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డు గా మారిందని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డు తో పాటు గత ఉమ్మడి రాష్ట్రంలో 2 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ కార్డు అప్పటి ప్రభుత్వం అందించిందని, ప్రస్తుతం మన ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు పొందిన ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుందని అన్నారు.నేను వేములవాడ విడిచి పట్నంలో ఉండే నాయకున్ని కాదునేను వేములవాడ విడిచి పట్నంలో ఉండే నాయకుడిని కాదని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. మొన్నిమధ్య వేములవాడలో నడుచుకుంటూ వచ్చిన కొందరు నాయకులు మాట్లాడుతూ మన ప్రాంతంలో నడుస్తూ 16 వ తేదీన తీస్తే ఇప్పటి వరకు అలానే ఉన్నాయిని అంటే వారి వలకాం చూస్తుంటే దొంగలు పడ్డాక అర్నేళ్ళకు ఏదో చేసినట్లు ఉందన్నారు.. మీకు నెల తర్వాత మా వేములవాడ ప్రాంతం గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు.. ప్రజల కోసం అభివృద్ధి చేస్తుంటే దాన్ని చూస్తూ ఓర్వలికే కొందరు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు..రాబోవు రోజుల్లో ప్రజల కోసమే పని చేస్తానని తెలిపారు.. నేను వేములవాడ విడిచి పట్నం వెళ్లే వాడిని కాదని పట్నంలో ఉండి రాజకీయాలు చేసేవాడిని కాదని అన్నారు.. అడపాదడుపా పట్నం నుండి వచ్చి వేములవాడలో రాజకీయం చేసే వాడిని కాదని తెలిపారు..నేను చచ్చిన వేములవాడ గడ్డలోని ఖననం చేస్తారో బొంధ పెడుతారో అని ఎప్పుడో చెప్పానని గుర్తు చేశారు.. మీలాగా ఎన్నికల ముందు వచ్చి రూమ్ కిరాయి తీసుకొని ఉండే వాడిని కాదని, మీరా మాకు చెప్పేదని విమర్శించారు.. అమావాస్యకు, పున్నంకు వచ్చి ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు..నేను ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని నా రోజు వారి పర్యటన వివరాలను ప్రతిరోజు ప్రజలకు చేరవేస్తున్నానని నా జీవితం తెరిచిన పుస్తకం అని పేర్కొన్నారు.. ఎవరికైనా ఆపద వస్తే ఎంత ఉద్రిక్తత నడుమ ఉన్న కానీ స్పందిస్తానని పేర్కొన్నారు.. అప్పుడప్పుడు వచ్చి చెప్పేవారి మాటలు నమ్మవద్దని తెలిపారు..ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు పెద్ద పీటపేద ప్రజలు అనారోగ్యంతో బాధపడితే కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ క్రింద చికిత్స పొందే అవకాశం లభించిందని అన్నారు. నేడు వేల సంఖ్యలో వచ్చిన దరఖాస్తులను క్రోడీకరించి అర్హులకు రేషన్ కార్డులను మంజూరు చేయడంలో కృషిచేసిన అధికారులకు ప్రభుత్వ విప్ అభినందనలు తెలిపారు. రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా చేయడం ఉగాది నుంచి ప్రారంభించామని, దీనితో రేషన్ కార్డ్ ప్రాముఖ్యత గణనీయంగా పెరిగిందని అన్నారు. రేషన్ కార్డు పొందిన లబ్ధిదారుల్లో భవిష్యత్తులో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు.
ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారిని పారిశ్రామిక వేత్తలుగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలలోని మహిళలకు 10 లక్షల రూపాయల ప్రమాద బీమా, 2 లక్షల రూపాయల లోన్ బీమా కల్పించామని అన్నారు. పెట్రోల్ బంక్, ఆర్టిసి కు అద్దె బస్సుల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు అనేక రంగాలలో స్వయం సహాయక మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని, ఆదానీ , అంబానీ లకు పోటీగా మన మహిళలు వ్యాపారాలు చేస్తున్నారని అన్నారు. ధనిక రాష్ట్రం తెలంగాణను గత పాలకులు అప్పుల కుప్పగా మార్చి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని ప్రభుత్వ విప్ ధ్వజమెత్తారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత పాలకుల హయంలో ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు.ఆరోగ్య శ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40% డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, వేములవాడ అర్బన్ మండలంలో 353, రూరల్ మండలంలో 174 నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, వీటి ద్వారా దాదాపు 3,000 మంది పేదలకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు. ప్రజల జీవనంలో రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ , ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్ , ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.సిరిసిల్ల జిల్లాలో నూతనంగా 14 వేల లబ్దిదారులకు రేషన్ అందించేందుకు కార్డులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు అదనంగా 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని అన్నారు .
ఈ కార్యక్రమంలో వేములవాడ కమిటీ మార్కెట్ చైర్మన్ రొండి రాజు, డిఎం సివిల్ సప్లై రజిత తాసిల్దార్లు , లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిపోయింది

**గోదావరిఖని, జూలై 17 :** సింగరేణిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయిందని సింగరేణి గుర్తింపు సం ఘం ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతా రామయ్య పేర్కొన్నారు. గురువారం సింగ రేణి ఆర్జీ-1 ఏరియా జీడీకే 2ఇంక్లైన్లో జరిగిన గేట్ మీటింగ్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేసిన కార్మిక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతిని ధులకు కొందరు జీఎంలు అంటకాగుతూ కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేద ని ఆరోపించారు. సింగరేణికి 36వేల కోట్ల రూపాయల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు.గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ



గెలిచిన తరువాత కార్మికుల సమస్యలపై, సంక్షేమంపై సీఎండీ, డైరెక్టర్(పా) స్థాయి సమావేశాల్లో అంగీకరిం చిన కార్మికుల సమస్యలను అమలు చేయా లని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ-1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, నాయకులు ఎస్ వెంక టరెడ్డి, మిట్ట శంకర్, సయ్యద్ సోహేల్, వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్,
పెద్దెల్లి శంకర్, భక్తి శ్రీనివాస్, ఎల్. రమేశ్, వెంకటేశ్వర్లు, ఏవీఎస్ ప్రకాష్, బుడిమె సమ్మయ్య, కనకరాజు, పర్లపెల్లి రామస్వామి, చంద్రయ్య పాల్గొన్నారు.

# వంద రోజులు వంద శాతం

**మంచిర్యాల, జూలై 17 :** అది మారు మూల గిరిజన మండలం. నిరక్ష్యరాస్యులు అధికంగా ఉ న్న గ్రామ పంచాయతీలు. పైగా ఏజెన్సీ ఏరియా అక్ష రాస్యతా శాతం అంతగా లేని ఆ మండలంలో కేవలం వంద రోజుల్లో.. నూరు శాతం అక్షరాస్యతను సాధించా రు అక్కడి ప్రజలు. కలెక్టర్ కుమార్ దీపక్ ప్రత్యేక శ్రద్ధ తో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా వయోజన విద్యా శాఖ ఈ ఘనత సాధించింది. జిల్లాలోనే ఎక్కడలేని వి ధంగా నూరు శాతం అక్షరాస్యతా శాతం సాధించిన మండలంగా కాసిపేట రికార్డుల్లోకి ఎక్కింది.కాసిపేట మండలంలో మొత్తం 22 గ్రామ పంచా యతీలు ఉన్నాయి. మండలంలో 32,749 మంది జనా భా ఉన్నారు. అక్షరాస్యతా కేవలం 60.58 శాతం మాత్ర మే ఉంది. మండలంలో ఓరియంట్ సిమెంట్ కంపెనీ, సింగరేణి భూగర్భ గని ఉండటంతో కొంతమంది ఆప రిశ్రమలలో ఉద్యోగాలు చేస్తుండగా, అధిక శాతం ప్రజ లు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. మండల జనాభాలో అధిక శాతం గిరిజనులే ఉండటం తో అభివృద్ధి కొంతమేర వెనుకబడి ఉందనడంలో అతి శయోక్తి లేదు.కలెక్టర్ నేతృత్వంలో....అధికంగా గిరిజనులు ఉన్న మండలం కావడంతో క లెక్టర్ కుమార్ దీపక్ ప్రత్యేక దృష్టి సారించారు. అధిక శాతం ప్రజలు నిరక్షరాస్యులు కావడంతో వారిని అక్షరా స్యులుగా మార్చాలన్న లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ చే పట్టారు. ప్రజలకు చదవడం, రాయడం నేర్పించడం కో సం వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతీ గ్రామ పం చాయతీలో రాత్రి బడులు ప్రారంభించారు. న్యూ ఇండి యా లిటరసీ ప్రొగ్రాంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో అక్షరాస్యత



పెంపొం దించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నారు. ఇం దులో భాగంగా నిరక్ష్యరాస్యులను గుర్తిస్తుండగా, మం చిర్యాల జిల్లాలో ఇప్పటి వరకు 30,636 మందిని నమో దు చేశారు. జిల్లా వ్యాప్తంగా త్వరలో 3030 సెంటర్లు కూడా ఏర్పాటు చేయనున్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తం గా రాత్రి బడులు ఇంకా ఎక్కడా ప్రారంభం కాకముందే ప్రత్యేకంగా కాసిపేట మండలంలో ప్రారంభమై విజయ వంతంగా వంద రోజులు కూడా పూర్తి చేసుకోవడం గమనార్హం.బోధనకు ప్రత్యేకంగా వలంటీర్లు...కాసిపేట మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో రాత్రి బడులు నిర్వహించేందుకు 22 మంది వలంటీర్ల ను నియమించారు. ఫిబ్రవరి 21వ తేదీ నుంచి మే 2025 వరకు రాత్రి బడులు కొనసాగగా, 15 సంవత్స రాలు పైబడిన నిరక్షరాస్యులకు ప్రతి రోజూ 7.30 నుంచి 9.30 వరకు చదవడం, రాయడం నేర్పించడం వలంటీర్ల విధి. అలా వంద రోజుల వ్యవధిలో గ్రామానికి చెందిన 3,562 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దారు. రాత్రి బ డులను జిల్లా వయోజన విద్యాధికారి ఏ పురుషోత్తం నాయక్ క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ వలంటీర్లకు అవసరమైన (5వ పేజీ తరువాయి)సూచనలు, సలహాలు అందజేసేవారు. తద్వారా వంద రోజుల్లో మండలాన్ని సంపూర్ణ అక్ష్యరాస్య తగల మండలంగా తీర్చిదిదారు. అక్షరాస్యులుగా మారిన వా రికి పరీక్ష నిర్వహించి, యోగ్యతా పత్రాలు సైతం కలె క్టర్ చేతుల మీదుగా అందజేశారు.కుట్టు శిక్షణ సైతం..రాత్రి బడులకు అదనంగా మండలంలోని 22 గ్రా మ పంచాయతీల్లో మహిళలకు ఉపాధి కల్పించేందు కు ప్రతి గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ఏ ర్పాటు చేశారు. కుట్టు శిక్షణ నేర్చుకున్న ప్రతీ ఒక్కరి కి ఐదు నుంచి 10 మందిని అక్షరాస్యులుగా మార్చే బాధ్యతను అధికారులు అప్పగించారు. అలా నిర్ణీత గ డువులోగా మండలంలో నూరు శాతం అక్షరాస్యత సా ధ్యపడింది. ఇలా కలెక్టర్ చొరవతో మండలంలో అక్షరా స్యతా పెంపొందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా కల్పించారు.ఓరియంట్ యాజమాన్యం సహకారంతో... మండలంలోని దేవాపూర్లోగల ఓరియంట్ సిమెం ట్ కంపెనీ యాజమాన్యం సహకారంతో ప్రత్యేక కార్య క్రమం విజయవంతంగా పూర్తి చేశారు. నిరక్షరాస్యు ల కు విద్యను బోధించే వలంటీర్లకు వేతనాలు, ఇతర ఖ్రా ఖర్చులు దాదాపు రూ. 13 లక్షల మేర ఓరియంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం భరించినట్లు అధికారులు తెలిపారు.గిరిజన మండలం కావడంతోనే..కలెక్టర్ కుమార్ దీపక్ఏజెన్సీ ఏరియాలోని గిరిజన మండలం కావడం తో నే కాసిపేటను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకోవ లసి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడాలేని విధంగా కాసిపేట లోనే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి వం ద శాతం అక్షరాస్యతను సాధించగలిగాము.

# పాఠశాల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉండాలి

**అంతర్గాం, జూలై 17 :** పాఠ శాల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచుకో వాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురు వారం మద్దిర్యాల, పొట్యాల, గోలివాడ, బ్రాహ్మణపల్లి అంగన్వాడీ కేంద్రాలు, మండల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మి కంగా తనిఖీచేశారు. పాఠశాలలు పరిశు భ్రంగా ఉండేందుకు పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హెచ్ఎంలను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు, గర్భవతులకు అందజేస్తున్న పౌష్టికాహారం విషయమై ఆరా తీశారు.అనంతరం మద్ది ర్యాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన నిర్మా ణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. తహ సీల్దార్ కార్యాలయం సందర్శించి భూ రికా



ర్డులను పరిశీలించారు. తహసీల్దార్ రవీందర్ పటేల్, ఎంపీడీవో వేణుమాధవ్, హౌసింగ్ ఈఈ రాజేశ్వర్, ఏఈ దస్తగిరి, పంచాయతీరాజ్ డీఈ అప్పలనాయుడు పాల్గొన్నారు.

# పేదలంటే అంత చులకనా కార్యదర్శి ఒకరు సమాధానం మరొకరిది

- ఎన్నో ఏళ్లుగా ఇళ్లస్థలాల కోసం ఎదురుచూస్తున్న పేదల పట్ల చులకన భావంతో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా
- సమయపాలన పాటించని పంచాయతీ కార్యదర్శి

**నార్సింగి జులై 17 తెలంగాణ పత్రిక :** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారులకు కేవైసీ చేశారు.పట్టణ కేంద్రంలో 96 మంది లబ్ధిదారులకు ఇంద్ర మహిళ పథకంలో మంజూరు అయ్యాయి.దీంతో లబ్ధిదారులు ఆధార్ కార్డు,ఐరిష్ స్కాన్ చేసి కేవైసీ చేశారు. కాగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఐరిష్ స్కాన్ కేవైసీ సంబంధిత పంచాయతీ కార్యదర్శి చేయవలసి ఉండగా, కార్యదర్శి కాకుండా పంచాయితీ కార్మికుడు ఉండడం గమనార్హం. కార్యదర్శి నాగ భూషణం స్థానంలో పంచాయతీలో పనిచేసే కార్మికుడు ఐరిస్ తీయడం,ఇందిరమ్మ ఇళ్ల ఫోటోలు తీయడం ఆప్ లో అప్లోడ్ చేయడం అంత వేణు అనే కార్మికుడు చేస్తున్నాడని ఇది ఎంత వరకు సబబని గ్రామస్తులు వాపోతున్నారు.వేణు గ్రామ నివాసి కావడం వల్ల అసలు కేవైసీ ప్రక్రియ సజావుగా,పారదర్శకంగా సాగుతుందా అని ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి సమయానికి రాకుండా ఎప్పుడు వస్తున్నాడో ఎప్పుడు వెళ్తున్నాడో తెలియదని, అంతా తన ఇష్టా రాజ్యంగా నడుసుకుంటున్నాడని గ్రామస్తులు ఆరోపించారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ



**వేములవాడ, జూలై,17, తెలంగాణ పత్రిక :** వేములవాడ అర్బన్ మండలం కోదు ముంజ గ్రామానికి చెందిన నాగుల వేణు ఇటీవల మృతిచెందగా, అలాగే రుద్రవరం గ్రామానికి మాజీ ఎంపిటిసి అల్వాల పరుశ రాములు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట నాయకులు మ్యాకల రవి, ఆర్ సి రావు, లక్ష్మణ్, బుర్ల రాజశేఖర్, సాయి, నడిగొట్ల హరికృష్ణ, మెడికల్ రాజిరెడ్డి, కట్ట తిరుపతి, కట్ట ఎల్లయ్య, గుండెల్లి శ్రీనివాస్, తునికి నరేష్ , పచిమట్ల శ్రీనివాస్, తునికి శ్రీకాంత్, పార్వతి అంజి, కుశ మల్లయ్య, ఎరుకల కిషన్, పార్వతి అంజయ్య, కూతురు బక్కాయ్యా , ఎల్లా రాంరెడ్డి , చిట్యాగి అశోక్, మునుకుట్ల సునీల్, అనుముల భరత్, ఎరుకల లచిరెడ్డి ఎరుకల రాజిరెడ్డి,అభిమన్యు, మెరుగు శ్రీనివాస్, సందీప్ రెడ్డి, ఎర్రం రవి తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

**వేములవాడ, జూలై,17, తెలంగాణ పత్రిక :** వేములవాడ అర్బన్ మండలం కోదుముంజ గ్రామానికి చెందిన నాగుల వేణు ఇటీవల మృతిచెందగా, అలాగే రుద్రవరం గ్రామానికి మాజీ ఎంపిటిసి అల్వాల పరుశరాములు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట నాయకులు మ్యాకల రవి, ఆర్ సి రావు, లక్ష్మణ్, బుర్ల రాజశేఖర్, సాయి, నడిగొట్ల హరికృష్ణ, మెడికల్ రాజిరెడ్డి, కట్ట తిరుపతి, కట్ట ఎల్లయ్య, గుండెల్లి శ్రీనివాస్, తునికి నరేష్ , పచిమట్ల శ్రీనివాస్, తునికి శ్రీకాంత్, పార్వతి అంజి, కుశ మల్లయ్య, ఎరుకల కిషన్, పార్వతి అంజయ్య, కూతురు బక్కాయ్యా , ఎల్లా రాంరెడ్డి , చిట్యాగి అశోక్, మునుకుట్ల సునీల్, అనుముల భరత్, ఎరుకల లచిరెడ్డి ఎరుకల రాజిరెడ్డి,అభిమన్యు, మెరుగు శ్రీనివాస్, సందీప్ రెడ్డి, ఎర్రం రవి తదితరులు ఉన్నారు.

# ఆస్ట్రిచ్ పక్షి ని దత్తత తీసుకున్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక :** హనుమకొండ లోని కాకతీయ జూలాజికల్ పార్కు లో జంతువుల దత్తత పథకంలో భాగంగా ఒక ఆస్ట్రిచ్ పక్షి ని వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి 6 నెలలు దత్తత తీసుకొన్నారు. ఈ సందర్భంగా గురువారం రోజు జూ పార్క్ కి వెళ్లి ఆస్ట్రిచ్ పక్షి సంరక్షణ, పోషణ కోసం 60,000/- రూపాయల చెక్కును జూ ఫారెస్ట్ రేంజ్ అధికారిని శ్రీమతి మయూరి రెడ్డి కి అందించారు

# డయాబెటిక్ పేషెంట్స్‌కి నేచురల్ రెమెడీ ఈ గ్రీన్ జ్యూస్‌లతో షుగర్ కంట్రోల్



నేటి జీవనశైలిలో, డయాబెటిస్‌తో బాధపడుతున్న వారి సంఖ్య మరింత పెరిగింది. డయాబెటిస్ అనేది ఒక దీర్ఘకాలిక వ్యాధి. దీనిని పూర్తిగా నయం చేయడం సాధ్యం కాదు, కానీ ఆహారం ద్వారా దానిని నియంత్రించవచ్చు. కాబట్టి, ఈ వ్యాధితో బాధపడేవారు రక్తంలో చక్కెరను అదుపులో ఉంచడానికి తమ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అయితే, చక్కెర స్థాయిని అదుపులో ఉంచడానికి కొన్ని గ్రీన్ జ్యూస్‌లు మీకు సహాయపడతాయి. ఆ జ్యూస్‌లు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం..నిపుణుల అభిప్రాయం ప్రకారం, మునగ రసం మధుమేహ రోగులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో అనేక రకాల విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నిర్వహించడంలో సహాయపడతాయి. ఇందులో ఉండే పోషకాలు శరీరంలో ఇన్సులిన్ మొత్తాన్ని పెంచడంలో సహాయపడతాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచుతుంది.కాకరకాయ రసం:మధుమేహ రోగులకు కాకరకాయ రసం ఒక ఔషధం లాంటిది. ఇందులో విటమిన్-సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. కాకరకాయ రసంలో పాలీపెప్టైడ్-పి ఉంటుంది. ఇది ఇన్సులిన్ లాంటి మూలకం. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో దీనిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణలో ఉంటుంది.

# దానిమ్మ గింజలను ఫ్రిజ్‌లో నిల్వ చేయవచ్చా ఈ విషయం తెలుసుకోండి



దానిమ్మ పండులో అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఇది యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. క్యాన్సర్ కణాలతో పోరాడడంలో సహాయపడుతుంది. దానిమ్మ పండు రుచితో పాటు ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఫైబర్ శరీరానికి మేలు చేస్తాయి. అయితే, చాలా మంది దానిమ్మ విత్తనాలను ఫ్రిజ్‌లో నిల్వ చేస్తారు. కానీ, దానిమ్మ గింజలను ఫ్రిజ్‌లో నిల్వ చేయడం ఆరోగ్యానికి మంచిదేనా? ఈ విషయంపై ఆరోగ్య నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..చాలా మంది దానిమ్మ గింజలను ఒక చెబుతున్నారు.